ssued – February 1955





THE
ANDHRA LEGISLATIVE ASSEMBLY

(CAMP) WALTAIR

WEDNESDAY, THE 26TH MAY 1954.

VOLUME IX—NO. 1

CONTENTS

PRINTED AT

SREE RAMA PRESS,

MADRAS—21.

FOR THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS,

KURNOOL.

1955

PRICE: 6 *annas*

Sri A. Venkatramaraju.— అధ్యక్షా! ఇందులో ఇప్పటికి ఆక్రమణలో ఉన్నభూమి ఎంతో, ఆక్రమణలేకుండా ఉన్నభూమి ఎంతో చెప్పగలరా?

The Hon. Sri K. Koti Reddi.—ఆక్రమణ ఉన్నదని తెలుసును. ఎంత అనే దానికి వేరే ప్రశ్న వేయండి.

Sri G. Latchanna.— అధ్యక్షా! మన రాష్ట్రంలో ఉన్న waste lands సర్వే చేశారా? దాని distribution కు ఒక స్థిరమైన పథకం గవర్నమెంటు తయారుచేసిందా?

The Hon. Sri K. Koti Reddi.— అన్ని తాలూకాలలో పూర్తిసర్వే జరగ లేదు అనుకుంటాను. సర్వేలేనిదే సరైనభో గట్టా ఇవ్వడం కష్టం.

Sri P. Pundarikakshacharyulu.—ఈ తాలూకాలలో ముఖ్యంగా agency తాలూకాలలో colonization scheme క్రింద ఏమైనా allot చేశారా? చుట్టుపట్ల నుంచి అక్కడకు వచ్చినప్రజలకు ఏమైనా ఇచ్చారా?

The Hon. Sri K. Koti Reddi — ప్రత్యేకంగా ప్రశ్న వెయ్యండి.

REPRESENTATIONS FROM THE RYOTS AND M. L. As. OF NELLORE DISTRICT

*612 Q:—Sri S. Kasi Reddi:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether the Government received representations from the ryots as well as the M. L. As. of Nellore District that early steps should be taken to consider the practical difficulties of the ryots as well as the labourers that arise due to sudden enforcement of afforestation in the estate areas taken over by the Government; and

(b) if so, the action taken by the Government?

The Hon. Sri P. Thimma Reddi:—

(a) No areas in the estate forests in Nellore District have so far been taken up for afforestation nor were any representations in that regard received, either by the Chief Conservator of Forests or the Government.

(b) Does not arise.

నెల్లూరుజిల్లా estate అడవులలో ఎక్కడాకూడా afforestation, అంటే క్రొత్తగా forest ల పెంపకం, ప్రయత్నంచేయలేదు. అందువల్ల రెండో ప్రశ్నకు అవకాశం లేదు.

Sri S Kasi Reddi —అధ్యక్షా! ఈలోపల ఆరు నెలల క్రితం ఎస్టేటు ఫారెస్టులను స్వాధీనం చేసుకొని ప్రభుత్వం demarcation line లు ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఫారెస్టులు ఇంకా సరిగా సర్వే కానందువల్ల రైతాంగానికి ఇబ్బందులు కలగడం జరుగుతుంది. అందువల్ల ఈ ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందా ?

The Hon. Sri P. Thimma Reddi —Afforestation అంటే పూర్తిగా అర్థం కాకుండా ప్రశ్న వేసినట్లు ఉంది నెల్లూరు జిల్లాలో 16-9-51 లో మామూలు ఫారెస్టు రూల్సు ఏర్పాటు చేస్తామంటే రైతులు ఇబ్బందులు తెలిపారు. ఇదివరకు పశువులు మేయుచుండిన చోట్లలో పశువులను మేపుటకు అభ్యంతరం పెట్టడంలేదు కర్ర, గడ్డి మొదలైనవి తీసుకొని పోవుటకు ఏలాంటి అభ్యంతరం లేదు. గౌరవనీయులగు సభ్యులు చెప్పినట్లు రిజర్వు లైనులు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ప్రజల సలహాలు తీసుకొని వారు చెప్పినట్లు చేస్తున్నారు. అక్కడ మరి ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వ నోటీసుకు తీసుకొనివస్తే తగు చర్య తీసుకొంటాము.

Sri M. Subba Reddi :—అధ్యక్షా ! బనగానిపల్లె స్టేటులో ఈ ఫారెస్టులను డిమార్కు చేయుచున్నారు. ఆ సందర్భంలో గ్రామపరిసరాలు అన్ని ఈ demarcated area లో పడుతున్నవని. అందువల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్నవని మంత్రిగారికి తెలిపిఉంటిమి. ఇది అంతా విచక్షణారహితంగా జరుగుతోంది. ఇందుకు ప్రభుత్వం తగినరక్షణ ఇస్తారని చెప్పవలెను.

The Hon. Sri P. Thimma Reddi :— ఈ విషయం నాకు స్వయంగా తెలుసును. దీనిని గురించి తగినచర్య తీసుకోబడింది అని మనవి చేస్తున్నాను.

Sri V. Srikrishna :— Afforestation యొక్క ఉద్దేశ్యం soil erosion ను prevent చేయడానికి, climatic conditions మార్పు కలిగించడానికి చేస్తారు. ఈ రెండు విషయాలూ దృష్టిలోలేకుండా డిపార్టుమెంటులో retrenchment ఉంటుంది అని భయపడి అనవసరంగా నిరుపయోగమైన ప్రదేశాల్లో afforestation ఎక్కువచేయడం జరుగుతోంది. కొన్ని సాగుకు అనువైవుండి, forest growth కు నిరుపయోగంగా ఉండే భూములనుకూడా అందులో చేర్చివేస్తున్నారు. Afforestation అనేది ఒక particular purpose కోసం చేస్తూఉంటారు. ఫారెస్టు డిపార్టుమెంటులో retrenchment జరుగుతుంది అని వ్యవసాయానికి పనికివచ్చే భూములలోకూడా ఫారెస్టు పెంపకంచేయరాదు. అలా చేయకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

The Hon. Sri P. Thimma Reddi .—కేవలం నిందించడానికే ప్రశ్న వేసినట్లున్నది. ఈ afforestation అనేది soil erosion, ఆపుటకు, climatic conditions ను మార్పుచేయుటకు కూడా జరుగుతుంది. ఇంతపెద్ద స్టేటులో ఫారెస్టుడిపార్టుమెంటులో retrenchment వస్తుందన్న కారణంచేత, ఈలాగుచేస్తున్నారు అనడం సరికాదు.

ఫారెస్టు డిపార్టుమెంటు వచ్చినతరువాత retrenchment అనేదేలేదు. ఇది చాలా అక్రమమైనప్రశ్నగా కనబడుతుంది. ఇంకా కొత్తగా రిక్రూటుచేయవలసిన అవకాశంకూడా ఉన్నది. Afforestation చేసేచోట కొంతమంది పెద్దల సలహాలుకూడా తీసుకుంటున్నారు.

Sri K. Krishna Rao — Point of order .— మంత్రిగారు ఒక ప్రశ్నను అక్రమమని చెప్పవచ్చునా ?

The Hon. Sri T. Viswanatham — Question ను ఎలాగైతే address చేశారో అదేమాదిరిగా జవాబు కూడా ఇచ్చాము.

REPAIR OF THE BREACHED TANKS IN NELLORE DISTRICT

*615 Q.—Sri S. Kasi Reddi.—Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) whether the Government have received representations in the last October from the ryots as well as M. L. As. of Nellore District that early steps should be taken to repair the breached tanks due to heavy rains in October ;

(b) the number of tanks completed so far in each taluk of Nellore District ;

(c) the number of tanks that are not yet completed ; and

(d) when they are likely to be completed ?

The Hon. Sri K. Koti Reddi :—

(a) The answer is in the affirmative.

(b) (c) and (d) :—Steps were taken immediately after the rains for forming ring bunds to most of the minor irrigation tanks which breached and also for permanently closing the breaches. Subsequently estimates were got prepared and sanctioned for closing the breaches and the works were also given on contract except in 12 cases in which the works could not be taken up for execution as the tanks contained water. A statement [(a)] containing the detailed particulars required is placed on the table of the House.

The Hon. Sri K. Koti Reddi :—May I ask, Sir, this question may be taken up to-morrow. I have asked for the latest informa-

---

(a) Vide Appendix-No. I at p. 74 infra.

26th May 1954]

tion. It is not available with me now It is just possible we may have the information to-morrow

Mr. Speaker —This question will be taken up tomorrow.

RECOGNITION OF N G Os'. ASSOCIATION IN ANDHRA

*618 Q.—Sri G. C Kondayya —Will the Hon. the Chief Minister be pleased to state whether the Government recognised the Non-Gazetted Officers' Association in Andhra ?

The Hon. Sri T. Prakasam —

The question of recognising the Non - Gazetted Officers' Association in Andhra is under the consideration of Government.

Non-Gazetted Officers యొక్క సంఘాన్ని recognise చేయడానికి గవర్నమెంటువారు ఆలోచిస్తున్నారు.

Sri T. Nagi Reddi — అవిభక్త మద్రాసురాష్ట్రంలో ఉన్నప్పుడు, N. G. O. association ను ఆ ప్రభుత్వం recognise చేసింది. అదేసంఘాన్ని ఇక్కడ recognise చేయడానికి అభ్యంతరం ఎందుకు ఉండవలెను.

Thé Hon. Sri T. Prakasam.—ఇంకోచోట ఇదివరకు ఆలోచించి బడ్డది గనుక, ఇక్కడ వచ్చాము గనుక, మళ్లా ఆలోచిస్తూ ఉన్నాము.

S. A. P. IN ANDHRA STATE

*619 Q:—Sri P. Ranga Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) the total strength of the Special Armed Police in the Andhra State, i. e. the number of Commandants, Assistant Commandants, Subedars, Jamedars and other Policemen ;

(b) how many of these are Andhras in each rank; and

(c) whether there were any discharged S. A. P. men who were Andhras prior to October, 1953 ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—

(a) The total sanctioned strength of the Special Armed Police is 17 active Companies and 2 Headquarters Companies of which three Companies are being raised.

(b) Of the present strength 90% of the Gazetted Officers, 59% of the Non-Gazetted Officers and 69% of the men are Andhras. It is not in public interests to go into greater details.

(c) Yes, Sir, all these men as far as possible are being absorbed in the three Special Armed Police Companies that are being raised.

(a) మొత్తం strength 17+2=19 కంపెనీలు.

(b) ప్రస్తుతం ఉన్న గెజిటెడ్ ఉద్యోగులలో 90%, నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో 59%, పోలీసులలో 69% ఆంధ్రులు.

(c) Discharged S. A. P వాండ్లు absorb చేయడానికి వీలుఅయినంతవరకు తీసుకోబడుతారు.

Sri T. Nagi Reddi ;—ఒక్కొక్క company లో ఉండే నంబరుఎంత? Discharge చేయబడిన S A P వాండ్లకు తిరిగి ఎంతకాలంలో ఉద్యోగాలిస్తారు.

The Hon. Sri N. Sanjeeva Reddi —దాదాపు 120 మంది ఉంటారు. Composite Stateలో discharge చేశారు. కాబట్టి definite గా చెప్పలేను.

Sri T. Nagi Reddi.—Discharge చేసినవాండ్లనే తీసుకొని పూర్తిచేయాలని ఉన్నారా? లేక కొత్తవాండ్లనుకూడా తీసుకుంటారా?

The Hon. Sri N. Sanjeeva Reddi —Sanctioned strength లోపులనే పూర్తిచేయాలి. క్రొత్తగ ఎవరైనవస్తే తీసుకొంటాం.

Sri C. V. K. Rao·— S. A. P. కి ఇతరపోలీసులకు అయ్యే మొత్తం ఖర్చుకు నాలుగురెట్లు అదనంగా ఖర్చుపెడుతూఉన్నట్లు తెలుస్తుంది; మనరాష్ట్ర ఆర్థికస్థితినిబట్టి ఇంత ఖర్చుచేయుటకు వీలు ఉందా?

The Hon. Sri N. Sanjeeva Reddi·— ఇంత కొద్దిమందికి ఇంతఖర్చుపెడుతున్నామని ఆయన ఎలా అంటున్నారో? కాని నాలుగింతలు ఖర్చు చేస్తున్నామన్నది wrong information.

NON-ANDHRA OFFICERS IN THE DEVELOPMENT DEPARTMENT

*621 Q:—Sri Pragada Kotaiah:—Will the Hon. the Chief Minister be pleased to state —

(a) whether there are any non-Andhra Officers as Assistant Secretaries and Superintendents in the Development Department;

(b) if so, the reason for their having been taken into Andhra from the Composite State, and

(c) whether the Government propose to replace them by suitable Andhra Officers?

The Hon. Sri T. Prakasam —

(a) The answer is in the negative.

(b) and (c) Do not arise.

Development Department లో Secretaries ఉద్యోగాలలో గాని, Superintendents వుద్యోగాలలోగాని, ఆంధ్రేతరులు లేరు. (b) (c) clauses కు, పై సమాధానమునుబట్టి వేరే జబాబు అక్కరలేదు

Sri Pragada Kotaiah — డెవలప్‌మెంట్ డిపార్టుమెంటులో ఒక అసిస్టెంట్ సెక్రటరి, ఆంధ్రుడనని చెప్పుకొని, తెలుగురాకుండా, పనిచేస్తున్నసంగతి, యీ ప్రశ్న యిచ్చినతరువాతనైనా ప్రభుత్వం పరిశీలించలేకపోయిందా?

The Hon. Sri T. Prakasam:— చెప్పారు గాని ఆ సంగతి కనుక్కోడానికి కొంచెము time పడుతుంది.

ARRESTS IN BUDDAPALLE VILLAGE

*622 Q.—Sri S. Kasi Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :—

(a) whether any arrests had taken place in the month of September 1953 in Buddapalle village, hamlet of Kethagudipi Agraharam of Podili Taluk, Nellore District;

(b) if so, who were arrested; and

(c) why and when they were arrested?

The Hon. Sri N. Sanjeeva Reddi :—

(a) to (c).—On 12-9-1953 two persons P. Venkataswami and P. Bodayya of Buddapalle village were arrested under section 151 Cr. P. C. for obstructing the Agraharamdars from cultivating their fields and as a breach of peace was apprehended.

Subsequently they were released on bail and action was dropped as there was no further obstruction from them.

12-9-53 న వెంకటస్వామి, బోడయ్య అనే ఇద్దరిని అరెస్టుచేశారు. రైతులకు, అగ్రహారందార్లకు తగాదాలు ఏర్పడటంవల్ల, శాంతికి భంగంకలగకుండా వుండేందుకు,

అప్పటి ప్రభుత్వంవారు, వారిని అరెస్టుచేశారు. వెంటనే వారిని విడుదలచేసి case ను తీసివేశారు.

Sri S. Kasi Reddi .— అక్కడ జరిగినటువంటి అరెస్టులు చాలా అక్రమమైనటు వంటివి. అక్కడ రైతులకు, అగ్రహారందార్లకు తగాదాలువచ్చి, రైతులను, భూములనుంచి అగ్రహారందారులు తొలగించేసందర్భములో, రైతులు రక్షణ యివ్వమని కోరితే, సర్కిల్ ఇన్‌స్పెక్టరు అగ్రహారందార్లతో లాలూచి అయి, రైతులను అరెస్టుచేశారు. అగ్రహారందార్లకు అనుకూలంగావున్నందున, వారు ఆ భూములను దున్నించారు. ఇది సరియైనది గాదు. ప్రభుత్వం శాంతికోసమే ఆవిధంగా జరిపినట్లయితే మరల వాటినిగురించి విచారణకు పెట్టి, సరియైన న్యాయమును రైతులకు కలిగించటానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi .— ఇదే ఆంధ్రరాష్ట్రము ఏర్పడక పూర్వము జరిగినది. అప్పుడు జరిగినదానిని గురించి యిప్పుడు విచారణచేయటానికి, ఏ point ను గురించి చేయాలో తెలియటంలేదు. వారిని అప్పుడు అరెస్టుచేసి, తరువాత వదలి వేయటము జరిగింది. దానిపై తరువాత case పెట్టటము జరుగలేదు.

Sri K. Venkaiah :— అక్కడ శాంతికి భంగం వస్తున్నదని వారిని arrest చేశామని మంత్రిగారు చెప్పారు. అగ్రహారందార్లలో గూడా ఎవరినైనా అరెస్టుచేయటం జరిగిందా? శాంతిభంగము అనేది రెండు పక్షాలవైపు వున్నదా? లేక రైతులపక్షమున మాత్రమే వుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi: — శాంతికి భంగము జరిగినప్పుడు దానికి సంబంధించిన వారి నందరిని గురించి ఆలోచిస్తారు. ఒక్కరైతులకే గాదు. అగ్రహారందార్లకే గాదు. అప్పటి పరిస్థితులలో ఆ ప్రభుత్వం ఆరకంగాచేశారు. ఆ తరువాత ఆ ఇద్దరిని విడుదలచేశారు.

Sri T. Potharaju :— ఉపముఖ్య మంత్రిగారు సమాధానం చెప్పుతూ, శాంతికి భంగంరాబట్టి అరెస్టుచేయటం జరిగిందని చెప్పారు. శాంతికి భంగము ఏర్పడినప్పుడు రెండు పక్షములలోని వారిని అరెస్టుచేయటం మంచిదాని, కేవలం, ఒక్కపక్షములోనివారినే అరెస్టు చేయటం భావ్యంగా లేదు. ఈమధ్యను బెజవాడలో మిల్లువద్ద శాంతముగా పికెటింగ్ జరుగుతుంటే, పోలీసులు, యజమానిని వదలిపెట్టి, కార్మికులను అరెస్టుచేశారు. అట్లాగే, భూఖామందును వదలివేసి, రైతులను arrest చేస్తున్నారు. తగాదాలు ఏర్పడినప్పుడు రెండు పక్షాలలోను arrest లు చేయటం జరగాలి. ఈ ప్రభుత్వమైనా ప్రజలకు న్యాయం కలిగేలాగున చేయటానికి పూనుకుంటుందా?

(No reply)

DRY LAND UNDER THE TANK OF RACHAVARIPALLE VILLAGE OF UDAYAGIRI TALUK

623* Q.—Sri S Vemayya :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state the extent of assessed Government dry land under the tank of Rachavaripalle village of Udayagiri taluk of Nellore District ?

The Hon. Sri K. Koti Reddi —

There is an extent of 2.36 acres assessed dry patta land irrigation under the Rachavaripalle tank.

రాచవారిపల్లి tank క్రింద-య 2-36 ఎకరములభూమి assessed dry patta irrigation క్రింద వుంది.

Sri S. Vemiah — ఈ చెరువును కొన్నివేలరూపాయాలతో మరమ్మతులు చేసిన తరువాత య 2-36 శెంట్లు, దీనిక్రింద యిరిగేషన్ అవుతోందా ? మిగతా విస్తీర్ణం అంతా గూడ కాలువలు ఏర్పాటుచేయకుండా అట్లాగే వుంచడానికి కారణం ఏమిటి ?

The Hon. Sri K. Koti Reddi.— కొంత ఖర్చుపెట్టి చెరువును repair చేయించిన మాట వాస్తవమే. P. W. D. వారు పోయిన సంవత్సరం ఆఖరు భాగమున రివిన్యూడిపార్టుమెంటు వారికి ఈ చెరువును సంబంధించిన plans పంపించారు. క్రొత్త సాగుకు గాను supply ఛానల్ త్రవ్వటానికి ప్రయత్నాలు జరుగుచున్నవి

Sri T. Nagi Reddi —ఈ చెరువును repair చేయడానికి ఎంత ఖర్చు పెట్టబడింది? ఏ సంవత్సరములో చేయబడింది ? ఈ supply channel ఎప్పుడు త్రవ్వుతారు ?

The Hon. Sri K. Koti Reddi .— Supply channel ఎప్పుడు త్రవ్వించేది గూడ చెప్పమంటారా ? ప్రభుత్వం శీఘ్రంగా చేయాలనే ప్రయత్నము చేస్తుంది. ఆలస్యం ఏమీలేదు. ఈ చెరువుమరమ్మతులకైన నికరపుఖర్చు ఎంతోగాని estimate మాత్రం రు. 24,900 లుగా ఉంది.

Sri G. Yellamanda Reddi :— ప్రభుత్వము రు 24 వేలు ఖర్చుపెట్టి 2 యకరాలు సాగులోకి తెస్తున్నది. ఇటువంటి estimates వేసినందుకు, ప్రభుత్వము విచారణ జరుపుతారా ?

Sri K. Koti Reddi .—జవాబునుసరిగావిని, సప్లమెంటరీప్రశ్న వేస్తే బాగుంటుంది. ఆచెరువుక్రింద యిప్పుడు సాగు అవుతున్నభూమి య. 2—36 శెంట్లని చెప్పాను. ఇంకా యీ భూమిక్రింద ఎక్కువసాగు అగుటకుగాను, P. W. D. వారు పోయిన సంవత్సరం ఆఖరుభాగములో, plans తయారుచేశారు. అవి రివిన్యూబోర్డువారికి hand over చేసిన

తరువాత వారు వాటి విషయమై ఆలోచిస్తారు. ఇప్పుడువుండే సాగుఅంతా చూస్తే 30, లేక 40 యకరాలు సాగు అవుతుంది. క్రొత్త sluices ఏర్పాటుచేస్తే 70 యకరాల వరకు సాగుకావచ్చునని అంచనాలు వున్నవి. supply ఛానల్ తవ్వితే 80 యకరాలు సాగు కావచ్చునని అంచనాలు వున్నవి.

Sri T. Nagi Reddi·—P.W.D. వారు చెరువులను repairs చేస్తూవుంటే, రివిన్యూడిపార్టుమెంటువారు supply channels ను త్రవ్వుతుంటే, ఎప్పటికి ఆభూములు సాగు అవుతవో తెలియకుండావున్నది. ఈ మధ్యకాలములో రైతులకుకలిగే యిబ్బందులను గుర్తించి, ప్రభుత్వం ఈపనులు త్వరగా జరిగేటట్లు ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :— తప్పకుండా ప్రయత్నంచేస్తాం.

Sri R. Siddanna Gowd — అధ్యక్షా, P. W. D. డిపార్టుమెంటేగాని, Revenue డిపార్టుమెంటేగాని, ఈచెరువుపనికి 20 వేలు ఖర్చుపెట్టారుకాని దానిక్రింద సాగుబడి 70 ఎకరాలుచిల్లరమాత్రమె అవుతుందని చెప్పుతున్నారు. ఈ అవకతవకల పనికి ఏ డిపార్టుమెంటు, ఏ ఉద్యోగస్తులు జవాబుదారండీ? వారిపైన ఏమిచర్య తీసుకొంటారు?

The Hon. Sri K. Koti Reddi .—దీనిలో ఉద్యోగస్తులుచేసిన తప్పు ఏమిలేదు.

The Hon. Sri N. Sanjeeva Reddi·—On a point of personal explanation Sir, శ్రీనాగిరెడ్డిగారు ఈపనంతా P. W. D. వారు, రివిన్యూడిపార్టుమెంటువారు చేశారనిచెప్పుతున్నారు. అదంతా wrong అని చెప్పుతున్నాను. ఇది Food Production Department వారు చేశారు. నాకు తెలిసిన information ఇస్తున్నాను.

(Sri T. Nagi Reddi rose to speak)

Deputy Speaker :—I now pass on to the next question.

(Sri T. Nagi Reddi again rose to speak)

Deputy Speaker :—It is not proper for you to persist when I am restraining to talk, as I find no reason why you should reply. It was only his personal explanation.

Sri R. Siddanna Gowd :— ప్రజలద్రవ్యము వెచ్చించినవిషయం కాబట్టి...

Deputy Speaker :—దయచేసి కూర్చోండి.

WEAVERS' CO-OPERATIVE SOCIETIES IN ANANTAPUR DISTRICT

*624 Q.—Sri T. Lakshminarayana Reddi.—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) the number of Weavers' Co-operative Societies in Anantapur District, and

(b) the names of the members of the Roddam Firka Development Committee?

The Hon. Sri D. Sanjivayya —

(a) There are now 16 Weavers' Co-operative Societies in Anantapur District.

(b) There is no separate Development Committee for Roddam Firka. Only one District Rural Welfare Committee has been formed for the four firkas in the Anantapur District, included in the Rural Welfare Scheme, viz, Hindupur, Parigi, Madakasira and Roddam Firkas. The members of the Committee are:—

(1) Collector, Anantapur (Chairman)
(2) Revenue Divisional Officer, Penukonda (Vice-President)
(3) Rural Welfare Officer (Secretary)
(4) Sri Kalluri Subba Rao
(5) Sri C. Sivasankara Reddi, M. L. A.
(6) Sri R. Siddanna Gowd, M. L. A.
(7) Sri C. Rama Sastry and
(8) Sri T. Appi Reddi.

(a) 16 చేనేత సహకారసంఘాలు అనంతపురంజిల్లాలో ప్రస్తుతం ఉన్నవి.

(b) రొడ్డంఫిర్కాకు ప్రత్యేకంగా ఒక అభివృద్ధి సంఘము లేదు.

Sri T. Lakshminarayana Reddi:— అనంతపురంజిల్లాలో weavers' societies 16 మాత్రమే ఉన్నాయనిఅన్నారు. ఈ జిల్లాలో ఎక్కువమంది ఈ societies లో చేరాలని కుతూహలంగా ఉన్నారని మంత్రిగారికి ఒకప్పుడు చెప్పాను. అందుకు అటువంటి వారికి share మొత్తం అప్పుగా ఇస్తామని చెప్పారు. కాని Registrar గారిని అడిగితే అందుకు ఇబ్బందులున్నాయని చెప్పారు. కనుక అటువంటి ఆటంకములు, ఇబ్బంది లేకుండా, ఈ societies ను ఎక్కువగా పెట్టించి, వాటిలో చేరుటకు ఇష్టముగలవారికి share మొత్తం అప్పుగా ఇచ్చేటట్లు చేస్తుందా!

[26th May 1954

The Hon. Sri D. Sanjivayya — ఈ cess fund వినియోగార్థం నూతనంగా చేనేతవారికి సహకార సంఘాలు స్థాపించారు. ఇప్పుడు ఉన్నటువంటి సంఘాలలో అదనంగా సభ్యులను చేర్చుకోవాలని అందునిమిత్తం ఈ share మొత్తమును cess fund నుంచి వినియోగించుకోవచ్చునని ప్రభుత్వము నిర్ణయించింది. ఒక్కొక్క జిల్లాలో కొన్నివేల మందిని చేరుస్తున్నారు. అనంతపురంజిల్లాలో కూడ చేర్చుకొన్నారు. ప్రత్యేక ప్రశ్నవేస్తే ఆ వివరాలన్నీ చెప్పుతాను.

Sri N. Sivarami Reddi .— ఈ cess fund క్రింద ఇచ్చినటువంటి share capital సహాయంతో register చేయబడినటువంటి co-operative societies పని చేయడానికి working capital, cess fund లో నుంచి ఇవ్వడానికి ఆలస్యం జరుగుతున్నది. దానివల్ల, ఈ సొసైటీలు register కాబడి 3, 4 నెలలు అయినప్పటికి అవి పనిచేయడానికి వీలులేకుండా ఉన్నది. కాబట్టి, ఈ cess fund నుంచి, working capital కు గాను, వాటికి కొంత మొత్తము advance చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya ·— ఈ cess fund ఏ విధంగా వినియోగించాలి అనేదాన్ని నిర్ణయించేబాధ్యత కేవలం ప్రభుత్వంమీదే కాకుండా, రాష్ట్రచేనేత సహకార సంఘంవారిమీద కూడ ఉన్నది. కనుక వారి సలహాతీసుకొని చేస్తాము.

Sri S. Narayanappa .— ఇప్పుడు ఈ cess fund నుంచి చేనేతపారిశ్రామికుల సంఘాలలో సభ్యులుగాచేరాలని కోరేవారికి ఉచితంగా share మొత్తము ప్రభుత్వం ఇస్తుంది. అయితే, కొన్ని సొసైటీలలో అక్కడ పెత్తనందార్లుగా ఉన్నటువంటి Directors తమకు ఇష్టంలేనటువంటి బీదచేనేత పారిశ్రామికులను, వారు ఆ సొసైటీలలో చేర్చుకోవలసిందని మనవిచేసుకొని అర్జీలు పెట్టుకొన్నప్పటికిని, అటువంటివారిని చేర్చుకోడానికి నిరాకరిస్తున్నారు. ఈ విషయంలో యిట్టితగాదాలు వస్తున్నాయి. కొట్టాలపల్లి Weavers' Co-operative Society లో అటువంటి తగాదాలు వచ్చాయని మంత్రిగారికి మనవిచేశాను. దానిపై ప్రభుత్వం ఎట్టిచర్య తీసికుంటుందని ప్రశ్నించుచున్నాను ?

Deputy Speaker:— మీరు మాట్లాడేది ఉపన్యాసంగా ఉంది. మూడు నిమిషాలనుంచి చెప్పుతున్నారు.

Sir S. Narayanappa :— అటువంటి తగాదాలు వచ్చినప్పుడు వెంటనే ప్రభుత్వం చర్యతీసుకొని ఆ చేనేత పారిశ్రామికులను ఆ సొసైటీలలో చేర్చడానికి సహాయంచేస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya:— ఇది పొడుగాటి question గాదు. ఉపాధ్యక్షులు చెప్పినట్లు, ఇదొక short speech గా ఉంది. ఈ cess fund ఏవిధంగా వినియోగించాలా అని ప్రత్యేక ప్రశ్నవేస్తే అన్నివివరాలు చెప్పవచ్చు. ఇక్కడ

26th May 1954]

ఒకసంగతి ఉన్నది అక్కడ ఉన్నటువంటి Directors చేర్చుకుండాఉండేసూచన్ల లో Department ఉద్యోగస్తులు, Deputy Registrar, Senior Inspector వాళ్లకు నచ్చచెప్పి వారిని చేర్పించేటట్లు చేస్తున్నారు కాని ఈ సహకారసంఘాలన్నీ autonomous bodies. ఆ Directors కు, general body కి అధికారాలున్నాయి. వాటిని మినహాయించి ఏమి చేయడానికి వీలు లేదు.

Sri Pragada Kotiah — అధ్యక్షా, 1953-54 సంవత్సరానికి, 47 లక్షల చిల్లర ఈనిధికి ఇండియాప్రభుత్వము కేటాయించింది. ఆ ధనమంతా వస్తుందనిచెప్పారు. కాని అసలు 53-54 సంవత్సరం మార్చి కూడ అయిపోయింది. ఈపాటికి Registrar దగ్గరనుంచి, ఏవిధంగా, ఏయేరూపంలో ఈధనం ఎంత ఖర్చుఅయింది, ఖర్చుకాకుండా ఎందుకు మిగిలిపోయింది మొదలగు వివరాలతోటు ఒక report ఏమైన వచ్చిందా ఈ విషయమైఒక నివేదికను ఈ శాసనసభముందు పెట్టితె బాగుంటుంది. కనుక ఆవిధంగా చేయడానికి వీలుంటుందా? ఆవిధంగా చేస్తారా?

The Hon. Sri D. Sanjivayya.— మీరు ఆవిధంగా కావాలని కోరితే, తప్పకుండా ఆవివరాలు అందజేస్తాము.

Deputy Speaker.—Next question, Question No. 625.

Sri. T. Lakshminarayana Reddi — 624 ప్రశ్నలో Part (b) లో వున్నది different question. మొదటిదానికి సంబంధంలేదు.

Deputy Speaker:— We are on a different question now.

REPRESENTATION FROM SRI SRINIVASA AND VENKATESWARA YARN MILLS, TIRUPATHI

*625 Q.—Sri K. Adikesavulu Naidu:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government have received any representation for financial aid from Sri Srinivasa and Venkateswara Yarn Mills, Tirupathi?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—

An application was received by Government for financial aid to the extent of Rs. 6,00,000/- on behalf of the Venkatachalapathi Mills, Tirupathi, in order to enable them to run the Srinivasa Textile Mills at the same place.

ఆరులక్షలరూపాయలకు వెంకటాచలపతిమిల్లువారు Sri Srinivasa Textile Mill ను నడపడానికి ప్రభుత్వంవద్ద సహాయం అడిగారు.

Sri K. Adikesavulu Naidu:— దానిమీద ప్రభుత్వము ఏమి చర్య తీసుకో దలచింది ? డిప్యూటి డైరెక్టరుగారు, డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ ఏమి recommend చేసినారో సెలవిస్తారా ?

The Hon. Sri S. B. P Pattabhirama Rao — ఏబక్క సంస్థకు 50 వేలకు పైన aid ఇవ్వడానికి ఆంధ్ర ప్రభుత్వానికి అధికారంలేదు. అయితే, మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్వెస్టుమెంట్ కార్పొరేషన్‌లో మనకు కొన్ని షేర్లున్నాయి. కనుక 6 లక్షలు కావాలంటే, ఆ కార్పొరేషన్‌కు apply చేయవలసిందని ఈ ప్రభుత్వము సలహా ఇచ్చింది

Sri T. Nagi Reddi.— ఈ మిల్లువారు ఈ application పెట్టి ఎన్నిరోజు లైంది ? ఆ application మీద ప్రభుత్వము జవాబు ఇచ్చి ఎన్నిరోజులైంది ? ఆ జవాబు ఇచ్చినతరువాత ప్రభుత్వానికి తిరిగి వారు ఏమైనా application పంపించారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— దీనికి చాలా పెద్ద చరిత్ర ఉన్నది.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— The company under the name of Srinivasa Textiles was started in 1941 for running a spinning mill with six thousand spindles capacity and with a capital of four lakhs. This company took a loan of Rs. 75,000 from Messrs. Sri Venkatachalapathi Mills Ltd., Tirupathi (another mill started in 1943), for acquiring fifty acres of land on lease for a period of 99 years. The former company is reported to have spent the entire amount of Rs. 4,75,000 on the construction of a big well, a building and on the purchase of building materials. As the company could not secure further finance and run the mills, the company went into liquidation. Messrs. Sri Venkatachalapathi Mills Ltd., got a decree for about one lakh of rupees at the time of the liquidation of Srinivasa Textiles and the official liquidator appointed by the High Court has entrusted the entire properties of Srinivasa Textiles to Sri Venkatachalapathi Mills Ltd. It is reported that if the present building is completed with the available materials and six thousand spindles are installed with the necessary machinery and electrical fittings and a working capital of two lakhs is provided, the Srinivasa Textiles would be in a position to work satisfactorily. No mill is reported to be in a position to work. In this connection it may be said that an application was received from the company for a further loan. It was replied that under G. O. 2626 Development dated 23-8-1953 that the loan should be restricted

to fifty thousand in each case, and the application for aid in excess of this amount should be directed to the Madras Industrial Investment Corporation. If any further information is required, if the Hon Member gives me notice, I shall be able to place it before the House.

PANCHAYAT OF JUJJAVARAM OF GUDIVADA TALUK

*626 Q.—Sri G. Rama Rao —Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state.

(a) whether it is a fact that some members and the villagers of the Panchayat of Jujjavaram of Gudivada Taluk, Krishna District brought to the notice of the Government on 6-10-1953 and 10-10-1953 regarding the mismanagement in the Panchayat affairs, and

(b) if so, the action taken against the President by the Government?

The Hon. Sri P. Thimma Reddi :—

(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

గుడివాడ తాలూకా జుజ్జావరంగ్రామ పంచాయితీబోర్డు పరిపాలనవిషయములో 6-10-53 గాని, 10-10-53 గాని తేదిగల మహాజరు ప్రభుత్వానికి రాలేదు. అందువల్ల ప్రశ్నకు రెండవభాగానికి సమాధానము వుండదు.

Sri G. Rama Rao .— అధ్యక్షా, ప్రభుత్వానికి అంటే Local Administration శాఖ చూస్తున్న మంత్రిగారికా, లేక ఆ శాఖయొక్క లోకల్ officials కా?

The Hon. Sri P. Thimma Reddi :— ప్రభుత్వానికి అంటే మంత్రిగారికి గాని, శాఖయొక్క సెక్రటరీగారికి గాని, లేక Inspector of Local Boards గారికి గాని అర్జీలువస్తే, అవి వారు విచారణచేసి అందులోని న్యాయాన్యాయాలు నిర్ణయించి పరిష్కరిస్తారు.

Sri T. Nagi Reddi :— ఈ ప్రశ్న వచ్చినతరువాతనైనా Local Administration శాఖ చూస్తున్న మంత్రిగారికి అక్కడ లోకల్‌గా జరుగుతున్న వ్యవహారాలు ఏమిటో కనుక్కోవాలనే ఆలోచన పుట్టలేదా? అసలు అక్కడ వచ్చిన complaint ఏమిటి? దానిమీద ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి?

The Hon. Sri P. Thimma Reddi — (1) ఈ పంచాయితీబోర్డు ప్రెసిడెంటు 22-4-53 తేదీన పంచాయితీబోర్డు ఆఫీసులో కాకుండా తనయింట్లో మీటింగు పెట్టాడని;

(2) ఎప్పుడో మెంబర్లు చేసిన రిమార్కులు బోర్డు minutes book లో నుంచి కొట్టివేశాడని,

(3) పంచాయితీబోర్డు మీటింగులు కొన్ని మాసాలుగా సక్రమంగా పెట్టలేదని;

(4) అక్కడవున్న పచ్చికబయళ్లు అమ్ముకొని వాటికి పైనుంచి confirmation రాకముందే ఆడబ్బు వసూలుచేశాడని,

(5) కొంతమందికి పన్నులువేయకుండా వారికి రిజిష్టరునోటీసులుయిచ్చి, ఆ రిజిష్టరు కవర్లకు నోటీసులకు అయిన ఖర్చు పుస్తకములో జమకట్టాడని; మరియు

(6) ఆగ్రామములో ప్రభుత్వముకట్టించిన బావి రిపేరుచేయలేదని,

ఇవి ఆ పంచాయితీబోర్డు ప్రెసిడెంటుమీద వచ్చిన ఆరోపణలు; విచారణలో తేలినవిన్నీ.

Sri Saka Venkata Rao.— ఇంత తీవ్రమైన ఆరోపణలు వుంటే, వీటిమీద ప్రభుత్వము తీసుకున్న చర్య యేమిటి?

The Hon. Sri P. Thimma Reddi.— ప్రెసిడెంటుకు చాలా serious గా warning యివ్వడమయింది.

Sri T. Nagi Reddi.— మంత్రిగారు మొన్న కదిరి పంచాయితీబోర్డు ప్రెసిడెంటు మీద తెచ్చిన ఆరోపణకు, యీ రోజున యీ పంచాయితీబోర్డు ప్రెసిడెంటు మీద వచ్చిన ఆరోపణలకు సంబంధబాంధవ్యములు విచారించారా? ఆ పంచాయితీబోర్డుకు ఒక నిర్ణయము, యీ పంచాయితీబోర్డుకు మరొకవిధంగా నిర్ణయం, యీ రకంగా వివిధ పద్ధతులమీద నిర్ణయాలు జరుగుతున్నప్పుడు యీ దేశానికి మంత్రిగారు ఏమి సమాధానము చెబుతారు?

The Hon. Sri P. Thimma Reddi:— అధ్యక్షా! గౌరవసభ్యులు కదిరి పంచాయితీబోర్డు ప్రెసిడెంటుమీద అంతతీవ్రమైన చర్య తీసుకున్నారు, యీ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుకు వార్నింగుమాత్రమే యిచ్చారని అంటున్నారు. జుజ్జావరము పంచాయితీబోర్డు ప్రెసిడెంటుకు రూల్సు తెలియని కారణముచేత, ఆయన అజాగ్రత కన్పించింది. అందువల్ల ఆయనకు వార్నింగు యివ్వడమయింది కాని కదిరి పంచాయితీబోర్డు ప్రెసిడెంటు చదువుకున్నవాడు. B. A. B. L. ఆయన తప్పుచేయలేదు అనటానికి వీలులేదు. ఏవైన మామూలు ఉద్దేశముతో చేసిన తప్పులు కావు అవి. జుజ్జావరము ప్రెసిడెంటు చేసినవి చిన్న తప్పులయినప్పటికిని serious వార్నింగే యివ్వడమయింది అని చెప్పాను.

Sri D. Lakshmayya·— ఉపాధ్యక్షా, కదిరి పంచాయితీబోర్డునుగురించి మంత్రిగారు అనేక ఆరోపణలు చేశారు. ఆ ప్రెసిడెంటుగారు యీ ఆరోపణలకు సమాధానంగా పేపర్లలో సవాలుచేసివున్నను అబద్ధాలు అని మంత్రిగారు చెప్పారు. దానికి సమాధానము ఏమిచెబుతారు?

The Hon. Sri P. Thimma Reddi — ఉపాధ్యక్షా, పేపర్లలో అనేక విధాలుగా వ్రాస్తూంటారు. అది వారేవ్రాశారో, మరొకరు వ్రాశారో చెప్పటానికి వీలుండదు. అంతత్వరలోనే ఆవిధంగా ప్రకటనచేసివుంటే అనుమానము వస్తుంది.

Sri R. Siddanna Gowd —On a point of order, Sir.

Deputy Speaker .—What is that point of order? Please let me know what it is.

Sri R. Siddanna Gowd —ఇప్పుడు యీపంచాయితీబోర్డు ప్రెసిడెంటుచేసిన తప్పులకు ఆయినను తీసివేయటానికి అవి సరియైన కారణములు కావా అని ప్రశ్నిస్తున్నాను.

Deputy Speaker —మీరుచెప్పింది point of order కు కారణముకాదు కాబట్టి నేనును ప్రశ్నను disallow చేస్తున్నాను.

LADY NON-GAZETTED OFFICERS IN THE STATE

Sri M. Subba Reddi —I am putting the question on behalf of Srimathi T. Kotamma Reddy, Sir.

Deputy Speaker .—Is the Hon. Member authorised?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Yes, Sir.

*627 Q :— Sri M. Subba Reddi on behalf of Srimathi T. Kotamma Reddi :— Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of lady non-gazetted officers in Andhra; and

(b) the number in each department?

The Hon. Sri T. Prakasam .—

(a) and *(b)* .—The time and labour involved in collecting the information will not be commensurate with the public interest served thereby.

ఈప్రశ్నలకు జవాబు యివ్వటానికి చాలాకాలము పడుతుంది. అంతేకాకుండా చాలా ప్రయాసవున్నదికూడా. అందువల్ల అంతకష్టము, ప్రయాసలతో కూడుకున్న దిగనుక ఇది తేలికగా సమాధానము యిచ్చే ప్రశ్న కాదని మనవి చేస్తున్నాను.

Deputy Speaker·—మిగిలిన ప్రశ్నలకు సమాధానాలు మంత్రులు చదువుతారు.

IRRIGATION SCHEMES

*628 Q.—Sri G. Yellamanda Reddi.—Will the Hon. the Deputy Chief Minister be pleased to state .

(a) the conditions prescribed for inclusion of irrigation schemes in the list of priorities proposed by Government; and

(b) whether the Government will consult the Legislators in this connection ?

Sri G. Anjaneyulu·—జవాబు తెలుగులో చెప్పండి.

The Hon. Sri N. Sanjeeva Reddi —నేను English జవాబు చదివిన తరువాత మీకు అర్థం కాకపోతే, తెలుగులోకి translate చేస్తాను.

ఇది చాలా పెద్దజవాబుగావుంది. తెలుగులో చెప్పమంటే తర్జుమాచేయడానికి సిద్ధంగావున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi —

(a) The following broad principles laid down by the Planning Commission for inclusion of irrigation schemes are observed .—

1. A project for inclusion in a plan must have been investigated in sufficient detail. It is imperative that before a project is administratively approved by a State Government, all preliminary investigations relating to the availability of water, the broad features of design, the approximate cost, the availability and suitability of land for irrigation, the ability of the land owners and cultivators to pay the proposed betterment contributions and water charges etc., have all been properly carried out and detailed financial statements worked out in accordance with the standard form prescribed for the purpose.

2. Projects which will add to the food production in the country must receive priority over projects relating to other uses of river waters.

3. Projects which are more remunerative in direct financial returns, in terms of cost of irrigation per acre per unit of power generated and in total benefit to the community, and those which would yield quick results should be given preference.

4. Region-wise requirements of food and power must receive due consideration, and also the need of backward areas.

(b) The necessity for this does not arise in view of the answer to clause (a)

PETITION REGARDING ASSIGNMENT OF SOME AREAS IN HINDUPUR

*629 Q.—Sri G. Sivasankara Reddi —Will the Hon. the Minister for Land Revenue be pleased to state.

(a) whether he received a petition at Hindupur in the month of October 1953 requesting him to assign the areas in town and taluk Survey Numbers 118 and 119 to such of those, who have already erected huts and dwelling houses, and

(b) if so, the action taken thereon?

The Hon. Sri K. Koti Reddi.—

(a) Yes.

(b) The matter is under the consideration of the Government.

REPRESENTATION FROM THE HANDLOOM WEAVERS OF CHALLAPALLI OF KRISHNA DISTRICT FOR HOUSE SITES

*630 Q:—Sri Pragada Kotiah:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether they have received any representation from the handloom weavers of Challapalli in Krishna District requesting the Government for acquisition of lands for their house-sites; and

(b) if so, the action taken thereon?

The Hon. Sri D. Sanjivayya:—

Clause (a):— Yes; Sir.

Clause (b):—The Government have issued orders on 26-4-1954 sanctioning the acquisition of acs. 7-40 cents of land for providing house sites to the handloom weavers of Challapalli.

X-RAY PLANT AT THE DISTRICT HEADQUARTERS HOSPITAL AT ANANTAPUR

*631 Q.—Sri T. Nagi Reddi:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state.

(a) whether it is a fact that the X-Ray plant at the District Headquarters Hospital at Anantapur is out of order; and

(b) if so, for how long and for what reasons?

The Hon. Sri D. Sanjivayya —

(a) The X-Ray plant in the Government Headquarters Hospital was out of order but it has since been repaired and is now in working order.

(b) The X-Ray plant was out of order from 27th November'53 to 2nd February 1954. The reason for the delay is that the services of the Chief Radiographer, Barnard Institute of Radiology, Government General Hospital, Madras, who was, prior to partition, attending to repairs of re-servicing of X-Ray plants in the medical institutions, could not be obtained.

STARTING OF A VETERINARY COLLEGE IN ANDHRA

*632 Q:—Sri T. Lakshminarayana Reddi.—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:—

(a) whether there is any proposal to start a Veterinary College in Andhra;

(b) the steps taken by the Government to improve cattle in Rayalaseema where mortality of cattle was more due to acute famine conditions,

(c) the number of existing Veterinary hospitals opened in Anantapur District; and

(d) the number of new hospitals opened in 1954 in Anantapur District?

The Hon. Sri P. Thimma Reddi:—

(a) The Director of Animal Husbandry, Andhra submitted proposals for starting a Veterinary College in Andhra. They had to be deferred on financial grounds.

(b) Before the partition, the Karukuppi Farm used to be the source of supply of Hallikar bulls and Bellary rams for upgrading the cattle and sheep in Rayalaseema. In addition to this, a number of ryots were encouraged by grant of premia to good breeding bulls to encourage livestock improvement Several breeding bulls were also distributed in the Rayalaseema area under the Government livestock free distribution scheme During famine conditions necessary steps were taken for the movement of fodder from the surplus districts into the Rayalaseema area to avert mortality of cattle.

(c) There are — one Veterinary hospital at Hindupur, two Veterinary dispensaries, one at Anantapur and another at Tadpatri and six minor Veterinary dispensaries at Gooty, Kalyandrug, Penukonda, Dharmavaram, Kadiri and Rayadrug.

(d) No new hospitals were opened in Anantapur District during 1954.

(a) పశువైద్యశాఖా డైరక్టరు ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా పశువైద్యకళాశాలలు స్థాపించవలెనని కొన్నిసలహాలను యిచ్చారు. కాని ఆర్థికపరిస్థితులదృష్ట్యా, ఆ సలహాలను పాటించి పశువైద్య కళాశాలలు స్థాపించడానికి ప్రభుత్వము పూనుకోవటం లేదు.

(b) రాయలసీమలో పశుసంపద అభివృద్ధిపర్చడానికి Bellary గోపుపరిశోధనా కేంద్రంగా ఉంది. రాయలసీమలో పశుసంపదాభివృద్ధికి హల్లికార్ గొడ్లను, బళ్లారి గొర్రెలను అక్కడక్కడ పెంచటం జరిగింది. మంచిగొడ్లను పెంచుటకు ప్రభుత్వము ధన సహాయము చేస్తున్నది. కొన్నికొన్ని చోట్ల యీ breeding bulls ను పెంపకము చేయటం జరుగుచున్నది. ప్రభుత్వము యేయే ప్రాంతాలలో అయితే పశుగ్రాసందొరుకుతోందో, ఆ యా ప్రాంతాలలో ప్రభుత్వమువారి livestock free distribution scheme క్రింద breeding bulls ను ప్రభుత్వం supply చేసినది. కరువు పరిస్థితులలో ప్రభుత్వమువారు పశుగ్రాసమునకు ఆ యా ప్రాంతాలనుంచి, అడవులనుంచి గడ్డి supply చేసినది.

(c) మూడవభాగానికి జవాబు.—హిందుపురంలో ఒక పశువుల ఆసుపత్రి వుంది. అనంతపురం, తాడిపత్రులలో ఒక్కొక్కటిచొప్పునను, ప్రత్యేకంగా అరుమైనరు పశువుల ఆసుపత్రులు, గుత్తి కళ్యాణదుర్గం, పెనుకొండ, ధర్మవరం, కదిరి, రాయదుర్గం వూళ్లలో చిన్న పశువులఆసుపత్రులు వున్నాయి.

(d) 1954 వ సంవత్సరంలో అనంతపురంలో క్రొత్తగా పశువైద్యశాలలు పెట్టబడలేదు.

REQUISITION OF HOUSES AND BUNGALOWS IN KURNOOL AND NANDYAL

*633 Q.—Sri K. Krishna Rao —Will the Hon. the Deputy Chief Minister be pleased to state

(a) in the case of houses and bungalows of private persons requisitioned for use by the Government, either as offices or as residences of officers and Ministers in Kurnool and Nandyal,

whether it is a fact that in many cases, the rent has not been fixed and the rent has not been paid to the owners of buildings requisitioned and occupied by the Government even by 30-11-1953;

(b) in how many cases buildings were requisitioned and rent unfixed and or unpaid before 1-12-1953, to the owners thereof;

(c) whether it is a fact that the house tax demand notices have not been so far served by the local authorities in Kurnool and Nandyal for the half year beginning 1-10-53, due to the non-fixation of rent by the Government, in the case of requisitioned buildings, on the ratepayers, due to the delay of the Government in fixing fair rent, and

(d) if so, when the rent is likely to be fixed, and likely to be paid?

The Hon. Sri N. Sanjeeva Reddi :—

(a) No private buildings were requisitioned under the Ordinance either in Kurnool or Nandyal prior to 30-11-1953.

(b) No buildings were requisitioned before 1-12-53.

(c) and *(d)* As no private buildings were requisitioned before 1-12-1953, the question does not arise. Six buildings have been requisitioned under the Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953 during the period 28-12-1953 to 4-1-1954. The Special Executive Engineer has recommended rents in respect of the said requisitioned buildings and they have been adopted and accepted. Orders have been issued to pay rents accordingly.

(a) 30-11-1953 ముందు కర్నూలులోగాని, నంద్యాలలోగాని private buildings ఏమీ requisition చేయ లేదు.

(b) 1-12-1953 కు ముందుకూడ buildings requisition చేయలేదు.

(c)—(d) private buildings తేదీ 1-12-1953 కి ముందు requisition చేయలేదు కాబట్టి, సమాధానం అవసరంలేదు. మీరు అడిగిన లేదిక ననుసారం 24-12-1953 తేదికిలోపల Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953 క్రింద six buildings తీసుకోబడ్డాయి ఈ ఆరుభవనాల అద్దెల విషయంలో Special Executive Engineer తన అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేశారు. అద్దెంగా బాడుగలు యివ్వబడుతున్నాయి.

AGRAHARAMS TAKEN OVER IN DARSI AND PODILI TALUKS OF NELLORE DISTRICT

*634 Q —Sri S. Kasi Reddi —Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) the number of Agraharams taken over by the Government in Darsi and Podili taluks of Nellore District, and

(b) whether the Agraharam ryots are given pattas for the lands that are being cultivated by them since a very long time?

The Hon. Sri K. Koti Reddi —

(a) The number of Agraharams taken over by the Government in Darsi taluk is 26, and that in Podili taluk is 14.

(b) The Agraharam ryots may obtain pattas, if they so desire, by applying to the Settlement Officer, Nellore under the Estates Abolition Act, 1948.

An Hon. Member :—తెలుగులో చెప్పండి.

The Hon. Sri K. Koti Reddi :— (a) దర్శి తాలూకాలో 26 అగ్రహారాలను, పొదిలి తాలూకాలో 14 అగ్రహారాలను ప్రభుత్వమువారు తీసుకొన్నారు.

(b) 1948 వ Estates Abolition Act క్రింద, పట్టాలకు కోరే విషయంలో, నెల్లూరు Settlement Officer కు apply చేయాలి.

APPOINTMENT OF TRAINED VILLAGE VAIDYAS AS VILLAGE MEDICAL OFFICERS

*635 Q :—Sri D. Seetharamiah :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether the Government have received any application dated 1st December 1953 from the President, Andhra Rashtra Ayurvedic Sangham, requesting appointment of trained village Medical Officers;

(b) if so, the action proposed to be taken in the matter; and

(c) whether it is a fact that they are promised appointment on completion of their training by a Government order?

The Hon. Sri D. Sanjivayya:—

(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration.

(c) I am not aware of such an assurance having been ever given, Sir.

DRILLING FOR COAL IN EAST AND WEST GODAVARI DISTRICTS

*636 Q:—Sri K. Krishna Rao.—Will the Hon. the Minister for Education and Industries be pleased to state.

(a) the stage at which the drilling for coal in East and West Godavari Districts in each of the places mentioned in page 6 of the Administration Report of the Industries Department for 1950-51 stands; and

(b) the results of drilling and investigation in (a) and the steps taken to mine coal and make it available for industrial uses?

The Hon. Sri S. B P. Pattabhirama Rao.—

(a) The drilling work has not yet been taken up but it is being considered to take it up during 1954-55.

(b) Does not arise.

(a) 1954-55 లో drilling work తీసుకోవాలా అనే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నది. ఇది యింతవరకు తీసుకొనబడలేదు.

PAY SCALES OF CLERKS IN PANCHAYATS

*637 Q.—Sri G. Rama Rao—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) the pay scales of the clerks working (1) in a Major Panchayat, and (2) in a Minor Panchayat,

(b) the qualifications required for the clerk of a panchayat; and

(c) whether the Provincial service and leave rules apply to the panchayat office staff?

26th May 1954]

The Hon. Sri P. Thimma Reddi.—

(a) (1) *Class I panchayats*—Scale of pay of Clerk. Rs. 35-2-65. *Scale of pay of Head Clerk.* Rs. 60-2½-80. (2) *Class II panchayats—Scale of pay of Clerk* Rs. 25-1-35 in panchayats with income of Rs. 3,000/- to 5,000/-. Rs. 30-1-50 in panchayats with income of Rs. 5,000/- to Rs. 10,000/-.

(b) Matriculation Examination of the University of Madras or a completed Secondary School Leaving Certificate issued under the authority of the Government or any equivalent examination held by any of the other Universities in India or the Indian Army special certificates of Education.

(c) The answer is in the negative.

(*a*) *Class I* పంచాయితీలలో గుమాస్తాలకు జీతాలు రు. 35-2-65. *Class II* పంచాయితీలలో గుమాస్తాలకు రు. 25-1-35. ఇవి రు. 3,000/- నుంచి రు. 5,000/- వరకు ఆదాయంవచ్చే పంచాయితీలలో యిస్తున్నారు. రు. 5,000/- నుంచి రు. 10,000/- వరకు ఆదాయంవచ్చే పంచాయితీలలో రు. 30-1-50 scale లోనూ జీతాలు యిస్తున్నారు.

(*b*) దీనిలో గుమాస్తాలుగా రావడానికి, మద్రాసు విశ్వవిద్యాలయ మెట్రిక్యులేషన్ గాని, Secondary School Leaving Certificate complete చేసిఉంగతా యే విశ్వవిద్యాలయ certificate అయినా దానితో తుల్యమైన Educational certificate గాని, లేక Indian Army special certificate of Education గాని అర్హతలు గల్గి వుండాలి.

(*c*) ఈ పంచాయితీ ఆఫీసు వుద్యోగులకు Provincial service and leave rules apply అవుతాయా అంటే, దీనికి జవాబు 'లేదు'.

SURCHARGE ON BUSES

*638 Q.—Sri T. Lakshminarayana Reddi.—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether there is any proposal to reduce surcharge on buses?

The Hon. Sri N. Sanjeeva Reddi:—The answer is in the negative.

AGRICULTURAL LABOUR WAGES ACT

*639 Q.—Sri G. Rama Rao:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state.

(a) whether there is any proposal with the Government to bring in Agricultural Labour Wages Act; and

(b) if so, when?

The Hon. Sri D. Sanjivayya:—

(a) No, Sir.

(b) Does not arise.

Sri T. Nagi Reddi —ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది కాబట్టి, దీనిని మీరు సావకాశంగా తీసుకోవాలని, అందువల్ల దీనిని రేపటికి వాయిదా వేయాలని నేను కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైనదని నేను మనవిచేస్తున్నాను.

STATE PANCHAYAT CONFERENCE AT NELLORE

*640 Q.—Sri P. Ranga Reddi:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether the State Panchayat Conference held at Nellore has passed resolutions requesting for more powers to the panchayats; and

(b) If so, the action taken on these resolutions by the Government?

The Hon. Sri P. Thimma Reddi:—

(a) Yes.

(b) The proceedings are under examination.

నెల్లూరులో జరిగిన రాష్ట్రపంచాయితీల conference లో చేసిన తీర్మానాలును ప్రభుత్వానికి చేరినవి.

(b) ఆ తీర్మానాలను గురించి ప్రభుత్వము యోచనచేస్తున్నది.

Sri M. Hanumantha Rao·— రేపటిదినము మద్యపాననిషేధవిధానముపై ప్రత్యేకచర్చకు నిర్ణయించారు. కాని, యింతవరకు, ప్రభుత్వమునుండి యేవిధమైన తీర్మానము మాముందుకు రాలేదు.

Deputy Speaker:— మొన్నను కూడా announce చేశామండి.

(At this stage Mr. Speaker occupied the Chair)

26th May 1954]

BUSINESS OF THE HOUSE.

Sri K. Krishna Rao — Rules ప్రకారం business of the House ఎప్పుడూకూడా ఒక్కమాటుగా ఏర్పాటుచేయాలి అలా చేసినతరువాత తిరిగి దాన్ని మార్పు చేయాలంటే Rule 22 (3) ప్రకారం ఈ House యొక్క permission తీస్కుంటేగాని దాన్ని మార్చడానికి వీలులేదు. "The order of business as arranged in the list shall not be revised except on a motion accepted by the House" అని ఉంది. అందుచేత ఇంతకుముందు adjourn అయిన business ఈ వేళ ఎజెండాలో మొదటిదానిక్రింద రావాలి. దానిలో ఏమైనా మార్పులు రావాలంటే House అంతాకూడా agree అవుతేనేగాని దాన్ని మార్చడానికి వీలులేదు. అందుచేత దానిమీద తమ రూలింగ్ ఇవ్వాలని చెప్తున్నాను.

The Hon. Sri. T. Viswanatham — అకస్మాత్తుగా దానిమీద point of order raise చేయడం బాగాలేదు. నిన్న డెప్యూటీ స్పీకరుగారు order of business ను announce చేశారు. కాబట్టి ప్రతిదానికి point of order raise చేస్తే ఏమీ అర్థంలేదు. నిన్న Opposition Leader తోకూడా కలిసి సంప్రదించి చేసుకొన్నదే.

Sri K. Krishna Rao:—అధ్యక్షా! మీరు ఏదైనా ఒక ఆర్డర్ ఇవ్వచ్చు. Rule 22 (3) లో "The order of business as arranged in this list shall not be revised except on a motion accepted by this House" అని ఉంది. అందుచేత ఎజెండా మార్చడానికి House యొక్క పెర్మిషన్ తీసుకోవాలి. దాన్ని House ముందు Speaker గారు పెట్టడం, agreed అని చెప్పడం జరుగుతుంది. కాబట్టి ఆ ప్రకారం చేయాలని చెప్తున్నాను.

The Hon. Sri T. Viswanatham :—ఇందులో మార్పేమీలేదు. ఈవేళ circulate చేసిన ఎజెండాప్రకారం జరుగుతున్నది. ఎజెండాలో శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ బిల్లు ఉంది.

Sri C. V. K. Rao:—Andhra Betterment Tax Bill ను discuss చేస్తున్నాం. అది పూర్తికాలేదు. అది పూర్తికాకుండా ఈవేళ శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ బిల్లును తీసుకుంటాం అని చెప్తున్నారు. అది పూర్తిఅయినతరువాత తీసుకుంటారని అనుకున్నాం. అలా తీసుకోకుండా దాన్ని సగం discuss చేసి నట్టేట్లో విడిచిపెడతారని అనుకోలేదు. అది అసంపూర్తిగా ఉంచాలనా, లేక వదిలేయాలనే ఉద్దేశంతోనో దాన్ని విడిచిపెట్టారు? కాబట్టి దాన్ని ముందు తీసుకోవాలని చెప్తున్నాను.

[26th May 1954

The Hon. Sri T. Viswanatham.—అధ్యక్షా ! తమరు అప్పుడులేదు. 26, 28 వ తేదులలో వెంకటేశ్వరా యూనివర్శిటీ బిల్లు చర్చింపబడుతుందని, 27 వ తేదీని శ్రీరామమూర్తికమిటీవారి నివేదికమీద చర్చ జరుగుతుందని తేదీ నక్షత్రాలతో కూడా వారికిచెపితే ఇంకాసందిగ్ధంగా చెప్పారంటే ఏమిటి అర్థం !

Sri K. Krishna Rao —నిన్న adjourn అయిన బిజినెస్ ఈవేళ first business అవుతుంది. కాబట్టి రూల్సులో ఉన్న ప్రకారం ఎజెండా మార్చడానికి మాకు అధికారం ఉండనే దాన్ని మీరు త్రోసిపుచ్చుతున్నారనేదే నాయొక్క ఆక్షేపణ.

The Hon. Sri T. Viswanatham —శ్రీకృష్ణారావుగారు సంపూర్ణమైన ఒకభ్రమలో ఉన్నారు. వారు కావలిస్తే ఇంకా చాలాపుస్తకాలు చదువుతారు (నవ్వు) ఈ వేళఉన్న బిజినెస్‌వారితో చెప్పకుండా చేసినట్టు చెప్పారు. నిన్నసర్క్యులేట్ చేసినదానిలో ఏమాత్రం మార్పులేదు. ఈవేళటిదికూడా Leaders of the House తో consult చేసి చేసిందే. కాబట్టి మనం ముందుకార్యక్రమానికిపోతే బాగుంటుంది.

Mr. Speaker —ఈ point of order నిన్న ఎందుకు raise చేయలేదు ?

An hon. Member:—చేశాం.

Mr. Speaker :—Mr. Krishna Rao's interpretation is not correct. Agenda means the agenda circulated for a particular day. Further, "the arrangement of Government business shall be in the order determined by the Leader of the House".

Sri G. Latchanna:— అధ్యక్షా, పార్టీ నాయకులు సంప్రదించుకొని అసెంబ్లీ అధ్యక్షులద్వారా ఎజండా ప్రకటించామంటున్నారు. ఈ రూల్సు ప్రకారం ముఖ్యంగా ఒక ఎజండా అనేది ప్రకటనచేసి మరొక మార్పుగల ఎజెండా తీసుకు వచ్చినప్పుడు శాసనసభ ఆమోదం పొందడం సాంప్రదాయంగా ఉంది కదా అని శ్రీ కృష్ణారావుగారు చెపుతున్నారు. కాబట్టి శాసనసభ ఆమోదం పొందడం న్యాయమో లేక నాయకులం మాట్లాడుకొన్నాం కాబట్టి దానికి స్థానం లేదని చెప్పడం న్యాయమో తమరే చెప్పకోరుతున్నాను.

Mr. Speaker :—Rule 22 lays down that "a list of business for each day shall be prepared by the Secretary and circulated to all members". "The order of business as arranged in the list shall not be revised except on a motion accepted by the House".

ఈవేళ ఇచ్చిన agenda లోని విషయక్రమాన్ని మార్చవలెనంటె ఇప్పుడు House యొక్క పెర్మిషన్ కావాలి కాని, నిన్న ఇచ్చిన agenda లోమిగిలిన విషయాలనే ఈ వేళకూడ చర్చించాలని లేదు. నిన్న పూర్తిచేయకుండా మిగిలిఉన్న విషయాలను తరువాత ఎప్పుడైనా చర్చించవచ్చును అందుచేత ఈ point of order త్రోసివేస్తున్నాను.

ADJOURNMENT MOTIONS.

Mr. Speaker —గుంటూరుజిల్లా పొగాకు మార్కెట్‌ను గురించి ఒక adjournment motion వచ్చింది దానిమీద చాలాసార్లు చర్చించడం జరిగింది. మొన్న 20 నిమిషాల పాటు చర్చకు allow చేయడం జరిగింది. దీనిమీద మళ్లీ adjournment motion అంటే, దాన్ని తోసేస్తున్నాను.

Adjournment Motion regarding the proposed anicut on the river Vegavathi in Bobbili Taluk.

Sri K. Venkata Kurmi Naidu — అధ్యక్షా! నా విరామతీర్మానమును ప్రతిపాదిస్తున్నాను.

"బొబ్బిలి తాలూకాలో అనాది సిద్ధముగా వేగావతి నదికి అడ్డుగా యిసుక తెప్పలు వేసి పది, పండ్రెండు వేల ఎకరములు నీటి పారుదల కల్పించుకుంటూ ఆహారోత్పత్తి చేసుకుంటున్న వందలాది రైతు కుటుంబములకు ప్రస్తుతం సాలూరు తాలూకాలో 'కత్తివలస ఆనకట్ట' నిర్మించుటవలన కలిగిన కష్ట, నష్టముల ఫలితముగా యేర్పడిన ప్రత్యేక పరిస్థితులను చర్చించుటకు యీ సభ వాయిదా వేయడమైనది".

Mr. Speaker :—ఏమైనా మాట్లాడతలుచుకుంటే మాట్లాడండి.

Sri K. Venkata Kurmi Naidu .—అసలు ఈవేగావతినది అనేది ఎల్లప్పుడు పారేదికాదు. అందుచేత అక్కడ అడ్డుగా ఒక ఆనకట్టు కట్టాలని అనుకుంటున్నారు. దానివల్ల అక్కడఉన్న 10, 12 వేల ఎకరాలకు నష్టంవస్తుందని భయపడి అక్కడఉన్న రైతులు దావాలు వేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. దానిని కట్టడంవల్ల 10, 15 వందల ఎకరములకుమాత్రమే లాభం కల్గుతుంది. కాని దానిని కట్టడంవల్ల 10, 12 వేల ఎకరములకు నష్టంవస్తుంది. అందుచేత ఆప్రాంతములోని రైతులకు చాలాయిబ్బంది కల్గుతుంది. అందువల్ల 10, 15 వందల ఎకరములుసాగుఅగుటకుమాత్రం దీనిని కట్టడమునకు పూనుకోవడం భావ్యంకాదు అని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల దానిని ఆపివేయాలని నేను చెప్తున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—The information is totally wrong. వారుచెప్పిన information correct కాదని నేను చెప్తున్నాను. దానిపైన ఇంక నేనేమీ చెప్పదలచుకోలేదు.

Sri K. Venkata Kurmi Naidu:— కరక్టేనండి, వారికి మేము ఒక memorandum సమర్పించాముకూడా. Correct information ఏమో మీరేచెప్పండి.

Sri K. Venkatanarayana Dora :—అధ్యక్షా, ఇపుడు కూర్మినాయుడు గారు చెప్పిన విషయం నాకుకూడా సంబంధించింది. అందుచేత నేను ఆవిషయమై కొంచెం మాట్లాడతాను.

Mr. Speaker :—ఎవరూ మాట్లాడడానికి వీలులేదు. దీనిని యింకా allow చేయనేలేదు.

Sri K. Venkata Kurmi Naidu :—correct information మంత్రి గారినే చెప్పమనండి.

Mr. Speaker :—Why is it not correct ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—It is only an anicut. It can never submerge anything. This is a simple point which anybody can understand.

Sri G. Latchanna :—కూర్మినాయుడుగారు ఆ అనకట్ట కట్టినట్లయితే ఆనీరు ప్రక్కకు divert అయి అక్కడనున్న భూములకే ఆకొద్ది నీరుఉపయోగింపబడి దిగువ నున్న చాలా భూములకు నీరు లభింపక నష్టం కల్గుతుంది. అని చెప్పారు. అందువల్ల ఈ ఆనకట్ట కట్టడం విషయమై ప్రభుత్వం బాగా ఆలోచించి ఒక ఖచ్చితమైన నిర్ణయం త్వరలో చేస్తే బాగుంటుంది.

Sri K. Venkatanarayana Dora:— దీనివిషయమై క్రితం సారి Engineering శాఖవారు వచ్చి పరిశీలనచేశారు. కూర్మినాయుడుగారు ఆ ఆనకట్టకు 30 మైళ్లు క్రిందనుంచి ఆక్షేపిస్తున్నారు. Irrigation శాఖవారు, Engineering శాఖవారు, Collector దీనిని పరిశీలించటం జరిగింది. ఇంతవరకు దీని కెవరూ ఆక్షేపణ తెలుపలేదు.

బొబ్బిలితాలూకాయొక్క అవసరాలను గుర్తించి దీనిని కట్టించాలని ఉద్దేశపడ్డారు కట్టించబోతున్నారు. ఎక్కడో బొబ్బిలితాలూకాకు 30 మైళ్లు ఇంకను దిగువనున్న పిరిడి ఫిర్కా విషయమై కూర్మినాయుడుగారు, ఆక్షేపణ తెలియజేస్తున్నారు. ఆవిధంగా ఆక్షేపించడం చాలా శోచనీయం. బొబ్బిలితాలూకా అవసరాలనుగురించి, మనప్రభుత్వం Engineering శాఖను, Collectorను పరిశీలించమనిచెప్పి ఆదేశించారు. Central Government కూడా దానిపై శ్రద్ధవహించారు. అందువలన ఈ విరామతీర్మానం చాలా శోచనీయం అని నేను మనవిచేస్తున్నాను.

Sri K. Venkata Kurmi Naidu .— నేను ఆక్షేపించడం పిరిడి తరఫునకాదు. 10, 12 వేల ఎకరములు సాగవుతుంటే, ఇపుడు అక్కడ ఆనకట్టకడితే 10, 15 వందల ఎకరములు భూమిమాత్రమే సాగవుతుంది. ఈ 10, 15 వందల ఎకరములకోసమని, 10, 12 వేల ఎకరములభూమిని పిరిడిఫిర్కాలో పాడుచేయడం జరుగుతుంది. అందు చేత ఇదికట్టడం చాలా నష్టదాయకమని నేను మనవిచేస్తున్నాను.

26th May 1954]

The Hon Sri N. Sanjeeva Reddi —The information is definitely wrong.

Sri R. Lakshminarasimham Dora —The point raised is that there are certain lower riparian owners using a certain amount of water by custom and whether the scheme of the Government higher above will affect the rights of the existing lower riparian owners. The Government may state that the accustomed supply of water to the lower riparian owners will not in any way be affected. That will solve the whole matter.

The Hon. Sri N. Sanjeeva Reddi :—My friend has explained the correct position.

నాయుడుగారుచెప్పిన భూములు, అనగా పిరిడి ప్రాంతములోనివి, చాలా క్రిందిపట్టా భూములు. అందువల్ల అక్కడ ఆనకట్ట కడితే మెరకభూములకు నీరు బాగుగా నష్టంయి అవుతుంది. అలాంటపుడు దిగువనున్న భూములకుకూడా లాభంఉంటుంది. ఆనకట్టకట్టినతరువాత ఆభూములకు నష్టంవస్తే ఆభూములుగలవారు ప్రభుత్వంపై దావావేయవచ్చు.

Sri K. Venkatanarayana Dora.—శ్రీకృం లక్ష్మీనరసింహదొరగారు ఎవరోచెప్పినమాటలువిన్నారు. ఆప్రాంతంలో ఒట్టుగడ్డ వేగావతి అని ఏరులున్నాయి. వీటి క్రింద పిరిడిప్రాంతంభూములున్నాయి. వీటికి ఆనకట్టకట్టడం విషయంలో చాలాచరిత్ర ఉంది. అవకాశంయిస్తే మనవిచేస్తాను.

Mr. Speaker.—Adjournment motion allow చేస్తే ఎంతచర్చ అవుతుందో allow చేయకపోయినాకూడా అంతచర్చ జరిగింది. ఆనకట్ట కట్టినట్లయితే ఆ భూములకు నష్టంవస్తే, వారు దావావేయవచ్చు, అందుకు వీలుంటుంది. అందువల్ల ఈ adjournment motion ను disallow చేస్తున్నాను.

The adjournment motion is disallowed.

Sri G. Latchanna:— నేనిచ్చిన no-confidence motion ఏంచేశారండి ?

Sri K. Krishna Rao:—Dissenting minute అని, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీబిల్లుమీద ఒక minute నాకు వచ్చింది. దానిమీద చేవ్రాలువేస్తు, పేరు లేదు. దానిమీద, Secertary గారి, Chairman గారి చేవ్రాళ్లులేవు. ఇది authorised document or unauthorised document అని నేను అడుగుతున్నాను.

Mr. Speaker :—Sr. G. Latchanna will read his motion.

[26th May 1954

MOTION RE. WANT OF CONFIDENCE IN THE MINISTRY

Sri G. Latchanna .—నా motion చదువుతాను. "I hereby give notice of the following motion under Rule 48 disapproving the policy of the Ministry, more particularly, for their failure to fulfill the oft-repeated promise to bring forward the necessary legislation to protect thousands of inam ryots from mass-scale evictions and court litigations before the sittings of the Assembly in Waltair conclude."

Mr. Speaker:—The other day, at a conference with the leaders of parties it has been decided that the consent of 28 members, constituting one-fifth of the total membership of the Assembly, would be sufficient for giving the leave under clause (2) of Rule 48.

Sri Pillalamarri Venkateswarlu:—What about Rule 47?

Sri T. Nagi Reddi·— నిన్న లీడర్సు కలిసినపుడు నేటితీర్మానముమీద unanimity అనేటటువంటిదానిగురించి దాదాపు ఏ ఒక్కరో తప్పితే అందరూ ఈ motion ప్రతిపాదనను సమర్థించేవారిసంఖ్య మొత్తం సభ్యత్వంలో అయిదవవంతు అనుకున్నాము.

Mr. Speaker·— రూలు 47 సంగతివారు అడుగుతున్నది.

Sri T. Nagi Reddi·— రూలు 47 సంగతిలోకూడా ఒకే అభిప్రాయం వున్నది. 1/5 కు దానినీ దీనినీ reduce చేయడానికి అభిప్రాయానికివచ్చాం. అయితే ఒకరు dissenting గా వున్నంతమాత్రంచేత రూలు మార్చలేమంటే యీరూల్సు యీ అసెంబ్లీ దాదాపు సంవత్సరంవరకు మార్చలేదని అభిప్రాయమా? అది పొరపాటయిన పద్ధతి అని అనుకుంటున్నాను. అందుచేత automatic గా దాన్నికూడా 1/5 కుమార్చాలి. రూల్సు కమిటీ నిర్ణయించినప్రకారం అసెంబ్లీ 1/5 కు మార్చడం ఒప్పుకోకతప్పదు. ఇది సవ్యమని, యిలా నిర్ణయించాలనీ కోరుతున్నాను.

Mr. Speaker:—When that question comes we shall see what is to be done. I will put it to the House and take the view of the majority of the House.

28 మంది సభ్యులు కనుక దీనికి అనుకూలంగా చేతులు ఎత్తినట్లయితే motion కు leave యివ్వబడినట్లు మార్చబడింది.

Now I want to know whether the Hon. Member Sri Latchanna has the leave of the House for moving his motion. That means that 28 members should be in favour of leave being granted. Members who are in favour of leave being granted may raise their hands.

26th May 1954] [Mr. Speaker]

The motion is to disapprove of the policy of the Ministry more particularly for their failure to fulfill the oft-repeated promise to bring forward the necessary legislation to protect thousands of inam ryots from mass scale evictions and court litigations, before the sittings of the Assembly in Waltair conclude.

(Several hon. Members raised their hands in favour of the motion)

Mr. Speaker.—The necessary leave is granted as more than 28 members have raised their hands. The motion will be taken up on a date which will be announced shortly.

The Hon Sri N. Sanjeeva Reddi.—ఇదేదో త్వరగా తేల్చుకోడం మంచిది. 28 కు కాదు ఇప్పుడే తేల్చుకుంటే బాగుంటుంది.

The Hon. Sri N. Sanjeeva Reddi.—We can have it on the 28th (Hon. Members: "Why 28th?) The Government will be free to proceed with the other business. There is no purpose in having this question hanging over us for a long time. If this question is decided, Government will be in a stronger position either to proceed with the business or not.

Sri M. Hanumantha Rao.—యూనివర్సిటీ బిల్లును చర్చించబోతున్నాం. యూనివర్సిటీ బిల్లు చర్చించాలి యీ రోజు అని నిర్ణయించుకున్నాం కనుక అనవసరంగా కాలయాపన జరుగరాదని మనవిచేస్తున్నాను. ఈబిల్లు అయిపోయినతరువాత ఒక రోజున దీని గురించి చర్చించడానికి మాకు యేమీ అభ్యంతరంలేదు. కాని యూనివర్సిటీ బిల్లు చర్చలో వుండగా మధ్యలో దీనిని పెట్టడం మంచిదికాదు.

The Hon Sri N Sanjeeva Reddi.—Censure Motion పెట్టిన తరువాత అదేదో తేల్చుకుంటే ధైర్యంగా ముందుకార్యక్రమం నడుపుకోడానికి వీలుగావుంటుంది. అంతేగాని Censure Motion నెత్తినపెట్టి మిగతాపని చేసుకుందాం అనడం బలవంతం పెళ్లిమాదిరివుంటుంది. 28 న తీసుకోడానికి వీలుండకపోవచ్చు. ఈవెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లును 29న తీసుకోవచ్చు. ఒకరోజులో యీ యూనివర్సిటీబిల్లుమీద ప్రేమకలగడం అన్యాయం.

Mr. Speaker :—I am putting this motion for the 28th.

Sri Pillalamarri Venkateswarulu.—ఎన్నిరోజులు చర్చిస్తారో తెలియచేయాలి.

Mr. Speaker :—That cannot be said now. That will be decided on 28th.

II. GOVERNMENT BILLS.

THE SRI VENKATESWARA UNIVERSITY BILL, 1954

THE HON. SRI S. B. P. PATTABHIRAMA RAO Sir, I move :—

"That the Sri Venkateswara University Bill, 1954, (L A Bill No 11 of 1954), as amended by the Select Committee, be taken into consideration."

The Hon Sri S B P Pattabhirama Rao — అధ్యక్షా! శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయస్థాపన విషయంలో లోగడ యీ బిల్లును ప్రతిపాదించిన సమాచారం గౌరవసభ్యులకు తెలుసును. ఈ విశ్వవిద్యాలయం ఏవిధంగా వచ్చిందో, యీ విశ్వవిద్యాలయం ఎందుకు అవసరం అన్న విషయాలు ముందు మీకుమనవిచేసి ఆ తరువాత సంగతి చెబుతా. అసలు 1914 ఆ ప్రాంతాలకు జస్టిస్ T. V. శేషగిరి అయ్యరుగారు ఒక బిల్లును మద్రాసు లెజిస్లేచరులో పెట్టి తిరుమల తిరుపతి దేవస్థానంలో కేవలం విద్యకోసం కొంతసొమ్ము వినియోగించి కొన్నిస్కూళ్లు పెట్టించినసంగతి మనవిచేశాను. జస్టిస్ సదాశివ అయ్యర్ Hindu Religious Endowments Board, యొక్క President గా వుంటూ తిరుపతిలో ఒక విశ్వవిద్యాలయం స్థాపించడంకోసం 1925 లో ఒక స్కీముకు వేసి ఒక బిల్లునుకూడా తయారుచేశారు. అప్పుడు Affiliating University అని చాల ప్రత్యేకంగా కొన్ని కోర్సులను develop చేయాలనే అభిప్రాయం ఒకబిల్లుతో తయారుచేసినపుడు అప్పుడున్న మహంతుగారు హైకోర్టులో కొన్ని దావాలను చేసి దీనికి అడ్డుతగిలారు. దానివల్ల ఆ అభిప్రాయమంతా కూడా వెనుక బడిపోయింది. తరువాత 1946 లో మంత్రివర్గం యీ విషయం ఆలోచన చేసి వదిలిపెట్టింది. దరిమిలా 15-1-54 లో ప్రస్తుత మంత్రివర్గం రెండవ విశ్వవిద్యాలయం స్థాపిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఏర్పరచుకొని ఆ అభిప్రాయాన్ని పరీక్షచేయించడానికి ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసినది. ఆ ఉపసంఘం రెండుమూడుసార్లు కలిసి 3-2-54 న అప్పటి Director of Public Instruction శ్రీ గోవిందరాజులు నాయుడుగారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ V. S. క్రిష్ణగారు, తిరుమలతిరుపతి ఎగ్జిక్యూటివు అఫీసరు శ్రీ అన్నారావుగారు, యీ ముగ్గురిని పిలిపించి యీ విషయాన్ని సాంగోపాంగంగా పరీక్షచేసినది.

ఎందుకంటే అసలు తిరుమల తిరుపతిదేవస్థానంలో కొంత సొమ్ము ఉన్నది. వర్షావర్షం వచ్చే సొమ్ము దానికి ఉపయోగపెట్టి విశ్వవిద్యాలయం నెలకొల్పి కొంతవరకూ ఆర్థికంగా సహాయం వస్తుంది కదా అని అభిప్రాయం ఉన్నది. విశ్వవిద్యాలయం స్థాపనచేసేటప్పుడు అక్కడ పరిస్థితులు పరిశీలనచేయుటకుగాను Executive Officer గారిని పిలిపించి మొట్టమొదట మంత్రివర్గ ఉపసంఘం పరీక్షకు పూనుకున్నారు. పూనుకొన్నమీదట దాని

కొక నిపుణులసంఘాన్ని నియమిస్తే ఆ సంఘంద్వారా అభిప్రాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో, విశ్వవిద్యాలయం ఏర్పర్చి ఏవిధంగా నడపాలో, ఎప్పుడు నడపాలో ఆ విషయాలపై సలహా ఇవ్వమని, ఆ సలహాలసంఘాన్ని ఏర్పర్చింది. ఆ సలహాసంఘంలో అప్పటి Director of Public Instruction గా యుండి, కొన్ని సంవత్సరాలు మదరాసు విశ్వవిద్యాలయంతో సంబంధం ఉండి, కొంతకాలం మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా తాత్కాలికంగా పనిచేసి, మదరాసు విశ్వవిద్యాలయ సిండికేటులో అనుభవం ఉండి, మదరాసు సంయుక్తరాష్ట్రంలోకూడా Director of Public Instruction గా ఉండి, ఆంధ్రవిశ్వవిద్యాలయంతోకూడా సంబంధం ఉండి. ఈవిశ్వవిద్యాలయ సిండికేటులో కూడా పనిచేసిన Professor గోవిందరాజులునాయుడు గారిని సభ్యులుగా వేశాం. ఆంధ్ర విశ్వవిద్యాలయ Principal గాయుండి, విశ్వవిద్యాలయ సమాచారములు బాగుగా తెలిసిన రంగధామరావుగారినికూడా ఆ కమిటీలో మెంబరుగావేశాం. ఈ ఇద్దరూ పరీక్షచేసి ఏవిధంగా విశ్వవిద్యాలయం స్థాపించుటకు అవకాశాలు తిరుపతిలో ఎంతవరకూ ఉన్నాయో అనేవిషయం సమగ్రంగా పరిశీలించి త్వరలో ఒక report పంపమని కోరాము. ఆంధ్రదేశంలో రెండువిశ్వవిద్యాలయాలు స్థాపించాలనిమంత్రివర్గంలో గాఢమైన అభిప్రాయం ఉండి, ఎంత ప్రయత్నంచేసినప్పటికీ మరుగునపడిపోయిన ఈసమస్య బైటకుతీసి ఆంధ్రదేశం అంతకూ రెండు విశ్వవిద్యాలయాలు ఉండాలని, దీనివల్ల ఆంధ్రప్రజలందరకూ లాభంకల్గుతుందనే నమ్మకంతో ఈవిశ్వవిద్యాలయంస్థాపించుటకు ఈ మంత్రివర్గం స్థిరపఱచుకొని, ఈ కమిటీనియమించాము. ఈ కమిటీవారు తిరుపతివెళ్ళి, అక్కడ తిరుపతి దేవస్థానం Executive Officer గారినిచూచి, విషయాలన్నీ సాకల్యంగా విచారించి. ఏవిధంగాచేస్తే బాగుంటుందో ఒక నిర్ణయానికివచ్చి, విషయాలన్ని ఒక report లో కుదిర్చి పంపారు. February ఆఖరు వారంలో ప్రభుత్వానికి ఆరిపోర్టుచేరితే తరువాత ఆరిపోర్టు పత్రికలలో publish అవడం జరిగింది. గౌరవనీయులైన సభ్యులకు report అందజేశాము. అది పరీక్షచేసినతరువాత. recommendations కూడా పరీక్షచేసి, expert committee report అంగీకరిస్తూ ఒకమార్పుమాత్రం అంగీకరించలేకపోయినాం. అది ఏదంటే వారు 1955 జూలై నుంచి విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తే బాగుంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు. మేము 1954 జూలైనుంచే, 'శుభస్యశీఘ్రం' అన్నారు కాబట్టి, ఆరంభించాలనే నిర్ణయంచేశాం. ఈ విశ్వవిద్యాలయం త్వరలో రావాలంటే పని చురుకుగా జరగవలసియుంటుందనీ, ఆంధ్రరాష్ట్రం వచ్చింది కాబట్టి రెండు విశ్వవిద్యాలయాలూ పనిచేస్తూంటే, అనుభవాన్నిబట్టి లోపాలు సరిదిద్దుకొనుటకు అవకాశం ఉంటుందని ఆ అభిప్రాయానికివచ్చాం. ఆతరువాత త్వరిత గతిలో పని నడవడానికిగాను Professor రంగధామరావు గారిని, ఆపని తెలిసినవారు కనుక, ఆంధ్ర విశ్వవిద్యాలయంతో సంబంధం ఉన్నవారుకాబట్టి, అందులో science subjects లో ప్రవీణులు కనుక, Special Officer గా వేస్తే త్వరగా పని జరుగుతుందనే నమ్మకంతో Special Officer గా పనిచేయమనిచెప్పాం. తరువాత వారు ఒకబిల్లు

తయారుచేశారు. ఆ బిల్లు ఆర్థిక మంత్రిగారు, Legal శాఖసెక్రటరీ, Education Secretary ఆంధ్రవిశ్వవిద్యాలయ Vice-Chancellor, Special Officer రంగధామరావు గారు, నేనుకూర్చుని, Director of Public Instruction గా ఉన్న, కమిటీలో రెండవ మెంబరయిన గోవిందరాజులు నాయుడు గారినికూడా సంప్రతించి బిల్లు వెంటనే ప్రవేశపెట్టుటకు వివిధమైన మార్పులవసరం అనే ఆలోచనచేసి, రెండురోజులు కష్టపడి ఒకబిల్లుతయారుచేశాం. ఐతే దానిలో ప్రధానమైన అంశం, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంత అనుభవంగడించినదిగనుక, ఈ క్రొత్తయూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనేవిషయంలో ఆంధ్రవిశ్వవిద్యాలయ చట్టం నుండి కొంతభాగం తీసుకున్నాం. మద్రాసు విశ్వవిద్యాలయం చట్టం కూడా పరిశీలనచేశాం. Annamalai విశ్వవిద్యాలయం చట్టం చూచాం. మన అవిభక్త మదరాసురాష్ట్రంలోయున్న ఈమూడు విశ్వవిద్యాలయాల act లుచూచి, అందులోని మంచి points అన్నీ తీసుకుని ఒక బిల్లు తయారుచేసి మీసమక్షంలో పెట్టాము. ఇది నేను introduce చేసినతరువాత, ముఖ్య అభిప్రాయాలు మనవిచేశాను ఈవిశ్వవిద్యాలయంలో హెచ్చుప్రాధాన్యత Teaching of Vedantic Literature, Research in విశిష్టాద్వైత and అద్వైత Philosophy, teaching of ancient arts i.e., music, and other fine arts కు ఉంటుంది. వీటన్నిటికీ ప్రాముఖ్యత ఇస్తూ నిత్యమూ కావలసిన science subjects అనగా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రస్తుతంలేని ముఖ్యమైన science subjects ప్రవేశపెట్టి, అక్కడ కొన్ని subjects లో courses నెలకొల్పుతూ, మొత్తంమీద రెండుయూనివర్శిటీలు supplementing each other లేక complimenting each other అనే పద్ధతులలో నడిపించాలనే ఉద్దేశ్యంతో ఈ courses మొదలుపెట్టుటకు అభిప్రాయం వెలిబుచ్చాం. నేను మొన్న మనవిచేసినట్లు రెండు విశ్వవిద్యాలయాలూ, ఒక మనుష్యునకు రెండుకళ్లూఎట్లా అవసరమో ఆమాదిరిగానే ఆంధ్రదేశానికి రెండునేత్రములవలె వర్ధిల్లాలనే అభిప్రాయంతో ఈనిర్ణయానికివచ్చాం. అతరువాత ఆనాడు బిల్లుపెడుతూ దానిని Select Committee జాగ్రత్తగా అన్నివిధములైన శల్యపరీక్షలుచేసి మీముందుతీసుకురావడానికి ఒకకమిటీ వేశాను. ఇది అధ్యక్షులవారికి తెలుసును. అది వేసింది లగాయతు మొట్టమొదట May 18 వ తేదీని ఈ Hall లోనే Select Committee పదకొండుగురు సభ్యులూ కూర్చున్నాము. దానిపరీక్ష మొదలుపెట్టేముందు విద్యాసంస్థల, పెద్దలఅభిప్రాయాలు తెలుసుకొనుటకూ, ఏసందర్భాలలో కమిటీ report తయారుచేశారో, అవిషయాలలో అనుమానాలు తీర్చుకొనుటకు డాక్టరు రంగధామరావుగారిని పిలిపించినాము. వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నాము. మీముందున్న report లో వారి అభిప్రాయాలు ఏవిధంగాచెప్పారో కనిపిస్తోన్నది. ముఖ్యంగా మన ఎసెంబ్లీలో గౌరవనీయులైన సభ్యులు ఏఅభిప్రాయాలు వెలిబుచ్చారో, ఈబిల్లు introduce చేసేముందు అభిప్రాయాలలో ఏవిధంగా వైరుధ్యం ఉన్నదనేవిషయం నేను కమిటీముందుచెప్పి మళ్ళీ రంగధామ

రావుగారి అభిప్రాయాలు తెలుసుకొనుటకు కొంత అవకాశం కల్పించాం దానిలో రంగధామ రావుగారుచెప్పిన అభిప్రాయాలు చదివి, వినిపిస్తేగౌరవనీయులైన సభ్యుల దృష్టికి నేరుగా తీసుకువచ్చినట్లు ఉంటుంది.

"Dr. Rao read out extracts from paragraph 8 of the Report of the Expert Committee. He pointed out that the Committee has examined the question with an absolutely open mind in all aspects purely from an academic point and came to the ultimate conclusion that from a practical point of view, it would be best that the *New University should be of a Residential teaching and affiliating type.* He stated that a purely Residential University will not be a feasible proposition in this State, as such a University has to contend with the following three major difficulties —

(i) The initial cost of establishment would be very great and the working expenses of a Residential University would be quite enormous and out of all proportion to the income derived,

(ii) For a Residential University to be successful, proper atmosphere and teaching personnel of very high calibre are absolutely essential which is very difficult to secure in the present day conditions to start with,

(iii) There should also be sufficient student strength in the University for its successful working."

ఈ అభిప్రాయం తెలిపినతరువాత ప్రతిపక్షనాయకులు T. నాగిరెడ్డిగారు కొన్ని ప్రశ్నలు అడిగారు. దానికి సమాధానముకూడా చెప్పారు. ఇవికూడ మీముందు పెట్టిన సెలక్టుకమిటీ రిపోర్టులో విపులంగా ఇస్తూ మనవిచేస్తున్నాను. తిరిగి 20 వ తేదిన 8½ గంటలకు కలిసికొనుటను అవకాశం కలిగింది. మేము విడిపొయ్యేముందు, పి. వెంకటేశ్వర్లుగారు మామిడిపూడి వెంకటరంగయ్యగారిని ప్రత్యక్షంగా తెస్తామన్నారు. నేను వెంటనే నెల్లూరు జిల్లాకలెక్టరుకు టెలిఫోనుచేసి వెంకటరంగయ్యగారిని పంపమని చెప్పాము. కలెక్టరుగారి P. A. వెంకటరంగయ్యగారి గ్రామమునకు వెళ్లి పరిశీలనచేసినతరువాత గ్రామములోవారు లేరు అని D. O. వ్రాసి టెలిఫోనుచేశారు. తరువాత మరునాడు మన ఆంధ్ర వైసు చాన్సలరు, విశ్వవిద్యాలయ Principal గ ఉండి, Registrar గ పనిచేసి ఉపాధ్యక్ష పదవికి వచ్చిన అధికారి, ఆయన ఇన్నిపదవులలో, ఇన్నిపద్ధతులలో తెలిసినవారిని ప్రత్యక్షంగా చూస్తే బాగుంటుందేమో అని, వారిని పిలిచాము. వారు May 20 వ తేది వచ్చారు. ఉదయం వారి అభిప్రాయాన్ని తెలియచ్చారు.

" Sri T. Nagi Reddi —Our main problem is whether in the light of the previous history of the Andhra University, it would be desirable in the interests of Andhra education and Andhra nation to have another affiliating University other than the Andhra University itself and whether we would be able to develop two affiliating Universities simultaneously." అని ప్రశ్నించారు.

ఇది చాల దూరదృష్టితో అడిగినప్రశ్న. సమగ్రంగా సమాధానం చెప్పారు నేను జవాబును చదివితే వేరే మాట్లాడవలసిన అవసరం ఉండదు.

Sri C. V. K. Rao —ఈ రిపోర్టుకాపీలు మాకు అందజేయబడినవి. ప్రత్యేక పరిస్థితులు ఏర్పడి చెప్పవలసినది ఉంటే చెప్పవచ్చును. అది బాగా ఉంటుంది. ఈ రిపోర్టును చదువుట చర్వితచర్వణముగ ఉంటుంది,

(Sri R. Lakshminarasimham Dora occupied the Chair)

Chairman (Sri Lakshminarasimham Dora).—To make out his point, the Minister is reading from the report.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao.—To substantiate my point I am reading out what a great educationist has placed before the Committee

Chairman (Sri R. Lakshminarasimham Dora) :—The Minister is referring to the report to make out his point. There is nothing wrong in making use of that report.

Sri C. V. K. Rao :—The Minister is reading word for word.

Sri K. Rajagopala Rao :—We should be given a chance to express our doubts on this report.

The Hon. Sri N. Sanjeeva Reddi :—They can express their doubts when they make their speeches. They are entitled to it and nobody can stand in their way.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— I am reading from the report and I will explain why I am reading from it. The report is placed on the table of the House and I am going to make out a case on the strength of it, why there should be an affiliating University.

"Dr. V. S. Krishna :—I take it that the idea of Sri Nagi Reddi is to have one Residential University and another Affiliating University for the whole of Andhra. But a purely Affiliating University is not favoured by any educationist. The Madras and the Calcutta

Universities, which started as Affiliating Universities, have been condemned by all the educationists. I find from the Bill prepared by the Government that they are not for having a purely Affiliating University. The Andhra University, though it functioned for some time as an Affiliating University on the model of the London University, yet it soon became a residential-cum-affiliating University. In our country. purely Residential Universities are at Benares Annamalainagar etc. The Allahabad University was a residential - cum-affiliating University to start with, but was later converted into unitary type. The ideal of these Universities is to have a purely unitary type from the Intermediate onwards Under the conditions prevailing in this country, this ideal can be attained only by having a mixed University to start with. Then, after one of the centres develops sufficiently, it should be constituted into a separate University. Dr. Radhakrishnan's Commission states that where there is a student strength of more than 1,500 in a college, it would be better to have a separate University. In small and rich countries like England, Switzerland and Austria, it has been possible to have several unitary Universities In Switzerland, which has a population of only 6 millions, there are seven unitary Universities, though these are not of the residential type in the English sense, because the students and professors do not reside in the same campus. In a country like India with its vast extent, it would take a long time before we can think of having such ideal Residential Universities. If we are to have a University, for say 3,000 students, then every district should have a University. This is, of course, not possible in the present economic conditions. It is, therefore, better to begin with a mixed University, though the ideal is to have both teachers and students living together in the same campus. Further it is very expensive to have a purely Residential type of University. It is very difficult to realise any substantial portion of the expenditure from the students especially in a poor country like India, where the majority of students come from the lower income groups. Large external assistance is necessary for the maintenance of a Residential university. From past experience, I could say that it is difficult to depend for financial assistance from the State to such magnitude. The Andhra University has been getting only Rs. 3¾ lakhs per annum from the State Government towards its total expenditure of Rs. 20 lakhs per annum. Nowhere in the country is the State Government able to pay entirely for the maintenance of a Residential University.

[The Hon. Sri S. B. P. Pattabhirama Rao] [26th May 1954

To another question asked, Dr. Krishna stated that one of the important sources of revenue in the University is the examination fees collected from the students. Substantial income is derived from the examination fees by Affiliating Universities only. In the case of the Andhra University, it might be computed roughly at Rs. 4 lakhs per annum on the average In addition to this, the affiliating University gets income from other miscellaneous sources. The income derived from the grant of exemptions to students is of the order of Rs. 2 lakhs per annum in the case of Andhra University. There is also the income derived from the supply of marks and certificates to candidates which roughly comes to Rs. 1 lakh and this amount would be sufficient to meet the expenditure on the University office. On the whole, the Andhra University is getting about Rs. 7 lakhs per annum from these sources.

In reply to another question put by Sri T. Nagi Reddi; Dr. Krishna stated that the introduction of higher courses of study like M. Sc., etc., would always be a huge liability to the University and that substantial surplus income would be got only from Arts subjects, Intermediate and in Matriculation Examinations.

Sri T. Nagi Reddi —Is it a fact that the strength of students in College is on the decrease as is evidenced from the decrease of the number of applications received in the Anantapur College ?

Dr. Krishna :—The proposition is not correct. The receipt of applications would, to some extent, depend on the percentage of passes in the S. S. L. C. and the Matriculation Examinations. With the increase in the number of colleges, it is possible that the pressure in each college may get reduced. But the present position actually is the total number of students is either the same or on the increase.

Sri T. Nagi Reddi .—Was not the Andhra University getting only a small income from examination etc. fees from the affiliated colleges till 1941, and if so, would it not be risky for the proposed University to bank on examination fees for its maintenance ?

Dr. Krishna :—The fee income from the students in the Andhra University was, no doubt, not considerable, till 1941, but it increased considerably afterwards, when more colleges began to be affiliated and the student strength increased and also when practical examinations were introduced in Intermediate.

Sri T. Nagi Reddi :—If the Rayalaseema Colleges are affiliated to the proposed new University, will there not be difference in the standards of Andhra and the Venkateswara Universities and will not the students of the two Universities suffer on this account ?

Dr. Krishna :—I do not think so. The Colleges in the Rayalaseema are now affiliated to the Madras University Standards in the Madras and the Andhra Universities may be considered to be practically the same, as the basic courses like B. A. and Intermediate are common to all Universities. The difference is while the Andhra University gives a bias to Part III Group of subjects, the Madras University gives a bias for Parts I and II Groups of subjects. As the Andhra and the Venkateswara Universities would be in the same State, it is easy to arrange that the students in either of the two Universities are in no way handicapped. It is our idea to establish co-operation in the academic level like having common eligibility rules and Moderation Board, etc.

Sri T. Nagi Reddi :—If the object of the proposed University is to start new subjects not provided for in the Andhra University, would it not be better to start the experiment in a small way in a Residential University and if the experiment proves successful, it may then be extended to other areas around ?

Dr. Krishna :—I do not agree. In the first place, the experiment would be in respect of a few specialities only. Secondly, if the experiment is to have any reasonable chances of success, it should be given at least a fair chance. Such a chance will not be available if a purely unitary University is started which does not have a direct control over the Intermediate course which should be suitably adjusted to the new higher courses. It would be but proper that courses leading to these special ones are made available to a large field of students in the affiliated colleges."

Sri P. Kotaiah :—ఒక point of information. ఈ రిపోర్టును గురించి చాలామంది ప్రశ్నలు వేస్తున్నారు. దీనిమీద confidential అని ఉన్నది. ఈ confidential అనేది House కు సంబంధించినంతవరకే వుండాలా? ఈ లోగానే public property అవుతుందేమో ?

The Hon. Sri T. Viswanatham :—confidential అనేది శాసనసభా వేదికపై, ప్రచురించేవరకే. ఇప్పుడు అది బహిరంగమైంది. పత్రికలకు కూడ వెళ్లవచ్చును. అందులో తప్పు ఏమీ లేదు.

Mr. Chairman (Sri R. Lakshminarasimham Dora):—After it is placed on the table of the House, the confidential nature is lost and it may be made use of.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao .— ఈ రిపోర్టులో మిగతా భాగాలను చదువుతాను.

"Sri T. Nagi Reddi :— If all the Colleges in the Andhra State are affiliated to Andhra University and a purely Residential University is started at Tirupati, would it not be possible, with a unitary body between the two, to distribute half the income derived from the examination and other fees between the two?"

"Sri P. Pundarikakshacharyulu — ఈ report మీద confidential అని వున్నది. అటువంటప్పుడు, దీనిని బహిరంగముగా చదవటానికి ఎట్లావీలయిందో చెప్పుతారా?"

"Dr. Krishna :— Such a procedure is unheard of and it is not fair to do so. No University would agree to part with the income derived by the conduct of examinations etc.,"

దీనిమీద ఇద్దరు విద్యావేత్తలు చెప్పారు. వారు, విశ్వవిద్యాలయాలమీద వారికున్న అభిప్రాయాలే మనముందు చెప్పారు. విశ్వవిద్యాలయాలు, రెండు భాగాలుగా అక్కడో విశ్వవిద్యాలయం, ఇక్కడో విశ్వవిద్యాలయం, ఒకదానికొకటి సప్లిమెంటరీగా వుండాలనే అభిప్రాయమేగాని, దీనివల్ల పోటీలు వస్తాయనీ, రాజకీయంగా విడిపోతామని, చెప్పటం భావ్యంగాదు. నెల్లూరు కాలేజీలను తిరుపతి University లో చేరుస్తున్నప్పుడు, అనుమానం పడవలసిన విషయం ఏ ముందో తెలియడంలేదు. తిరుపతి నెల్లూరుకు దగ్గరగావుంది. నెల్లూరు లోని రెండు కాలేజీలను - తిరుపతి యూనివర్సిటిలో చేరిస్తే - బీదవిద్యార్థులకు లాభంగా వుంటుందనే వుద్దేశ్యంతో ఆలోచించి, నెల్లూరులోని రెండు కాలేజీలను, దీంట్లోకి చేర్చాము. ఇందువల్ల నష్టంవస్తుందని కొంతమంది చెప్పారు. కాలేజీలు ఎక్కువగావుంటే, విద్య ఇంకా ఎక్కువ అవుతుంది. విద్య హెచ్చుకావాలి. ఆ అవకాశాలను కల్పించేందుకు, వీలుగావుం టుందని ఆలోచించే, క్రొత్తగా, ఈ విశ్వవిద్యాలయమును స్థాపించటం జరుగుతున్నది. క్రొత్తగా వస్తున్న, ఈ University ని, ఉత్సాహంతో ముందుకు తీసుకొనిపోవాలి. వెనుక బడిన జాతులవారికి, బీదవిద్యార్థులకు, అందుబాటులోవుండి, వారికి చాలా లాభంగావుంటుం దని తలుస్తున్నాము. అసలు విషయాన్ని మరుగుపడేటట్లు చేయవద్దని కోరుతున్నాను.

21-5-54 న ఉదయం 8½ గంటలకు ఈ University మీద చర్చకు, కూర్చున్నాం, వీటిని చర్చించాం, ఒక్కొక్కదానిమీద decision తీసుకున్నాం, clause వారీగా చర్చకు తీసుకున్నాం. అప్పుడు మేము ఒకపద్ధతిలో report తయారు

[26th May 1954 [The Hon. Sri S. B. P. Pattabhirama Rao]

చేసి, మీ ఎదురుగా పెట్టాం. శ్రీ T. Nagi Reddi గారు శ్రీ Pillalamarri Venkateswarlu, Sri Veerabhadram, Sri P. Pundarikakshacharyulu, గార్లు వీరంతా అందులోని అభిప్రాయాలకు వ్యతిరేకంగా చెప్పారు. Rules ప్రకారం, సూటిగా చెప్పుతున్నాను - ఆ minutes అన్ని యిప్పుడు యిక్కడ పెట్టటం, రివాజు గాదు. Rules లో ఎల్లావున్నా సభ్యులందరూ, వారి అభిప్రాయాలనుగూడ తెలుసుకొన్న తరువాత, సమగ్రమైన చర్చ దీనిమీద జరగడానికి వీలువుంటుందనే అభిప్రాయంతో, ఛైర్మన్‌గారి అనుమతి తీసుకొని, వారు చెప్పిన అభ్యంతరాల రిపోర్టును మీముందు పెట్టటం జరిగింది. వారియొక్క అభిప్రాయాలను గూడ సభ్యులు తెలుసుకున్నతరువాత, ఎవరికితోచిన విధంగా, వారు, మాట్లాడవచ్చును.

Sri K. Rajagopala Rao —Point of order, Sir—"రివాజు లేదు" అని అన్నారు. మన rules (92) లో చెప్పబడివుంది.

Rule 92 lays down: "The report, the minutes of the proceedings of the Committee as approved by the person presiding and, if the Bill has been amended, the Bill as amended by the Committee, shall be printed and copies furnished to each member of the Assembly" etc.

దానిప్రకారం, సభ్యులు తెలిపేఅభ్యంతరాలు House ముందు పెట్టవచ్చునని వుంది. కాబట్టి ఇది "రివాజే" అనిచెప్పుతున్నాను.

Mr. Chairman:—Now the dissenting minute is before the House.

Sri K. Krishna Rao.—I want to know whether it is before the House because it has not been authenticated by the Chairman or by the Secretary.

The Hon. Sri T. Viswanatham:—One of the signatories might rise and say that it is their dissenting minute.

Sri T. Nagi Reddi :—The member wants to know whether it is sent by the Assembly staff or by the dissenting members. It is given to the office. They have cyclostyled it and circulated to the members.

Sri C. V. K. Rao:— ఈ కమిటీ చేసినటువంటి తీర్మానాల రిపోర్టుమీద అందరితరఫున Chairman సంతకం చేసిఉండాలి. కనుక ఈ dissenting note కూడా ఈ report లో ఒక భాగముగ గ్రహించినట్లు Chairman సంతకం పెట్టిఉండాలి లేదా Secretary అయినా సంతకంచేసి circulate చేసి ఉండాలి.

Mr. Chairman (Sri R. Lakshminarasimham Dora) —It is placed on the table for the use of the members and is deemed to have been placed there under the authority of the Speaker. That it does not bear the signature of the Secretary or some other officer, that doubt has been cleared. It was handed over by some members for being placed on the table of the House and it is deemed to have been placed on the table under due authority, and members can make full use of it.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao — ఈ dissenting minute నుచూచి, దానికి permission ఇచ్చి ఆ file మీద సంతకంపెట్టాను.

Mr. Chairman (Sri R. Lakshminarasimham Dora) —There is a reference to the minute of dissent in the report of the Select Committee and it has been brought to the notice of the House and the dissenting minute is placed before you.

Sri C. V. K. Rao —The point is, it does not form part and parcel of tne report. It has been severed from the main report and no authentication is here. That is all our complaint.

Mr. Chairman :—I do not think there can be any doubts, when there is a reference in the committee report itself, to the dissenting minute, as to its being part of the Select Committee's Report.

Sri C. V. K. Rao :—Can a member of the Select Committee prepare a report and circulate it to the members here ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—It has been submitted to the committee that I approved it and as a special case I have allowed it to be circulated, though the rules do not provide for its circulation.

Sri V. Sri Krishna — ఏది circulate చేసినా, అది అసెంబ్లీనుంచి circulate అయినట్లు క్రింద సెక్రటరీసంతకం ఉంటుంది కనుక అది authorised copy యేనా అనే సందేహం తప్పితే మరేమిలేదు. లేదా typist mistake అయి ఉండవచ్చు.

The Hon. Sri T. Viswnatham:—ఇది authenticated అని అందరు ఒప్పుకొంటున్నారు. అయితే authentication లేదని ఇంత discussion వచ్చింది దీనిపైసందేహం అనవసరం అనుకొంటాను.

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— ఆ dissenting minute కూడ సభ్యులయెదుట పెట్టాను. అయితే అది వారియొక్క అభిప్రాయమనే మనవి

చేశాను దాన్నిగురించి commentary జరిగింది. అది చదివి వినిపించి, నా అభిప్రాయాన్ని తెలిపాను. ఆ dissenting minute తో నేను మాత్రం అంగీకరించలేక పోయినానని వేరే చెప్పనక్కరలేదు. రామారావుకుమాత్రం అనుమానం ఉంటే తెలియజేస్తున్నాను. అంతకంటె ఎక్కువగా దానిమీద comment చేసి కాలమువృథా చేయదలచలేదు. 21 వ తారీఖున clause by clause చర్చించాము. ఈ clauses అన్నీ జాగ్రత్తగా చూచి, ఏదేది దీనికి లాభకరంగా ఉంటుందని అదంతా జాగ్రత్తగా చూచి విశ్వవిద్యాలయాన్ని నిర్మించడానికి ఏర్పాట్లుచేశాము. అయితే, 21వ తారీఖున కూర్చున్నప్పుడు, మొట్ట మొదటలో ఒక ప్రశ్న వచ్చింది. రెండవ విశ్వవిద్యాలయము అవసరమా లేదా అనే విషయంగురించి ఆర్థికమంత్రిగారు అడిగారు. అడిగితే ఇద్దరు మెంబర్లు అవసరం లేదని అన్నారు. తక్కినవారు చెప్పిన సమాధానాలు ఇందులో ఉన్నాయి. అవసరమనే అభిప్రాయాన్ని హెచ్చుమంది చెప్పినతరువాత, ఇది affiliating గా ఉండవలెనా లేదా అనే విషయం చర్చకు వచ్చింది. ఆ విషయాన్ని వోటుకుపెట్టగా, ఇద్దరు వోటుచేయము అని అన్నారు. మిగిలినవారిలో నలుగురు ఇటు, నలుగురు అటు వోటుచేశారు వోటుచేయని ఇద్దరిలో ఒకరు, అసలు తన అభిప్రాయాన్నే తెలియజెప్పనని అన్నారు. ఇంకొకరు తమ అభిప్రాయాన్ని ముందు stages లో చెప్పుతామన్నారు. ఆవిధంగా తమ అభిప్రాయాన్ని reserve చేసుకోవడంలో తప్పులేదు. తక్కినవారిలో నలుగురు Affiliating and Residential University ఉండాలని,ఇంకొనలుగురు దానికి వ్యతిరేకంగా,Residential University మాత్రమే ఉండాలని తమ అభిప్రాయాన్ని తెలియపరచారు. నేను మొదట నుంచి కూడ Affiliating and Residential రెండు ఉండాలనే అభిప్రాయముతో ఉన్నాను గనుక ఆవిధంగానే నావోటు cast చేశాను. ఆ తరువాత clause by clauseగా వెళ్లాము. ఇది ఏ విధముగా జరగాలి, ఏ విధంగా ఉండాలి అనే విషయాలు ఈ list లో ఉన్నాయి. Clause by clause తీసుకొనేటప్పుడు అదంతా విపులంగా చెప్పితే బాగుంటుంది. ఇప్పుడు మీ కాలము వృథాచేయదలచుకోలేదు. అయినా ముఖ్యమైనటువంటి విషయాలు కొద్దిగా చెప్పితే, discussion సులువుగా ఉంటుందనే అభిప్రాయంతో చెప్పుతున్నాను.

Sri C. V. K. Rao :— ఆవోటుచేయనివారిద్దరు ఎవరో చెప్పుతారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— వారు, ఇప్పుడు అధ్యక్షస్థానమును అలంకరించుకొన్నటువంటి లక్ష్మీనరసింహందొరగారు, మరొకరు పుండరీకాక్షాచార్యులుగారు.

తరువాత, clause by clause గా వెళ్లాము. అందులో ఉపాధ్యక్ష ఎన్నిక విషయంగురించి తర్జనభర్జన జరిగింది. అది clause 12(b)(1) కు సంబంధించినది. దీనిలో, ఉపాధ్యక్ష ఎన్నికలు ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని పద్ధతి ప్రకారం చేయడమా లేక రాధాకృష్ణ కమిటీవారు సూచించిన ప్రకారం ముగ్గురి panel పంపించి, Syndicate ఆ panel

నుంచి ఎన్నుకోవడమా అనేవిషయంగురించి కొంత చర్చ అయింది. తరువాత, ఆరుగురు ఎన్నుకోవడం మంచిదని, నలుగురు ఇది వల్లకాదని అన్నారు. నాకు వోటులేదుగనుక వోటు చేయలేదు. ఈ విషయంలో democratic పద్ధతిగా, ఉపాధ్యక్షుని ఎన్నుకోవడమా, లేక ఈవిద్యాసంస్థలలో కూడ ఇటువంటి ఎన్నికలతో, రాజకీయకక్షలు, పార్టీలు తెచ్చిపెట్టడం మంచిదిగాదుగనుక ముగ్గురిపేర్లు Syndicate కు పంపిస్తేనే బాగుంటుందా అని చర్చ జరిగింది. రాధాక్రిష్ణకమిటీలో, రాధాక్రిష్ణగారు ఈవిశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా ఉన్నవారు, ఆపదవికి ఎన్నికలో గెలచినటువంటివారు ఈ విధంగా అభిప్రాయమిస్తున్నారంటే, వారు అనుభవముతోనే ఇస్తున్నారని అనుకొంటున్నాను.

తరువాత యీవిధంగా మన నాయకులలో ఒకరిని గెలిపించడము అనేది, సిండికేటులోనివారు పేరు యివ్వడము అనేది అంతాకూడా ఒకటే. నేనుకూడా యీ ఎన్నికలలో పాల్గొన్నవాడినే. కనుక నాస్వానుభవముతో నేను ఎన్నికఅంటే యెంత అసా కర్యమో తెలుసుకొని మనవిచేస్తున్నాను. సిండికేటులోవున్న సభ్యులలో ఒక పేరు సూచిస్తే సాధారణంగా సెనెటు approval వుంటుంది అనుకోటానికి సావకాశమువుంటుంది. సిండికేటు ఒక అభిప్రాయము వెలిబుచ్చినప్పుడు అది approve కావటానికి అవకాశము వుంటుంది. ఒకపేరును చాన్సలరు తీసుకోవడమో, లేక సిండికేటులో election చేసుకోవడమో అనే విషయమువుంటుంది. అప్పుడు కక్షలు పెరగడానికి అవకాశం కలుగుతుంది. ఈ విద్యాసంస్థలలో రాజకీయంగా కక్షలు పెరగటము మంచిదికాదని ఒక అభిప్రాయము ప్రజలలోవున్నది. ఈ సంస్థలను యీ కక్షలవల్ల బలహీనము చేయకూడదు అని నా అభిప్రాయము. ఈ ఎన్నిక ఎంతవరకు యీ విద్యాసంస్థలలో వుపయోగించగలదో, దానివల్ల వచ్చే విషమపరిణామాలు ఏమిటో మీరు అందరు యోచనచేయవలసిన అవసరంవుంది. సిండికేటు ముగ్గురు విద్యావేత్తల పేర్లను పంపుతుంది. ఈ విద్యావేత్తలలో ఎవరినో ఒకరిని అందరికన్న నిపుణుడుగావుండే వారిని సెలెక్టుచేయడము మంచిది. మద్రాసు విశ్వవిద్యాలయములోకూడా ఈవిధంగానే పేర్లను పంపుతారు. అందులో ఒకరిని చాన్సలరు సెలెక్టు చేస్తారు. అన్నామలై యూనివర్సిటీలోకూడా ప్రో-చాన్సలరు ఇద్దరిపేర్లను పంపిస్తారు. అందులో ఒకరిని చాన్సలరు select చేస్తారు. ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో మనము వున్నప్పుడు యీ విశ్వవిద్యాలయాలలో యీవిధంగా జరిగింది. అయితే ఎన్నిక అనేది ఏవిశ్వవిద్యాలయములోనైనా జరిగిందా అంటే, మనదేశములో ఎక్కడనూ జరగలేదు. ఈ ఎన్నికవల్ల యిబ్బందులు అనేకము ఉంటవి. మనము యిప్పుడు democratic principle మీద నడవాలని అంటున్నప్పటికినీ, విశ్వవిద్యాలయాలకు సంబంధించినంతవరకు, విశ్వవిద్యాలయాలు కట్టుదిట్టముగా నడపాలంటే, ఎన్నిక అనేది పనికిరాదు. ఈ ఎన్నికమంచిది ఔనా, కాదా అనేవిషయము చాలాలోతుగా ఆలోచించి నిర్ణయించవలసి యున్నది.

Sri N. Sivarami Reddi :—Point of information, Sir. దేశములో ఉన్న principle ను మీరు అంగీకరిస్తారా? లేదా? రెండవది Vice-Chancellor ను

ఎన్నుకోవటము అనే principle కు వ్యతిరేకంగా వోటుచేసిన నలుగురు ఎవరో చెబుతారా ? బిల్లులోవున్న principle తో మీరు ఎందుకు ఏకీభవించలేదు ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao — బిల్లులోవున్న క్లాజులకు నాఉద్దేశ్యముగాని, నాయొక్క అనుకూలము ప్రతికూలముసు సూచించే ఓటునుయిచ్చే అవకాశము నాకు లేకుండాపోయింది. నాప్రత్యేక అభిప్రాయము మీకుకావాలంటే, నాఅనుభవములోనివిషయము చెబుతున్నాను. ఈ విద్యాసంస్థలవిషయములో election లేకుండా వుంటేనే మంచిది. కారణమేమిటంటే క్రొత్తగా ఏర్పరచుకునే విద్యాసంస్థలలో యీ Vice-Chancellor వుద్యోగానికి election అనేది ప్రవేశపెట్టితే, ఆసంస్థలు బలీయముగా పనిచేయవు. దీనివల్ల చాలామటుకు సంస్థ దెబ్బతినటము సంభవిస్తుంది. విశ్వవిద్యాలయమనేది ప్రజలందరిసహకారము, సుహృద్భావముతో పనిచేయవలసివుంటుంది. Election ప్రవేశపెట్టితే, ప్రజలలో కక్షలుపెరగడము సంభవిస్తుంది. సంస్థ ఆర్థికంగా దెబ్బతింటుంది. అందువల్ల అటువంటి ప్రసక్తి యీసంస్థలలో ప్రవేశమునకు చోటుయివ్వకూడదు అని నాఅభిప్రాయము. ఈవిషయము సభ్యులందరు ప్రత్యేకంగా చాలాదీర్ఘంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. సభవారు యీవిషయములో ఏ నిర్ణయానికివస్తే ఆవిధంగా చేయటానికి నాకేమి అభ్యంతరము లేదు.

కొందరుసభ్యులు యీక్లాజువిషయములో వ్యతిరేకించిన నలుగురిపేర్లు చెప్పమని అంటున్నారు. కాని వారిపేర్లు యిప్పుడు నావద్దలేవు. నాకుకూడ జ్ఞాపకములేదు. దయచేసి ఆపేర్లకొరకు నన్ను press చేయవద్దండి. నేను యిప్పుడు ఆపేర్లనుచెప్పడము మంచిది కాదు. ఈవిషయములో మాత్రము నన్నువదలిపెట్టాలని మనవిచేస్తున్నాను.

Sri M. Venkatasubba Reddi —Point of information, Sir, ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీలో విపద్ధతిమీద జరుగుతున్నదండి ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao .— సుబ్బారెడ్డిగారు సాధారణంగా జాగ్రత్తగా నేను చెప్పే విషయాలు వింటున్నారనే అనుకుంటున్నాను. యీ ఎన్నికపద్ధతి యింకొక యూనివర్సిటీలో ఎక్కడైనా వున్నదా అంటే, ఎక్కడ లేదనే నేను చెప్పగలను. దానిలోవున్న నష్టాలుకూడా నేను మనవిచేశాను. అంతకన్న దాన్ని గురించి చెప్పడము అనవసరమని అంటున్నాను.

ఆంధ్రవిశ్వవిద్యాలయములో నష్టమురావటానికి అవకాశములేదు. దానికి కారణము ఏమిటంటే ఇదివరకు యీ ఆంధ్ర యూనివర్సిటీకి వైస్-చాన్సలరు పదవిని అలంకరించిన వారి పేర్లను గురించి ఆలోచిస్తే, అలాగా అనుకోటానికి అవకాశము వుండదు. ఇంతవరకు అట్టివారు ముగ్గురు వున్నారు. (1) సి. ఆర్. రెడ్డిగారు, (2) రాధాకృష్ణన్ గారు, (3) V S. క్రిష్ణగారు. క్రిష్ణగారు మొదటనుంచి యిక్కడ పుట్టిపెరిగినవారే విజ్ఞానవంతులలో అమునసగూడ ఒకరని చెప్పబడుతున్నారు. సి. ఆర్. రెడ్డిగారి హయాములో ఒక

పర్యాయము యీ Vice - Chancellor పదవికి ఎన్నికలు జరిగినప్పుడు వారు ఏవిధంగా యిబ్బందిపడ్డారో, విద్యాలయాన్ని ఏవిధంగా కష్టాలకు గురిఅవుతూ నడుపుకొనివచ్చారో చెప్పనలవికాదు. రెడ్డిగారి అనుభవము యీ ఎన్నికతరువాత, ఏవిధంగా వున్నదిన్నీ నాకు బాగా తెలుసు. ఒకసారి ఎన్నిక అయినతరువాత - యిది ప్రైవేటు information ; మీకు ప్రైవేటుగా చెబుతున్నాననుకోండి. - వారు ఎంతబాధ పడ్డారో మీకు ఎవ్వరికి తెలియక పోవచ్చు. తరువాత యీఎన్నిక పద్ధతిని మార్పించటానికి ఎంతప్రయత్నము చేశారో నాకు తెలుసు. తరువాత రాధాకృష్ణన్‌గారు ఛేర్మన్‌గా ఒక కమిటీ ఏర్పడినప్పుడు యీ ఎన్నికపద్ధతి సరియైనదికాదని వారుకూడా సిఫార్సుచేసినందువల్ల, యిప్పుడు యీ ఎన్నిక అనేది లేకుండా పోయింది. ఈ విషయములో సూక్ష్మబుద్ధిగలవారిని దూరము ఆలోచించమని విజ్ఞప్తిచేస్తున్నాను.

తరువాత సెలెక్టుకమిటీలో చర్చించినవి ఎక్కువ లేవు. బిల్లులోని క్లాజులు అన్నీ క్లాజు తరువాత క్లాజుతీసుకొని సెనేటు, సిండికేటు, వాటియొక్క అధికారులు, చాన్సలరు ఎన్నిక, వీటిపై తర్జనభర్జనలుజరిపి సెలెక్టుకమిటీవారి అభిప్రాయాలతో ఒకరిపోర్టు తయారుచేయబడ్డది. అసలు వీటినన్నింటినీ మీరు సమగ్రంగా పరిశీలించాలి. ఈ విశ్వ విద్యాలయము క్రొత్తగా ఏర్పడబోతున్నది. ఆంధ్రదేశములో రెండు విశ్వవిద్యాలయాలు వుండడంవల్ల ఆంధ్రవిద్యార్థులకు ఏవిధంగా వుపయోగంఉంటుందో, అన్నివిషయాలు ఆలోచించి మీరు ఒకనిర్ణయానికి ఎంతత్వరలో వస్తే, అంత మంచిదని నా అభిప్రాయము. ఆంధ్రవిద్యార్థులు వారి విద్య నభివృద్ధిచేసుకోటానికి వీలుచేసినవాళ్ల మవుతాము. కాబట్టి సెలెక్టుకమిటీవారు చేసిన సూచనలను పరిశీలించి ఆమోదించాలని కోరుతున్నాను. ఈ బిల్లులోని అంశములను సమగ్రంగా పరిశీలించి, మీ అభిప్రాయాలను వెలిబుచ్చి, దీనిలో వున్న సాధకబాధకాలను, కష్టనష్టాలను పరిశీలించి ఒకనిర్ణయానికి వచ్చి దీన్ని ప్యాసుచేయాలని అంటున్నాను. అధ్యక్షులవారు నాకు మాట్లాడటానికి యీ అవకాశము యిచ్చినందుకు వారికి నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

Mr. Chairman :—The motion is :—

"That the Sri Venkateswara University Bill, 1954, (L. A. Bill No. 11 of 1955), as amended by the Select Committee be taken into consideration."

Sri T. Nagi Reddi :—అధ్యక్షా యీ bill ను చాలా జాగ్రత్తగానూ, చాలా లోతుగాను కూడా పరీక్షచేసిన తరువాతనే, మేము, Select Committee లో వున్నటువంటి మిత్రులము నలుగురమూ, ప్రధానమైనటువంటి సమస్యమీద dissenting note పెట్టవలసిన అగత్యము యేర్పడినదని నేను ముందుగానే చెప్పాలి. మంత్రిగారు దీనిని విపులంగా చదివారు. Select Committee లో మేము అడిగిన ప్రశ్నలు, ఆ ప్రశ్నలకు ఆంధ్రా యూనివర్సిటీ Vice-Chancellor గారు యిచ్చిన సమాధానాలు,

ఆ సమాధానాలకు నా dissenting note తో బాటు ప్రధానకారణాలు అన్నీ చెప్పి, యేయే కారణాలవల్ల అయితే వారు Affiliating University వుండాలని ప్రధానంగా కోరుతున్నారో, ఆ కారణాలమూలంగా Affiliating University అవసరము లేదని తెలుస్తున్నది. నేను అడిగిన ప్రశ్నల భావమునుకూడా యిక్కడ క్రొత్తగా విపులీకరించి చెప్పటం అవసరము. కాని ఒక విషయం జాగ్రత్తగా ఆలోచించిన మీదట, ఆవిషయమును యిపుడు యెందుకు పెట్టాలి? తిరుపతి విశ్వవిద్యాలయము వుండాలనే అభిప్రాయము, 1925 వ సంవత్సరంలో Justice Sadasiva Ayyar Garu యిచ్చిన scheme, ఆనాటినుంచీ వున్నదని మంత్రిగారు చెబుతూనే, ఆ scheme ఆ నాటినుంచి వున్నది కాబట్టి, దానిని మనం త్వరగా యీ సభలో పెట్టి, ఆమోదించి, ఆచరణలో పెట్టటం అవసరమనే భావము, యీనిర్ణయమును త్వరలోనే ఆచరణలో పెట్టాలనే ఆతురతను వీరు వెలిబుచ్చు తున్నారు. 1954 వ సంవత్సరం జూన్—జూలైలోనే మేము యీ scheme ను అమలు పర్చడానికి ఆతురతపడుతున్నామని మంత్రిగారు చెప్పారు. వీరు 1954 వ సంవత్సరంజూన్ జూలైలోనే యీ స్కీమును అమలుపర్చాలనే ఆతురత ,యెందుకు చూపుతున్నారో నేను అర్థముచేసుకోనగలను. ఇందుకు ప్రధానకారణం యేమిటంటే, యీమంత్రివర్గము రేపు వుంటుందో,వుండదో అనే సందేహంతో, యింతత్వరలో యీతిరుపతి విశ్వవిద్యాలయ స్థాపనకు మేముపనిచేశామని elections లో ప్రజలతో చెప్పుకొనుటకు వుపయోగపడుతుందని. ఆ ఆతురతతో వెంటనే యీబిల్లును ఆమోదించనవసరం లేదని, యీబిల్లు విషయంలో అంత ఆ దుర్దాపడవలసిన అవసరం లేదని మేము అనుకొంటున్నాము. మనకు ఒకచరిత్ర అంటూవుంది. మనకు యిష్టంవున్నా, లేకపోయినా, గతచరిత్రను పరిశీలించటం మంచిది. మనం వాస్తవిక పరిస్థితులను వదలిపెట్టి, మాకూదానికి సంబంధము లేదనిచెప్పటం హాస్యాస్పదము. 'నేను రాజకీయాలు మాట్లాడటం లేదు' అని చెప్పటంలో వారికి రాజకీయాలతో సంబంధము లేదా? కాబట్టి, దీనిని రాజకీయాలతో ముడిపెట్టవద్దనే అభిప్రాయము వెలిబుచ్చటం న్యాయమే. అయితే, గత ఆంధ్రదేశచరిత్ర చూస్తే, రాజకీయాలు విశ్వవిద్యాలయ చరిత్రకు ఒక కారణమని తెలుస్తున్నది. అందుచేతనే, కట్టమంచి రామలింగారెడ్డి కమిటీవారు ఒక ప్రధానవిషయమును చెప్పారు. 'Natural unity of Andhra'ను మనం maintain చేయడానికిగాను, తప్పకుండా రాయలసీమ కళాశాలలను ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేర్చడం అత్యంత అవసరమని, భావ్యమని, ఆనాడు వారుచెప్పటం జరిగింది. ఈవిషయాన్ని నేను నేనుచెప్పవలసివచ్చింది. మనం ఆంధ్రులము కామా? రాయలసీమవారు ఆంధ్రులు కారా? పారిపోయారా? అందుకనే యిదంతా నేనుచెప్పాను. దురదృష్టవశాత్తు, ఆంధ్రదేశానికి ఒక వైరుద్ధ్యము కలిగించి, ప్రాంతీయ విద్వేషాలను, ప్రాంతీయ దురభిమానాలను, రెచ్చగొడుతున్నారు. మనం ఆ వైరుద్ధ్యాన్ని పూడ్చివేయటం, మన ప్రధానకర్తవ్యము. మనం యీ భావంతోనే మన విద్యార్థులకు చక్కదిద్దుకోవాలి; మనవిద్యార్థి యువకులకు ఆంధ్రదేశ సంస్కృతి ఐక్యత, విజ్ఞానము అభివృద్ధి చేయాలనే నిర్ణయము ప్రస్తుతము ఆంధ్రదేశము

[Sri T. Nagi Reddi] [26th May 1954

యొక్క కర్తవ్యము. అందులోనూ అది ఆంధ్రనాయకులయొక్క ప్రధానకర్తవ్యం. ఆంధ్రదేశముయొక్క ఐక్యతను సాధించుటకు ప్రయత్నించాలి. దీన్ని సాధించకపోబట్టే, ఆనాడు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వాల్తేరులోపెట్టి, ఆంధ్రదేశవిచ్ఛిత్తికి కారణమైనది. ఆకారణమునే మరొకసారి వుపయోగించి, ఒక ప్రాంతానికి ఒక విశ్వవిద్యాలయము మరొక ప్రాంతానికి మరొక విశ్వవిద్యాలయము పెట్టి, యీ రెండు విశ్వవిద్యాలయాలమధ్య ద్వేషభావాలను పెంపొందింపచేసి, ఆంధ్రదేశాన్ని భయోత్పాతంలో ముంచివేస్తున్నారు. ఈ ఆరునెలల కాలంలో ఆంధ్రదేశచరిత్రలో జరిగిన కొన్ని పరిస్థితులదృష్ట్యా భయోత్పాతం అనివార్యంగా యేర్పడుతోందనేభయం నాకేకాదు, ఆంధ్రదేశ పౌరులకు, యువకులకు, విద్యార్థులకుకూడ కల్గుచున్నదనేవిషయం తప్పక గుర్తించి, యీ నాడు ప్రధానంగా యీ తిరుపతి విశ్వవిద్యాలయమును అనుబంధ విశ్వవిద్యాలయంగాచేయటం ఆంధ్రదేశాభివృద్ధికే నష్టమని, ఆంధ్రవిద్యార్థులకే నష్టమని, ఆంధ్రజాతి అభివృద్ధికే నష్టమని మేము చెపుతున్నాము. మనం విజ్ఞానము, విశిష్టతకల్గి, ఆభావంతోనేచూడాలి. కనుక, ప్రతి ఒక్కరు హృదయముమీద చెయ్యిపెట్టుకొని, ఒకసారి వెనుకకుతిరిగి, మనచరిత్రనంతను ఒకసారి పరిశీలించి, యీ రాయలసీమ కళాశాలలను యెందుకు మనం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యిన్ని సంవత్సరాలుగా చేర్చకుండా ఆటంకంపెడుతూవచ్చామనే పరిస్థితి యీనాడూ వచ్చింది కనుక, దానిని అతి జాగ్రతగా ఆలోచించవలసినదని కోరుతున్నాను. ఈరెండు మూడు సంవత్సరాలకాలంలో మేము Assembly సభ్యులమైనతరువాత, యీ విషయాన్ని Assembly లో యెన్నిపర్యాయములు ప్రశ్నించామో యిక్కడ మన మిత్రులందరికి తెలుసు. రాయలసీమలోని కళాశాలలను ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు అనుబంధంచేయాలని మేము అనుసరిస్తూన్నవిధానము మిత్రులందరికీ తెలుసు. అందులో డా॥ మల్లవరపు వెంకటక్రిష్ణారావుగారు మంత్రిగా వున్నప్పుడు నాతోస్వయంగా చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సవరణబిల్లు తయారుచేసి, Assembly ముందర పెట్టడానికి సిద్ధంచేశాము. దానిని Assembly లో పెట్టడమే తరువాయి, కాని ఆటంకాలు యేమివున్నవి? ఆ ఆటంకాలు ఎవరుచేశారన్న రోజులువున్నవి. అవి యిప్పుడు నేను చెప్పవలసిన అవసరంలేదు. కాబట్టి మన మధ్యవున్న మనస్పర్థలను విడిచిపెట్టి మన ఆంధ్రదేశంమధ్య మనఆంధ్ర ప్రజలమధ్య చిక్కులు తీసివేయాలనే వుద్దేశ్యంతో ముఖ్యంగా చేశాము. సద్హృదయంతో, మంచి దృకృధంతో దీనిని పరిశీలించకపోతే, మనము తీసుకొనబోయే నిర్ణయము మనంయెంతో సద్హృదయంతో చెప్పటంలో వుండదు అని తెలుసుకోవాలి. అందుకే రాధా కృష్ణన్ కమిటీవారు ఆంధ్రదేశ పరిస్థితులను ఆలోచించే యీ విధంగాచెప్పారు. Prohibition విషయంలో ఆంధ్రదేశపరిస్థితులు కన్నుకట్టి నట్లుఅగపడుతున్నది. దీనినే నేను నా dissenting note లో పెట్టాను. ప్రాంతీయ దురభిమానాన్ని అవకాశంగా తీసుకొని, కొందరివ్యక్తుల అభిప్రాయానికి లొంగి తొందరపడి విశ్వవిద్యాలయాలను నెలకొల్పడం ప్రమాదకరమని ఆయన యెందుకు సూచించ

వలసివచ్చింది? అదిప్రమాదము అని యెందుకు హెచ్చరిక చేశారు? ఇటువంటివి జరుగుతున్నాయని తమకళ్లార చూచారు కాబట్టి వారు చెప్పినదానిని మనం ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయకపోబట్టేదాని చెడుగును మన విద్యాశాఖా మంత్రిగారు యెందుకు మరచిపోయారోనాకు తెలియదు. మన చరిత్రను మరచిపోడానికి, అది మరపురానిది. ఇంకా, దానికి మేము హెచ్చుచేశాము కాబట్టి, యీయెక్కువచేసి, మనయెదురుగా వున్న యీసమయంలో దీనిని మంత్రివర్గం తమ దృష్టికి తీసుకోకపోవడం ఆంధ్రజాతికి నష్టం. అదే ప్రధాన కారణంగా, మేము యీ విశ్వవిద్యాలయాన్ని అనుబంధ విశ్వవిద్యాలయంగా కాక, గురుకుల విశ్వవిద్యాలయంగా వుండాలని చెప్పాము. దీనికి academic గా కూడా కొన్ని కారణాలను చెప్పాము. ఎందుకు యింతగా చెప్పామంటారు? మేము రాజకీయవాదులము అని అంటున్నారు. రాజకీయాలకు సంబంధములేని Professors, Vice-Chancellor ఏమి కారణాలను చెప్పారు?

అందుకనే Vice-Chancellor గారిని కొన్ని ప్రశ్నలు వేసి జవాబులు తీసుకున్నదికూడా. ఆ జవాబులన్నా ఇంకో అనుబంధ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు వీలుంటుందా కాదా అనే తీసుకున్నాం. మన మంత్రిగారుకూడా మాట్లాడుతూ దానికి మూడు కారణాలున్నాయని చెప్పారు. ఒకటి, initial cost. రెండవది, proper atmosphere, మూడవది, sufficient grants. అనుబంధ విశ్వవిద్యాలయం ద్వారా ఈ income ఏమైనా వస్తుందా? రాదనేది ఇందులోనే ఉంది. అది Vice-Chancellor గారిని అడిగిన ప్రశ్నలకు వారిచ్చిన జవాబులోనూ ఉంది. Was not the Andhra University getting only a small income from examinations etc., fees from the Affiliated Colleges till 1941? నేనడిగిన ప్రశ్న 1941 వరకు affiliating Colleges వల్ల మీకు వచ్చిన income చాలా తక్కువకాదా? అయితే Would it not be risky for the proposed University to bank on examination fees for its maintenance? ఇలాగే శ్రీ రంగధామరావు గారి రిపోర్టులో ఉంది.

Mr. Rangadhama Rao's Report says:—"In estimating the recurring expenditure we have not taken into account the examination charges. At present the Madras University gets an examination fee-income of Rs. 1,12,000 from the Colleges in the Rayalaseema area and the Andhra University gets Rs. 89,000 from the Colleges in Nellore district. Even if we include both these items of income the examination charges in the beginning are likely to be at least equal to it. We have, therefore, not taken the income and the expenditure on the examinations into account.

[Sri T. Nagi Reddi] [26th May 1954

కాబట్టి, ముందు ఎప్పుడో క్రొత్తకాలేజెస్ వచ్చి, అవి అభివృద్ధిఅయి విద్యార్థులు ఎక్కువ అయినప్పుడు ఖర్చుపోను, జమ ఎక్కువగా ఉన్నప్పుడు మనం affiliating ద్వారా లాభాలు పొందవచ్చని అనుకొని ఉండవచ్చు అదికూడా అడిగాం, ఎంతలాభం ఉంటుందని. ఆంధ్రయూనివర్సిటీకి వస్తున్నలాభం లక్షరూపాయలకు మించలేదనిచెప్పారు. ఆంధ్రయూనివర్సిటీకి 1941 కి పూర్వం examination fees ద్వారా వస్తున్న ఆదాయం దాదాపు 50 వేలవరకు ఉంటుందనిచెప్పారు. అదైనా రాయలసీమ కాలేజీలు విడిపోయినతరవాత ఆంధ్రయూనివర్సిటీకి 1942 కు ముందు ఉండేది. అంటే దీనిప్రకారం ఇప్పుడు సున్న. కాబట్టి మనం క్రొత్తగా ఈ అఫిలియేటింగ్ యూనివర్సిటీని పెట్టడంద్వారా లాభం ఉంటుందని అనుకోడం చాలా పొరపాటు. It is only in the fifth year that we are counting on a balance of Rs 2 lakhs in the examination account రెండులక్షల రూపాయలు examination accounts కు రాబడి ఎలావస్తుందని అనుకుంటున్నారో నాకు తెలియకుండాఉంది. ఇప్పుడున్న కాలేజీలకంటె ఇంకా కాలేజీలసంఖ్య ఎక్కువయి, విద్యార్థులు ఎక్కువయితే అంత ఆదాయం వస్తుందని అంచనా వేసుకున్నారేమో నాకు తెలియదు. డబ్బు ప్రధానంగా చేసుకుని ఈవిధంగా దాన్ని స్థాపించడం మంచిదికాదని నిరూపించబడింది. ఏయూనివర్సిటీకి అయినా ఒక ఫౌండేషన్ అనేది ఉండాలికదా? ఇప్పుడు ఆంధ్రయూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ఉన్నాయి. ఈ ఫౌండేషన్ స్టేజిలోనే తిరుపతి విశ్వవిద్యాలయంలోకూడా అఫిలియేటింగ్ కాలేజీ కావాలనిచెప్పితే దాన్ని గురించి నేను మొన్న డాక్టర్ కృష్ణగారిని అడిగాను. అప్పుడు ఆయన చెప్పింది ఏమంటే, బేసిక్ కోర్సుల్లో కొంత విభేదం ఉన్నప్పటికి Basic courses are all common కాని, the difference is while the Andhra University gives a bias to part III groups of subjects, the Madras University gives a bias for parts I and II Groups of subjects As the Andhra and the Venkateswara Universities would be in the same State, it is easy to arrange that the students in either of the two Universities are in no way handicapped. It is our idea to establish co-operation in the academic level like having common eligibility Rules and Moderation Board etc. ఒక్కొక్క యూనివర్సిటీకి ప్రధానమైన బేసిక్ కోర్సులు ఉంటాయి. అటువంటి కోర్సుల్లో ఆ యూనివర్సిటీలో ఉన్న intermediate class ల్లోనుంచి, B. A. లో నుంచి వచ్చే విద్యార్థులు పైకోర్సుల్లో త్వరితంగా చేరడానికి వీలుంటుందని చెప్పారు. ఇందులో ఇంకోవిషయం చెప్పారు. ఇక్కడ కొన్ని కోర్సులు మనం పెట్టడం లేదు. ఎందుచేతంటే మన విద్యార్థులు అక్కడికి పోవచ్చునని చెప్పారు. "In the list which we are giving below it will be noticed that we have

made no provision for Geography, Politics, Statistics and Commerce The last three subjects are adequately provided for in the Andhra University and it is expected that students from this area would have a fair chance of getting the benefit of these courses at Waltair" కాబట్టి బేసిక్ కోర్సులకుగాను affiliating colleges అవసరం లేదని మేము ఎందుకు అనవలసి వస్తుందంటే ఇక్కడ పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు ఎప్పుడైతే ఒక కో-ఆర్డినేటింగ్ బాడీని నియమించుకొన్నామో, అక్కడ ఉన్న ఏ సంస్కృతమో, ఏ ఫిలాసఫియో తీసుకుంటాం. ఇక్కడ B A లో వివిధమైన కొర్సు పెడితే ఈ కో ఆర్డినేషన్ ద్వారా తిరుపతిలో ఉన్న పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల్లో వీళ్లు వెళ్లి పాల్గొనడానికి వీలుంటుందా అనేది ఆలోచించాలి. అందుచేత మా డిసెంటింగ్ నోట్‌లో కూడా దానియొక్క కారణం ఉదహరించాం. బేసిక్ కోర్సులు అనేవి అన్నియూనివర్సిటీల్లోను దాదాపు ఒకటిగానే ఉంటాయి. కొద్ది కొద్దిగా మార్పులు ఉంటే ఆ మార్పులను మనం సరిదిద్దుకోడం కష్టం కాదనే వారి అభిప్రాయాన్ని తీసుకొన్న కారణంచేత అఫిలియేటింగ్ యూనివర్సిటీ ఉండాలని చెప్పడం భావ్యం కాదని మేము చెపుతున్నాం. ఇంకో కారణం చెప్పారు, sufficient grants ఏ యూనివర్సిటీకైనా ఉండాలి కదా అని. ఏ యూనివర్శిటీకి అయినా ఇస్తారు. అందులోను ఆంధ్రదేశానికి రెండు విభిన్నమైన కోర్సులు గలవి, అందులో ఉన్నది ఇందులో లేకుండా ఇందులో ఉన్నది అందులో లేకుండా చేసి, రెండు అఫిలియేటింగ్ యూనివర్సిటీలను పెట్టి, వాటికి sufficient grants కావాలని చెప్పి, దాన్ని అఫిలియేటింగ్ చేయించుకోడం భావ్యంకాదు గ్రాంట్లనేవి రెండు రకాల యూనివర్సిటీలకు సమానంగానే ఉండాలి. గ్రాంట్లవిషయంలో రెసిడెన్‌షియల్ యూనివర్శిటీకి, అఫిలియేటింగ్ యూనివర్సిటీకి difference చూపింపవలసిన అవసరం లేదు.

మనంతిరుపతి శ్రీవెంకటేశ్వర యూనివ్సరిటీనికూడా Affiliating University గా చేసినట్లయితేఅందులో చేరి sufficient colleges ఉండవని అనుకోవడం మంచిదికాదు. ఆక్షేపణీయంగా కూడా ఉంటుంది. తిరుపతిలో Affiliating University కనుకపెట్టినట్లయితే మన ఆంధ్రరాష్ట్రంలోని కాలేజీలు ఎక్కువ అభివృద్ధిలోకిరావు. రెండు Affiliating Universities ఒకరాష్ట్రంలో ఉండకూడదు. రెండు Affiliating University లు ఉన్న రాష్ట్రములు లేవా, అని అడగవచ్చు. ఒక Bombay లో Affiliating University లు మూడు తప్పించి ఇతరచోట్ల లేవు. వాని గురించి నేను University Commission Report లో చూశాను. ఆ మూడు ఏమేమిటంటే మహారాష్ట్రప్రాంతమున కొక Affiliating University, కన్నడప్రాంతమున కొక Affiliating University, గుజరాతీప్రాంతమున కొక Affiliating University ఉన్నాయి. బొంబాయి Universities Cosmopolitan Universities గా

[Sri T. Nagi Reddi] [26th May 1954

చెందుతున్నాయి అని University Commission Report లో ఉన్నది. అక్కడ వేరువేరు భాషలు మూడుభాష లున్నాయి కనుక మూడు వేర్వేరు affiliating University లు ఉన్నాయి. అది cosmopolitan University గా పెరుగుతోందని University Commission Report లో ప్రత్యేకంగా ఉంది. మన రాష్ట్రంలోమాత్రం ఆవిధంగా కాక ఒకే ప్రాంతమునకు, ఒకే భాషగల ప్రాంతంలో Affiliating University లు రెండు ఉండడంవల్ల వాటిమధ్య teaching లోను, అన్నివిషయాలలోను భేదాభిప్రాయములు వచ్చి, రెండు యూనివర్సిటీలు పెంపొందవు, ఇపుడు ఆంధ్రయూనివర్సిటికి ఉన్న standard పేరుప్రతిష్ఠలుకూడా పోయి, రాష్ట్రంలో అసలు సరైన చదువు అనేది వుండకుండా పోతుంది. బొంబాయిలో 3 యూనివర్సిటీలు వేరువేరు కనుక అచ్చట ఆ యూనివర్సిటీలు cosmopolitan గా పెరుగుతున్నాయి. కాబట్టి ఇది మనం జాగ్రత్తగా పరిశీలించి చూస్తే తెలుస్తుంది. Residential University లు మాత్రం ఒక రాష్ట్రంలో 2, 3 ఉంటున్నాయి. U P లో ఉన్నవిఅన్నీ Residential University లే ఇపుడు తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీని Residential చేసినట్లయితే బాగుంటుంది. అటు అదీ అభివృద్ధి చెందుతుంది. ఇటు ఆంధ్రయూనివర్సిటీ యింకా అభివృద్ధి అయ్యేందుకు అవకాశం ఉంటుంది. ఆంధ్రయూనివర్సిటీని ఇంతవరకు ఈ standard కు తీసుకురావడానికి చాలా మంది ఎంతో కృషిచేశారు. ఇపుడు కనుక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని Affiliating University గా చేస్తె ఇపుడు ఆంధ్రయూనివర్సిటీకి ఉన్న standard పోతుంది. అందువల్ల దానిని Residential University గా చేయవలసి ఉంది. ఇపుడు బొంబాయిలో మహారాష్ట్ర, కన్నడ, గుజరాతి యూనివర్సిటీలు affiliating గా ఉన్నాయంటే, అవి వేరువేరుగా వేటికవే పెంపొందుతున్నాయి. వాటిఅన్నింటికి భారత దేశంలో ఒక standard అంటూ ఏర్పడింది. మిగతచోట్లనున్న Residential University లకు కూడా భారతదేశంలో ఒక standard ఉంది. ఈవిధంగానే మన ఆంధ్రా యూనివరిటీకి కూడా మనవారంతా పూర్వంనుంచి కష్టపడి, కృషిచేసి ఒక standard కు తెచ్చారు. ఇవిరెండూ ఒకేప్రాంతంలో ఒకే భాషకు సంబంధించినవి కనుక, ఒకేరాష్ట్రంలో ఇవిరెండూ ఉండడంవల్ల ఈ రెండింటికీ ఒక పోటీ అనేది ఏర్పడుతుంది. అసలు ఈ రెంటిలో చెప్పేవిద్యాబోధనకూడా standard కల్గిఉండదు. యూనివర్సిటీకమిషన్ యిచ్చిన report లో ఏమనిఉన్నదంటే, ఒకచోట 2 గాని 3 గాని Affiliating University లు ఉన్నట్లయితే వాటిమధ్య clash వస్తుందనీ, వాటిమధ్య పోటీభావం ఏర్పడి, అవి ఒక standard కి రాక, అసలే అభివృద్ధిచెందవనీ Residential University లు ఒకేప్రాంతంలో ఎన్నిఉన్నాకూడా దేనివిషయం దానిది కనుక, అవి అభివృద్ధిలోకి రావడానికివీలుంటుందనీ ఉంది. ఈ University Commission Report లోని విషయాలు తెలుసుకోవడం అవసరం కనుక మీ ముందు పెడుతున్నాను. ఇంక దీనిలో ఉండేటటువంటి ఇతరవిషయములను మనం చూచేటట్లయితే,

U. P లో వుండే University లు అన్నీ సాధారణంగా Residential University లే. అవి అన్నీ ఇపుడు మంచి standard కు వచ్చాయి. కాని U P మొత్తమునకు ఏ ఒక Affiliating University యో మాత్రమే 2, 3 కాలేజీలతో ఉంది. అక్కడ ఉన్నవి Residential అయినా, చాలా అభివృద్ధిలోనికి వచ్చాయి. అక్కడ ఒకే Affiliating University పనిచేస్తోంది, అది చాలా అభివృద్ధిలోనికి వచ్చిందీఅంటే ఒక చోట Affiliating University, Residential University ఉంటే రెండూకూడా అభివృద్ధిచెందుతాయి అనేది దీనినిబట్టి స్పష్టమవుతుంది అందువల్ల తిరుపతిని Residential University గా చేయడంమంచిది. ఊరికే అటువైపు వారు రెండు Affiliating University లు ఉన్నా అవి అభివృద్ధిచెందుతాయి standard తగ్గదు అని ఉపన్యాసములు చెప్పినంతమాత్రంచేత అది సాధ్యంకాదు. అని నేను మీకు తెలియచేస్తున్నాను. Residential University ని తిరుపతిలో పెట్టి బాగా అభివృద్ధిచేస్తే అది ప్రపంచ ఖ్యాతినికూడా పొందడానికి వీలుంటుంది. తరువాత ఈ తిరుపతి యూనివర్సిటీని A iliated University చేసి రాయలసీమలోని కాలేజీలు నన్నింటిని దానితో affiliate చేస్తూ దానిని రాయలసీమకు ప్రత్యేక University గా చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు, ఇక పోతే నెల్లూరుజిల్లాలోని కాలేజీలనుకూడా ఈ తిరుపతి యూనివర్సిటీకి affiliate చేస్తామని అన్నారు. అలా చేర్చడంవల్ల నెల్లూరుజిల్లాను కూడా ఈవిధంగానైనా రాయలసీమలో చేర్చినట్లవుతుంది. నెల్లూరు కాలేజీలను అసలు ఎందుకు చేరుస్తున్నారో ఏమీ బోధపడటంలేదు. నెల్లూరుజిల్లాలోని కాలేజీలను చేర్చడంవల్ల నెల్లూరుజిల్లా వారిని ఎట్లాగైనా రాయలసీమలో జేరుద్దామని, ఇలా చేర్చినట్లయితే నెల్లూరులోనివారు వీరితో రాజకీయాలలో కలుస్తారనో, రాజకీయబలం ఎక్కువవుతుందనో, లేక financial గా వానివల్ల లాభం చేకూరుతుందనో ఏమో తెలీదు. అదేమో నేను చెప్పలేను కాని జనంమాత్రం ఈవిధంగా అనుకొంటున్నారు. నెల్లూరుజిల్లాలోని కాలేజీలనుకూడా తిరుపతి శ్రీ వెంకటేశ్వరయూనివర్సిటీతో చేర్చడమనే విషయం నాకు ఆశ్చర్యం కల్గించింది. వారు, ఈవిధంగా నెల్లూరు జిల్లాను కలుపుకుంటే రాయలసీమకు acadamic గా బలంవస్తుందనో, financial గా బలం చేకూరుతుందనో తెలియదు. ఈవిధమైన కారణాలేమీ నాకు కన్పించలేదు కాని. ఈ విషయాలన్నీ ప్రజ లనుకుంటున్నారు. ఈవిధంగా నెల్లూరుకాలేజీలను తిరుపతి కాలేజీలతో affiliate చేయడంలో నాకు తగుకారణాలేమీ కనపడ్డంలేదు. కమిటీవారు ఈవిషయమై వ్రాశారు. వారు వ్రాసినదానినిబట్టి చూస్తే ఈ నెల్లూరుకాలేజీలను దానితో affiliate చేయడం వారికి యిష్టంలేదు. కాని వారు, ఇది గవర్నమెంట్ అభిప్రాయం కనుక, ఇది గవర్నమెంట్ motion కావడంవల్ల చివరికేదో, నెల్లూరు కాలేజీలను affiliate చేయాలి అనేవిషయాన్ని తేల్చారు.

వాళ్లు ఇచ్చిన report లో నెల్లూరుకాలేజీలను కూడా దానితో affiliate

చేయాలని సూచిస్తూ అందుకుగల విస్పష్టమైనకారణాలను యివ్వలేదు. వాళ్లు యిచ్చిన రిపోర్టులో "We are however not quite clear why it has been suggested that Nellore which from the very beginning had been affiliated to Andhra University should now be asked to be affiliated to Sri Venkateswara University" అన్నారు. అసలు, వారు నిష్పాక్షికంగా వారి ఉద్దేశాన్ని వ్యక్తపరిచినా, ఇది ఎంతైనా, గవర్నమెంటు కావాలని చేస్తున్నది కనుక దీనిని వారు త్రోసిపుచ్చలేక చివరికి, ఈ నెల్లూరుజిల్లాలోని కాలేజీలను తిరుపతిలో స్థాపించబడే University కి affiliate చేయాలని సూచించారు. అసలు నెల్లూరుకు చెందినవారెవరైనా సరే ఈ నెల్లూరుకాలేజీ లను ఈ క్రొత్తగాస్థాపింపబడే University కి affiliate చేయడానికి ఎంతమాత్రం సుముఖంగాలేరు. ఇంతవరకు ఆంధ్రాయూనివర్సిటీలో ఉండి కొంత standard ను సంపాదించుకొన్న ఈ నెల్లూరు కాలేజీలు క్రొత్తగాస్థాపింపబడిన తిరుపతి యూనివర్సిటీలో చేరితే వాటికి ఉన్న standard, పద్ధతి మారుతాయి. ఈ విధంగా చేయడంవల్ల అక్కడ ఉన్న కాలేజీలు అభివృద్ధిలోనికి రావు; అక్కడ చదివే విద్యార్థులకు ఉండే standard తగ్గిపోతుంది. వారియొక్క, ఆ కాలేజీలయొక్క అభివృద్ధికి అడ్డుతగిలినట్లు అవుతుందని నేను మీకు మనవిచేస్తున్నాను. ఇపుడు అక్కడ ఒక Residential University స్థాపించినట్లయితే 2, 3 సంవత్సరములైన తరువాత ఒక standard కు వస్తుంది. వచ్చినతరువాత దానికి మిగతా రాయలసీమ కాలేజీలను కలిపి affiliating University చేస్తే దాని standard తగ్గదని చెప్తూవచ్చాము. తిరుపతిలో క్రొత్తగా యూనివర్సిటీ పెడితే దానికి కొంతకాలమునకు కృషిచేయగా చేయగా ఒక standard వస్తుంది. అంతవరకు దాని అభివృద్ధి విషయమంతా మనశక్తిమీద ఆధారపడుతుంది. ఒక standard కు అలవడినతరువాత దానిని affiliating University చేసినా చేయవచ్చు; కాని ఈ నెల్లూరు కాలేజీలను దానితో affiliate చేయడంవల్ల academic గా ముందుకు వస్తుందనా? లేక financial గా ముందుకు వస్తుందనా? కారణం ఏమిటో నాకు అవగతంకాలేదు. బహుశః రాజకీయంగా ఎందుకైనా మంచిదని ఈ నెల్లూరు కాలేజీలను రాయలసీమతో కలిపి తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి affiliate చేయాలని అంటున్నారని, చెప్పి ప్రజానీకం అనుకుంటున్నారు. నేనుకూడ ఈ విషయములను పరిశీలించిచూస్తే ఇందువల్ల academic గా కాని financial గా కాని ఏవిధంగానూ ఏమాత్రం లాభం ఉండేటట్లు కన్పించలేదు. అందువల్ల ఇది రాజకీయాల దృష్ట్యా ఎందుకైనా మంచిదని చెప్పి వీరు వాటిని రాయలసీమవైపుకు తీసుకోవడం జరిగిందని నాకు అనుమానంగా ఉన్నది. ఇంక ఈవిషయాన్నిగురించి మీరు ఇతరకారణాలను ప్రత్యేకించి చెప్ప నవసరంలేదు. ఈ నెల్లూరు కాలేజీలను తిరుపతి శ్రీ వెంకటేశ్వరయూనివర్సిటీకి affiliate చేయడం గురించి ప్రజలు అనుకొంటున్న కారణములు కనుక నిజమైతే, అది సక్రమమైనటువంటి కారణం కాదు. అటువంటి కారణమునకు లొంగడం అనేది చాలా ప్రమాదకరమైనవిషయం.

అదేమిటంటే నెల్లూరు అటుకాకుండా, ఇటుకాకుండా ఉంటున్నది, ఈ నెల్లూరును ఈవిధంగానైనా ఇటులాగి పారవేయడంవల్ల ఆంధ్రదేశాన్ని రెండుభాగాలు చేసినట్లవుతుంది. మొత్తంమీద ఈవిధమైన ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉన్నదని దీనివల్ల బోధపడుతున్నది.

ఈ అనుమానం నాకు ఇదివరకట్నుంచీ ఉన్నది. ప్రజలలోకూడా ఈ విధమైన అనుమానం నెల్లూరుకాలేజీలను రాయలసీమ కాలేజీలతో కలపాలని ప్రభుత్వం అంటున్నప్పటి నుంచి ప్రబలమైనది. దీనికి ప్రభుత్వం ఒప్పుకొంటుందా? ఈ అనుమానములగురించి ఈ విధంగా చెప్పడం కటువుగా ఉన్నది. మిత్రులు ఏమీ అనుకోరనుకుంటూ, కొన్నికొన్ని విషయాలను చెవులకు కటువుగావున్నా చెప్పకతప్పదు. ఈ విధంగా కటువుగా ఉన్నవి చెప్తేనేకాని నిజం బైటపడదు.

మొదటినుంచీకూడా మనమందరము అనుకుంటున్న దేమిటంటే ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కాలేజీలు చేర్చినట్లయితే యీనాడు ఆంధ్ర యూనివర్సిటీ standards maintain అవుతున్న కాలంలో విద్యార్థులందరికి భావిజీవితంలో వుపయోగం వుంటుందన్న విషయం ప్రధానంగా దృష్టిలో వుంచుకోవాలని తప్పకుండా ఒక కొత్త యూనివర్సిటీ పెట్టదలచుకున్నాం అది పెడతాం అన్నారేకాని దానిని ఎట్లా develop చేయగలమో దాని గురించి ఆలోచించకుండా ప్రభుత్వానికి యీ తొందరపాటు ఎందుకని అడుగుతున్నాను. దేనికీ లేని తొందరపాటు యీ యూనివర్సిటీవిషయంలో ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. రెండుదినాలు బిల్లు ప్రవేశపెట్టడం, రెండు దినాల్లో బిల్లు pass చెయ్యడం, బిల్లు pass చేసిన రెండునెలలలో - కాదు ఒకనెలలోనే తిరుపతిలో విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయవలసినదని - మొన్న సినీమాలో ఒకడు చిటికలో యిల్లు తయారుచేసినాడు - గాని ప్రపంచంలో వాస్తవంగా చూస్తుండగా యింత త్వరగా యూనివర్సిటీని నిర్ణయిస్తాం అనుకోడం చాలా ఆశ్చర్యకరమైన విధానమే. ఇందులోనే వీరు చెప్పినది clear గా వున్నది. కష్టాలు వున్నాయి, యూనివర్సిటీ ప్రారంభించడం సామాన్యమైన విషయం. కాదు అన్నారు. మనం ఒక రాజ్యాన్ని నిర్వహించాలంటే ఎంత కష్టమో ఒక యూనివర్సిటీని స్థాపించాలన్నా అంతే కష్టం. ఒకరాష్ట్రాన్ని స్థాపించడానికి ఎంత కష్టపడ్డామో న్యాయం చూసుకున్నట్లయితే, ఒక యూనివర్సిటీని స్థాపించడంకూడా అంతే కష్టం దాని పునాదులు material గా academic గా వేయాల్సిన అవసరం వున్నది. కనుక ప్లాన్సు వేసుకుని యే ధోరణిలో ప్రారంభించాలో, ఎట్లా develop చేయాలో దేనికి preference యివ్వాలో, 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలలో యిట్లా చేయాలని plan లేకుండా కార్యక్రమం నిర్వచించకుండా యింకో యూనివర్సిటీ పెట్టాలంటే పెట్టాలి అనేటటువంటి మొండివాదన మాత్రం అభివృద్ధికి ఆటంకమేకాని, అభివృద్ధికి సహాయపడుతుందని నేను అనుకోవడంలేదు. అందువల్లనే వీరు చాలా balanced గా చెప్పారు. ఇందులో యేమి చెప్పారంటే "If we were free to suggest proceeding at a pace that would be academically sound, we would

suggest starting an Honours College at Tirupati, and building it up for three or four years before we convert it into a teaching University"

ఈ freedom యిచ్చిందా లేదా యీ గవర్నమెంటు? అక్కడ ఆ విధంగా చెప్పారు. ఇక్కడ యీ విధంగా చెప్పారు. మేము సూచించే స్వాతంత్ర్యంవుంటే అని if we were free to suggest అని వ్రాయడంలో freedom యివ్వలేదని తెలుస్తున్నది.

"It is a polite way of saying" it is not possible to start the University in 1954.

Difficulties వరసగా చెప్పారు. దానిని ఎందుకు ప్రభుత్వం ఆలోచించలేదు? ఎందుకీ తొందరపాటు అని అడుగుతున్నాను. academical standard గురించి అంటే, academical standard maintain చేయడానికి Affiliated University కావాలంటూ ఒకవైపు, నెల్లూరు కాలేజీలను కలపాలన్న దానికి వ్యతిరేకంగావున్న academicians యిచ్చినటువంటి యీ అభిప్రాయాన్ని త్రోసివేయ సాహసించడం ఎట్లా సాధ్యమవుతుంది? వీరు యింకొకటి చెప్పారు.

"It will take some time to collect a staff of the calibre that is necessary for a University and to establish laboratories of University standard."

మనకు standards అవసరంలేదు కాబట్టి 1954 జూలై నాటికి we are going to open a University అనీ, మేము open చేసినతరువాత standards అవే వస్తాయి అనే పద్ధతి వున్నదే, అది academic standards ను పెంచడానికి కాదు. పోటీ వుండాలని నేను అంగీకరిస్తాను. కాని అది సక్రమమైనటువంటి పోటీ అయితే సంతోషిస్తాను. ఇది సక్రమమైనటువంటి పోటీ కాదు. దేశాభివృద్ధికి పోటీ తోడ్పడుతుంది. కాని ఇటువంటి మొండిపట్టుదలతో కూడిన, దురభిమానంతో కూడిన పోటీ వున్నదే, అది దేశభవిష్యత్తుకు ప్రమాదకరం కనుక నేను ఈ విషయాన్ని ఇంత ప్రధానంగా చెప్పాల్సిన అవసరం వచ్చింది. అంతేకాదు, ఇక్కడ ఇంకోవిషయం చెప్పారు. అక్కడవున్న difficulties గురించి; ఆ ప్రాంతంలో నీళ్లులేవు. నీళ్లగురించి ముందుగా యిప్పటినుంచీ try చేయలేదు. నీటి సౌకర్యాలకు అవసరమైనటువంటి చర్యలు ఏమీ తీసుకోలేదని మీ కందరకు తెలుసు. ఎందుకీ తొందరపాటు? అక్కడ buildings వున్నాయా? లేవు. ఇప్పుడు యూనివర్సిటీ స్థాపించాలన్న వుద్దేశం ఆపి, 2 సంవత్సరాల కాలం ఆగి plan వేసుకొని కొన్ని buildings కట్టి అవసరమైనటువంటి scientific apparatus తెప్పించిపెట్టి, మనం యూనివర్సిటీకి foundation వేయడానికి యూనివర్సిటీ open చేయడానికి బాగుంటుంది అని యీవిధంగా తొందరపడి మనం యేమీలేకుండా ఒక కొండమీద పెడతామంటే అది

కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్టుంది—ఎవరైనా వింటే అపహాస్యం పాలవుతాం గాని యిప్పుడు యూనివర్సిటీ ఏర్పాటుచేయడం మంచిది కాదు. మనం యీ కార్యక్రమము జాగ్రత్తగా ఆలోచించాలి. మంత్రిగారికి యీ విషయం clear గా చెప్పాము. అదేమిటంటే "Unless we are able to take immediate steps to start work it will not be possible to function from July 1955"

We may also state it will be possible for the University to function from July only if decisions are taken immediately and work started to implement them"

అని చెప్పి అడిగాము. తక్షణం రేపు స్థాపించమంటే, సెలెక్టుకమిటీలో ప్రశ్న వేస్తే, యూనివర్సిటీకి మంచి పునాదులు వేయాల్సిన అవసరంవున్నదని దానికి చర్యలు తీసుకొని ప్రభుత్వంసహాకరిస్తుందా, అని అడిగాము. ప్రభుత్వం మాట్లాడలేదు. సిద్ధంగాలేదని అనుకొన్నాము. నేరుగా ప్రభుత్వం 1954 లో యూనివర్సిటీ స్థాపించడానికి 'వూఁ' అంటారా, వుహూఁ' అంటారా అని అడిగారు.

The Hon. Sri T. Viswanatham —I remember, I put the question to the members of the Select Committee to decide first whether there should be a second University in the State or not.

అంతేకాని తక్షణం, 54 అనే ప్రశ్నలేమీరాలేదు, నేను general గా second University అవసరమాలేదా అని అడిగాను. దానికి వచ్చిన జవాబు అది.

Sri T. Nagi Reddi— Question నేనూ చదివాను. ఒక point అడిగారు. ఒక యూనివర్సిటీచేయాలా వద్దా అన్నది తేల్చుకుని start చేయవచ్చునని చెప్పడం అయినట్లయితే ప్రమాదకరం. ఇంకో యూనివర్సిటీ centre, దూరం అన్నదికాదు. 54 లో start చేయడం సాధ్యమా అసాధ్యమా అనేటటువంటివిషయాన్ని మనం చర్చించేటప్పుడు నేను ఒక ప్రశ్న అడిగాను. తక్షణమే తిరుపతిలో మనం ఒక యూనివర్సిటీని develop చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం అనే అభిప్రాయానికి వచ్చినట్లయితే తక్షణం 1954 జూన్ లో యూనివర్సిటీ స్థాపించాలనేటటువంటి నిర్ణయానికి రావచ్చు. అదిలేకుంటే 55 లోనే, మరొక సంవత్సరం తీసుకోడానికి అవకాశం వుంటుంది. అట్లా question pose చేయడం, యూనివర్సిటీ అవసరమా లేదా అని question pose చేయడం wrong గా pose చేయడం అవుతుంది. అది తప్పు. మేము వేసిన ప్రశ్నలకు సమాధానంరాలేదు. తక్షణం అవసరమా అంటే ఎవరైనా కాదంటారా? వాల్తేరు యూనివర్సిటీ వచ్చినపుడు ఆంధ్రదేశంలో బ్రహ్మాండమైన కలకలం బయలుదేరింది అన్నసంగతి మీకు తెలుసును. యూనివర్సిటీ కోర్సెస్ 600 మైళ్లదూరం పెట్టినతరువాత విద్యార్థులకు సౌకర్యాలు లేకపోతే కలిగించడానికి నిరాకరిస్తే వచ్చే ప్రమాదం గుర్తించి విద్యార్థుల సౌకర్యాలకు C. R. రెడ్డి కమిటీ చేసిన సూచనలు అంగీకరించాలి. కొత్తయూని

[Sri T. Nagi Reddi] [26th May 1954

వర్సిటీని స్థాపించేటప్పుడు C R రెడ్డి కమిటీ సూచనలు నిరాకరించరాదని వాటిని ఆచరణలో పెడతారా అని question వేయాల్సిన అవసరం ఏర్పడింది. సమాధానం రాలేదు. కాని ఇన్ని కారణాలచేత ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి ఈ యూనివర్సిటీని సక్రమమైన యూనివర్సిటీగా ఆంధ్రదేశానికి ఉండతగిన యూనివర్సిటీగా రూపొందించమని మా అభిప్రాయం. ఆంధ్రదేశం "నాకు రెండు యూనివర్సిటీలున్నవి. రెండింటిలోనూ నాకు హక్కున్నది. నేను రెండింటిద్వారా అభివృద్ధిఅగుటకు వీలున్నదని, చెప్పుకొని గర్వపడేటట్లు రూపొందించాలని మా అభిప్రాయం అంతేకాని ఒకటి వారికీ, ఒకటి వీరికీ అని వైరుధ్యం పెంచేపద్ధతులలో యూనివర్సిటీ develop చేయడం మంచిది కాదు.

"A further disadvantage may be that two neighbouring affiliating Universities in a State may vary in standards and this may lead to unhealthy competition." There is a danger signal already given here.

దీన్ని నిరాకరించదలచుకొన్నాం అని next sentence. వానికి సమాధానం ఇవ్వకుండానే రెండు కారణాలు చెప్పారు. ఒకటి limited income ఉంటుంది. Affiliated University చేస్తే income ఎక్కువగా ఉంటుంది అన్నారు. ఒక tradition ఉన్నది, affiliated University పెడితే అన్నారు. University కి tradition grow అవుతుంది. ఆంధ్రరాష్ట్రంలో Assembly start చేశామంటే దానికి traditions grow కావాలి. మనం ఏ యూనివర్సిటీ పరిశీలించినా ఇదే తేలుతుంది.

అన్ని యూనివర్సిటీల tradition మనం జాగ్రత్తగా పరిశీలించి పనిచేస్తే మన యూనివర్సిటీ tradition కూడా అభివృద్ధిచేయగలం. Affiliated University చేస్తేనే tradition ఉంటుంది అనే వాదనసరియైనది కాదు. ఇట్లా ఇచ్చే సమాధానాలు సరియైనవి కావు.

"There is no very great merit in dividing the duties of affiliation and external examination between two or more Universities and duplicating the mechanical functions of examinations."

ఇంత strong reasons పెట్టుకుని affiliate చేయుటకు వీలులేదనే strong reasons పెట్టి, affiliated చేయాలనే దానికి గోటితోగిల్లితే పోయే reasons ఇస్తున్నారు. అందువల్ల ఈ reasons బాగా ఆలోచించాలని మిత్రులను కోరుతున్నాను. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయమనే విషయం ఆంధ్రశాసనసభ్యులు మరచిపోరని, ఆంధ్రదేశానికి ఉండే రెండు యూనివర్సిటీలలో రెండూ వేరేవేరే functions నెరవేర్చునట్లు అనగా ఇందులోని subjects అందులో లేకుండా, అందులోనివి ఇందులో లేకుండా చూడమని కోరుతున్నాను. మనకొక Affiliating University ఉన్నది. అందుచేత విద్యాభివృద్ధికి బ్రహ్మాండమైన Residential University కావాలి. అందులో

26th May 1954]

ఉపాధ్యాయులు, విద్యార్థులూ కలసియుండే నూతన ప్రవాహాన్ని సృష్టించడం ఆంధ్రదేశానికి అవసరమైన నూతనవికాసం కల్పించడం అవసర ఈ నూతనపద్ధతులలో, నిర్మింపబడే యూనివర్సిటీ ఆంధ్రదేశంయొక్క గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింపజేసి ఆంధ్రదేశ విద్యాభివృద్ధికి తోడ్పడుతూ, ఆంధ్రదేశఐక్యతను పెంపొందింపజేస్తుంది. కాని ఆంధ్రదేశాన్ని రెండు చీలికలుగాచేసే ఈ విశ్వవిద్యాలయబిల్లు ఈ రూపంలో విద్యాభివృద్ధికి ఏమాత్రం తోడ్పడదని చెబుతున్నాను మీకూ చెబుతున్నాను మంత్రులకూ చెబుతున్నాను. ఏ విధంగా అభివృద్ధిచేయాలనే విషయమై ఏకదృష్టితో జాగ్రత్తగా ఆలోచించాలి, ప్రపంచంలోని విశ్వవిద్యాలయాలలో పేరుపొందినవి ఈవిధంగా అభివృద్ధియైనవి, బ్రహ్మాండమైన నూతన చరిత్రలు నిర్మించినవి, ప్రపంచంలోగాని మనదేశంలోగాని ప్రధానంగా గురుకుల విశ్వవిద్యాలయాలు అనగా Residential Universities అని మరచిపోరాదు. ఆంధ్రదేశంలో క్రొత్తగా ఏర్పడనున్న ఈ విశ్వవిద్యాలయం క్రొత్తశోభతో నూతన పద్ధతులలో వెలువడాలి అంతేకాని మరల ఇంకొక Prototype University గా తయారుకారాదు. ఒక గొప్ప Residential University పెట్టి ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాల ప్రజలూ ఈ యూనివర్సిటీ నాది, దీనికి తగుమైనసహాయం చేయాలని ముందుకు వచ్చేటట్లు ఉండాలని చెబుతున్నాను ఈ యూనివర్సిటీ అభివృద్ధిచెందుటకు తగుమైన పునాదులు ప్రభుత్వం వేయగలదని ఆసిస్తున్నాను. అది పొరపాటు, ఇదివఱకు ఆశించినవన్నీ ఫలించినవా అని మిత్రులనవచ్చు. ఐనప్పటికీ ఈ విషయంలో గవర్నమెంటు తగుమైన నిర్ణయం చేయాలని అనుకుంటున్నాం. చేయకపోతే ఈ ఆంధ్ర శాసనసభాసభ్యులైనా ఆలోచించి రెండు యూనివర్సిటీలూ, ఆంధ్రదేశానికి రెండు జీవకఱ్ఱలవలె అభివృద్ధి అయ్యే పద్ధతులలో ఈ నూతన విశ్వవిద్యాలయాన్ని స్థాపించి మనధర్మం నిర్వహించుదామనీ తద్వారా ఆంధ్రదేశ ఐక్యతకూ, అభివృద్ధికీ పునాదులు వేయగలమనీ ఆసిస్తూ విరమిస్తున్నాను.

Sri P. Pundarikakshacharyulu .— అధ్యక్షా ! ప్రతిపక్షనాయకులు నాగిరెడ్డిగారు Select Committee report minute of dissent ఇచ్చినదానిలో ఆరిపోర్టులో యున్నదానికంటె చాలా విపులంగా మా అభిప్రాయాలను సభ ఎదుట పెట్టారు. వాటి నన్నిటినీ నేను బలపరుస్తూ, కొద్దివిషయాలకు మాత్రం ఇక్కడ జవాబు చెప్పదలచు కున్నాను. Separate University అవసరం లేదన్నవిషయానికి ఓటుచేసినవాళ్లం ఇప్పుడు అధ్యక్షస్థానం వహించుచున్న రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు. నేను లక్ష్మీనర సింహందొరగారు ప్రస్తుతం ఆంధ్రదేశంలోమరొక University ఏకారణంచేత నెలకొల్ప బడకూడదో ఆకారణాలు సరసమైన ఉపన్యాసంలో Select Committee ఎదుట చెప్పారు. ఈకారణాలను నేను బలపరుస్తూ నేనూ. వారూ కూడా ఓటుచేశాం. ప్రతివిషయం కూడా పూర్వాపరములను దృష్టిలోపెట్టుకుని, ఏఉద్దేశ్యంతో, ఏకారణంచేత మేము అప్పుడు against గా ఓటుచేశామో, అదికొద్దిగా మీ ఎదుట మనవిచేయవలసియున్నది. ప్రస్తుతం

ఆంధ్రదేశాన్ని ఎదుర్కొంటూయున్న వివిధ క్లిష్టసమస్యలదృష్ట్యా, Separate University ఆంధ్రదేశంలో నెలకొల్పడం భావ్యంకాదని మేము చెప్పాము. ముఖ్యమైన కారణం financial difficulty. మనరాష్ట్రం అనేక ముఖ్యవిషయాలలో డబ్బులేమిని ఎదుర్కోవలసి వస్తుంది. Budget discussions లో ఐతేనేమి, ప్రశ్నోత్తరాలసమయంలో ఐతేనేమి, మంత్రులు ఎక్కువగా చెప్పుచున్న జవాబు, ఏదడిగినా డబ్బులేదని చెప్పడం అలవాటైనది. అది ఈ విద్యావిషయంలోకూడా ఆలోచిస్తే Elementary Education విషయంలో, Secondary Education విషయంలో ఈ డబ్బులేమి ఎదుర్కొంటూయున్నది. జిల్లాబోర్డులచేత నిర్వహింపబడుచున్న Secondary స్కూళ్లు అన్ని జిల్లాలలోనూ మూసివేయబడుచున్నవి. దానికి మంత్రిగారు సమాధానంచెబుతూ మాప్రభుత్వానికిగాని, జిల్లాబోర్డులకుగాని వాటిని నిర్వహించుటకు డబ్బులేదని చెప్పడంవింటూయున్నాము. అట్లా ప్రజలకుకావలసిన ఇతరముఖ్యమైన సమస్యలవిషయమై అనగా Health, Medicine సౌకర్యాలవిషయంలో ప్రభుత్వం ఎటువంటి జవాబు ఇవ్వడంలేదు. డబ్బులేదని మాత్రం చెప్పుచున్నది. ఇది దృష్టిలోపెట్టుకుని ప్రస్తుతానికి ఒక Separate University ఆంధ్రరాష్ట్రంలో అనవసరమని లక్ష్మీనరసింహందొరగారూ, నేనూకూడా చెప్పాము. కాని ఎప్పుడూకూడా ఆంధ్రరాష్ట్రంలో ఇంకో యూనివర్సిటీ ఉండకూడదనే అభిప్రాయంకాదు. మరొక యూనివర్సిటీ పెట్టినప్పుడు ఎటువంటి యూనివర్సిటీ ఉండాలన్నది ఇంతకుముందు శాసనసభలో చెప్పియున్నాను. అది Residential University గా మాత్రమే ఉండాలనీ, ఏభాషారాష్ట్రంలోకూడా ఒకటి Affiliating University, మిగిలినవి Residential యూనివర్శిటీలు ఉంటాయిగాని అన్నీ Affiliating యూనివర్సిటీలు ఉండవు. మదరాసురాష్ట్రంలో ఒకవైపు ఆంధ్రాయూనివర్సిటీ ఉండలేదా అని అడగవచ్చును. ఐక్యమద్రాసురాష్ట్రం ద్విభాషాప్రాంతం కనుక అప్పుడురెండు Affiliating యూనివర్సిటీలకు అవసరంకలిగింది. అట్లా లేకపోతే అవసరంలేదు. అందువల్ల ప్రస్తుతానికి ఈ యూనివర్సిటీ start చేయడం మంచిదికాదు. మరొక యూనివర్సిటీ centre develop చేయుటకు తిరుపతిప్రాంతంలో యూనివర్సిటీ centre పెడితే చాలని ఇదివఱలో చెప్పారు, Nellore జిల్లాలోని కాలేజీలను ఈక్రొత్త యూనివర్సిటీతో చేర్చాలని ఈబిల్లులో ప్రతిపాదించినప్పటినుంచీ మిత్రులు కృష్ణమూర్తిరావుగారు చెబుతున్నారు. ఎందులో చూచినా సర్కార్లవారు మెజారిటీగా ఉన్నారు. అందువల్ల మెజారిటీ సంపాదించుట కొరకు నెల్లూరుజిల్లాను కలుపుకుంటున్నామని చెబుతున్నారు. నాగిరెడ్డిగారు చెప్పినదానికి ఇది జవాబుగా కనిపిస్తోంది. ఇది ఆంధ్రదేశ ఐక్యతకే ఆటంకంగా ఏర్పడి, రెండుప్రాంతాలుగా చీల్చి పాలించుటకు ఈ యూనివర్సిటీస్థాపనను పునాదిగాఇల్లా ఉపయోగించదలచుకొన్నారా అని మనం బాధపడుటకు అవకాశం కల్పిస్తోంది. ఇంకా election of Vice-Chancellor జరగాలని ఓటుచేసినవారిలో నేను ఒకడను. Ramakrishna రెడ్డిగారు ఏదేదో చెప్పారు. Election bad blood create చేస్తుందని చెప్పారు.

ఎందుకంటే ఆవిషయంలో టి. నాగిరెడ్డిగారు చెప్పినదానికి ఇది జవాబుగ సరిపడు తుంది. ఇది ఆంధ్రదేశానికి ఐక్యతకు భంగముగ, కొందుగచీల్చి, రాజ్యముచేయడానికి వీలుగ ఉపయోగించుకోన తలచుకొన్నారని బోధపడుతూ ఉన్నది. ఎలక్షన్ విషయంలో ఓటు చేసినవాండ్లలో నేను ఒకడను డిమాక్రసీనిగురించి రామలింగారెడ్డిగారు అర్థం ఏమో చెప్పి నట్లు చెప్పారు. ఎలక్షన్లో Bad blood create చేయుటకు ఉపయోగపడుతుంది రామలింగారెడ్డిగారు చెప్పినట్లు మంత్రిగారు సెలవిచ్చారు. ఈ democracy ఆంధ్రదేశ ములో పెద్దవారిని ఎన్నుకొనుటకు ఉపయోగపడలేదు. ఈ డెమొక్రాటిక్ principle మన ఆంధ్రరాష్ట్రంలో క్రమముగా జరుగుతు ఉన్నందువల్ల ఉచితమైన వారిని ఎన్నుకొంటామని నేను వేరుగ చెప్పనక్కరలేదు. ఈమధ్యన బడ్జెటు సమయమున, విశ్వనాధంగారు ఒకటి చెప్పారు. సాధ్యమైనంత త్వరలో రాయలసీమ కళాశాలలను, ఆంధ్రయూనివర్సిటీలో కలు పుటకు బిల్లు తయారుచేస్తున్నామని చెప్పారు. విశ్వనాధంగారు చెప్పారంటే అది వారి ఉద్దేశం అని నేను అనుకొంటాను. ఈలోగా ఏమివచ్చిపడిందో ? Separate University వచ్చింది అర్థముకాకుండాఉన్నది. అందుచేత ఈ పైకారణాలనుబట్టి తిరుపతిలో నెలకొల్పే యూనివర్సిటీవి Residential యూనివర్సిటీగాపెట్టి అనవసర పోటా పోటీలకు తావు లేకుండాచేసి, ఐక్యతను కాపాడగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

*Sri T Mallayya — అధ్యక్షా, వెంకటేశ్వర యూనివర్సిటీబిల్లును గవర్న మెంటువారు. శాసనసభలో ప్రవేశపెట్ట తలపెట్టినపుడు దానిమీద చాలా తర్జనభర్జనలు అయి నవి. ఈవిశ్వవిద్యాలయమును రాయలసీమ ప్రాంతమైన తిరుపతిలో స్థాపించేందుకు బిల్లులో సూచించబడ్డది. రాయలసీమ ప్రాంతంలో ఈ యూనివర్సిటీ స్థాపించబడుతుంది అని ఇది ప్రాంతీయదురభిమానముతో కూడుకొన్నదని ఇతరపక్షసభ్యులు చాలామంది అపోహాలు పడు తూఉన్నారు. రాయలసీమలో ఏకార్యం తలపెట్టినా ప్రతిపక్షమువారు అందుకు ఒప్పుకోరు. ఇది చాల దురభిమానముతోకూడుకొన్నదని నేను మనవిచేస్తున్నాను. ఇది నిజముగ మన రాష్ట్రాన్ని విభజించుటకు పనికివస్తుంది. రాష్ట్రాన్ని చిన్నాభిన్నము చేస్తున్నారు. ఇది మన శ్రేయోభివృద్ధికి తోడ్పడదని మనవిచేస్తున్నాను. రాయలసీమ సర్కారు అనుభేదము. ఇప్పుడు వచ్చినదికాదు. మేము పుట్టకముందు వచ్చినాయని వింటూ ఉన్నాము. ఇవి ప్రారంభం అయినపుడు మనలో చాలమంది పుట్టలేదు. ఈ భేదములను మనము ఎందుకు వదలుకోకూడదు ? అవకాశములేదా ? ఈవిధముగ వాదించడానికిపోతే మనకు బలము తగ్గి పోతుంది అంటే ఆశ్చర్యపోతున్నాను. రాయలసీమలో ఒకపార్టీకి బలములేదు. ఆపార్టీకి సర్కారుజిల్లాలలో బలమున్నదనుకొండి. అందువలన ఆపార్టీ, రాయలసీమలో యేపని ప్రారంభించినా, దాన్ని ప్రతిఘటించుట మంచిదికాదు. అదేపార్టీకి సర్కారులో బలము పోయి రాయలసీమలో బలము యేర్పడినపుడు, సర్కారుజిల్లాలలో యేపని ప్రారంభించినా దాన్ని ప్రతిఘటించడము సబబుగాదు. ఈవిధమైన వాదము ముందువస్తుంది. రాయలసీమ పేరు పెట్టి ఈ ప్రాంతములోఉండే అవసరములనుబట్టి మనము ఆలోచిస్తే ఏమనిషికూడ కాదు అన లేదు. ఇంతకుముందు రాయలసీమకంతటికి కాలేజి ఒకటే ఉండేది. అది అనంతపురం

గవర్నమెంటు కాలేజి. అందులో నాలుగు జిల్లాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకొన వలెను అది ధనాఢ్యులకు సాధ్యం అయ్యేది బీదవిద్యార్థులకు సాధ్యం అయ్యేది కాదు. హరిజనులలో 1945 వరకు బళ్లారిలో ఇద్దరు B A చదువుకొన్నారు. ఈవిధముగ విద్య ఎంత వెనుకబడిఉన్నదో చూస్తే ఇంత తర్జనభర్జన చేయవలసినపనిలేదు ఈబిల్లుకు మీరు ఇచ్చే opposition ను గురించి కొంత చెప్పతలచుకొన్నాను ఈనాడు రాయలసీమ కళాశాలలు మద్రాసు యూనివర్సిటీకి అనుబంధముగ ఉన్నవి. మద్రాసు యూనివర్సిటీలోని standard ఈ కాలేజీలలో నెలకొల్పబడిఉన్నది దీనిని maintain చేయడానికి ఈ క్రొత్త యూనివర్సిటీతోడ్పడుతుంది అని నేను మనవిచేస్తున్నాను

ఈ అనుబంధకార్యక్రమం—ఇప్పుడు చాలా అనుమానాలను తీసుకొని వస్తున్నది. Affiliating అనేదానికి, చాలా ప్రాముఖ్యం యిస్తున్నారు. రాయలసీమ కళాశాలలన్నీ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో affiliate చేసి Tirupati University ని రెసిడెన్షియల్‌గా చేస్తే బాగుంటుందనీ, ఖర్చు తగ్గించమనీ, ఆ ప్రాంతఅవసరాలు తీర్చినట్లవుతుందని నాగిరెడ్డిగారు వాదించారు. ఆయన చాలాసేపు కష్టపడ్డారు. ఆ కష్టము, నేను పడలేను. నేను, రాయలసీమ ప్రాంతమునుండి వచ్చినవాడనే. నేను చదువుకోసం చాలా కష్టపడ్డాను. అక్కడి బీదవారు చదువుకోసం చాలా బాధపడుతున్నారు. వారందరికీ University విద్యఅందుబాటులో వుండాలి. తిరుపతిలో యిలాంటి విశ్వవిద్యాలయం యేర్పాట్లు కావాలి—(మధ్యలో పుల్లారెడ్డి గారు ఏదో మాట్లాడబోతారు) పుల్లారెడ్డి గారు చాలా సరదామనిషి ఒకరు మాట్లాడుతున్నప్పుడు—వారికి మాట్లాడటమంటే, సరదా రాయలసీమలో, అనేక వెనుకబడిన జాతులవారు వున్నారు. వారందరికీ విద్య అమరటం లేదు. చదువుకోడానికి తగిన కాలేజీలు లేకపోవటమే. తిరుపతిలో University స్థాపిస్తె దానికి దేవస్థానంనుండి కొన్నిలక్షల funds, వస్తున్నవి. అక్కడ మంచి Buildings వున్నవి. సెంట్రల్ ప్రభుత్వం నుండి కొంతడబ్బు వస్తుంది—అని, మంత్రిగారు చెప్పారు. ఇక్కడ నీటిసౌకర్యం లేదని నాగి రెడ్డిగారు చెప్పారు. పనులు ప్రారంభించేసరికి—నీటి సౌకర్యములను గురించి, ప్రభుత్వం అప్పుడే పూనుకొని నిర్వర్తిస్తుంది. తిరుపతిలో ఒకప్పుడు Capital పెట్టాలని పూనుకున్నారు. అప్పుడు ఈ నీటి అసౌకర్యాన్నిగురించి చెప్పలేదే? బహుశః అప్పుడు మరిచిపోయి, వుంటారు. ఇప్పుడు నీటిసౌకర్యం లేదని చెప్పటం కుంటి సాకుచెప్పినట్లే అవుతోంది. మాకు కావలసినది రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయం కాదని చెప్పాము. రాయలసీమ తరఫున చెబుతున్నాను. రాయలసీమ చాలావెనుకబడియున్నప్రాంతము. రాయలసీమ కళాశాలలలోని విద్యార్థులు, రాయలసీమకు, Affiliating University అక్కర లేదంటారా? రాయలసీమలోవున్న ప్రజానీకముయొక్క అభిప్రాయాలను తీర్చాలనుకుంటే మీ మనస్సులను మార్చుకునే అవకాశంవుంది. మేము ప్రజాభిప్రాయమును తెలిసి, చేస్తున్నాము. రాయలసీమలోని ప్రజాభిప్రాయములను తెలుసుకొని చేస్తున్నాము మీరుమాత్రం ఎందుకు ఒప్పుకోగూడదు? రాయలసీమలోవున్న 40, 50 లక్షలజనం ఇందుకు అభ్యంతరం

26th May 1954]

చెప్పనప్పుడు, మీరు ఎందుకు అభ్యంతరం పెట్టుతున్నారు? నిజంగా, యీ University అభివృద్ధికివస్తే, విద్యా సమస్యలు కొన్నిసంవత్సరాలలో తీరిపోతవి ముందుగా యిప్పుడే పెట్టక రెండుసంవత్సరాలతరువాత పెట్టకూడదా? అని అంటున్నారు అది నిజంగా చెప్ప దగిన విషయంగాదని చెప్పుతున్నాను మనం చేయవలసినది శాయశక్తులా కృషిచేశి, వున్న అవకాశాలను సద్వినియోగముచేసి, ప్రజాసేవచేయటమే ప్రథమ సాపానంగా వుంటుంది. రెసిడెన్షియల్ University వుంటే చాలా బాగుంటుందని కొంతమంది చెప్పారు దీనిని గురించి Select Committee, ఇతర రిపోర్టులలో చెప్పారు ఈ కమిటీలలో చాలా అను భవము గడించిన విద్యావేత్తలు వున్నారు. వారికి యిటువంటివి బాగా తెలుసును వారు చెప్పినదాంట్లో Affiliating University ని start చేస్తేనే బాగుంటుందని చెప్పారు. దానిని ఎందుకు oppose చేస్తున్నారా? అని నా అనుమానం ప్రతిదానికీ oppose చేయటం బాగుండలేదు రాయలసీమ, సర్కారుల భేదాలు తెచ్చినందువల్ల రాయలసీమ ప్రజలకే నష్టంవస్తుందని తాము భావిస్తున్నారా? లాభంవస్తుందనే మీరు భావించేటట్లయితే దీనికి oppose చేయవలసినపనిలేదని, చెప్పుచున్నాను

Sri K Ramayya Choudary — ఈ University Bill యీరోజు చర్చకుతీసుకొని రావటం చాలా అవసరం. దీనిని అందరు హృదయపూర్వకంగా బలపరు స్తున్నారని అనుకుంటున్నాను అసలు, యీ బిల్లుమీద మాట్లాడదలచుకోలేదు. ఇప్పుడు యిక్కడ జరిగిన తర్జనభర్జనలను చూచినతరువాత, విద్యాశాఖామంత్రిగారు మాట్లాడుతూ అందరు దీనినిగురించి సదుద్దేశ్యంతో ఆలోచించి ఒకనిర్ణయమునకు రావలెనని కోరినమీదట నాకు, విషయం బాగా తెలియకపోయినా, నాకున్న స్వల్ప పరిజ్ఞానముతో - ఇక్కడ జరిగిన పరిస్థితులనుగురించి, కొంచెం చెప్పటం బాగుంటుందని - చెప్పుతున్నాను. నేను చెప్పేవి కొంచెం కటువుగావుంటే వుండవచ్చును. వాటిలోవుండే points ను మాత్రమే తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ఇప్పుడు శ్రీ మల్లయ్యగారు మాట్లాడుతూ, సర్కారు, రాయలసీమవిభేదాలు అనేవి మనం పుట్టకపూర్వం వున్నవని చెప్పారు. వాటిని ఇప్పుడు ఎందుకు పోగొట్టుకోకూడదని చెప్పారు. సర్కారు జిల్లాలవారు, దీనిని గురించి ఆలోచించారా? రాయలసీమలో కరువువచ్చింది. అక్కడి ప్రజలు చాలా బాధపడ్డారు. అప్పుడు ఇక్కడనుండి ఎన్ని ఆహారపదార్థాలు, అక్కడికి పంపబడ్డాయో అందరికీ తెలుసును. ఆ రోజులు మనకు జ్ఞాపకం వుండకపోవచ్చును. "మనకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ" అని, ఒక ప్రముఖుడు చెప్పాడు. అప్పటితో ఈ రాయలసీమ సర్కారుల విభేదాలు సమసి పోయినవి. కాని కొంతమంది నాయకులు మరల ఆ విభేదాలను తీసుకొనిరావటం—చాలా దురదృష్టం మానిపోయిన గాయములో కారము చల్లినట్లుగా, ఈ విభేదాలను తెస్తున్నారు. రాజధానివిషయం మాట్లాడినప్పుడు — అక్కడగూడా, చిన్న చిన్న విషయాలలో అనేకంగా విభేదాలు సృష్టించి రాయలసీమ, సర్కారులమధ్య భేదాలు కలుగజేశారు. "మాకు కర్నూలులో రాజధాని వుండాలి—లేకుంటే, రాష్ట్రం వద్దు—"అని చెప్పారు.

[Sri K. Ramayya Choudary] [26th May 1954

రాజకీయమైన ప్రాంతీయ దురభిమానాలు పెట్టుకోకుండా, కొంతమంది expert educationalists యీ Bill ను గురించి, నిర్ణయించారు. ఆ కమిటీ ఒక అభిప్రాయం యిచ్చింది. దాని ప్రకారం పోవటానికి, అభ్యంతరం ఏమీ లేదని చెప్పుతున్నాను.

ఈసమయంలోనే గాదు ఇటువంటి విభేదాలు ఏర్పడడం, మొదటనుంచి గూడ ఇవి ఉండనే ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది మొదలుకొని ఈ విభేదాలు ఎక్కువై పోతున్నాయి. వీటివల్ల మనకు వచ్చే సమస్యలను సరిగా పరిష్కరించలేకపోతున్నాము- ఒక సమగ్ర పరిష్కారానికి రాలేకపోతున్నాము. నిజంగా ఈ సమస్యలన్నీ సరిగా పరిష్కరించాలంటే, అందరు సామరస్యంగా కూర్చొని, ఏలాటి ప్రాంతీయవిభేదాలు లేకుండా పరిష్కరించడం మంచిది. మల్లయ్యగారు అన్నారు - మాకు కేవలం Residential University వద్దు, ఉంటే Affiliating University ఉండాలి, లేకపోతే వద్దనే వద్దు అని అన్నారు. నిజంగా రాయలసీమ విద్యార్థులకు మేలు కలుగచేయాలంటే వారి అభివృద్ధినే కోరేటట్లయితే, ఈవిధంగా ఇది Affiliating University గానే ఉండాలనే పెడవాదన, నిజంగా సంకుచితమైనవాదన అని సవినయంగా విన్నవిస్తున్నాను. ముఖ్యంగా విద్య అనేది, అందులోను University Education చాలా గొప్పది. అందులో తయారైన విద్యార్థులమీదనే ఉన్నత భవిష్యత్తు ఆధారపడియున్నది. వారిచేతనే ఇకముందు రాష్ట్రము కాపాడబడుతుంది. దేశముయొక్క అభివృద్ధి, సంస్కృతి, వారి మీదనే ఆధారపడియున్నది. అటువంటి వారిలో, ఇలాటి రాజకీయకక్షలు, పార్టీలు, ప్రాంతీయ దురభిమానాలు కలుగజేయవద్దని సవినయముగా మనవిచేస్తున్నాను. మంత్రిగారు దీనిని Affiliate చేయడానికి వీటి balance ను సరిదిద్దడానికి, మా నెల్లూరునుకూడ అందులో చేరుస్తున్నామని చెప్పారు. దీనివల్ల బీదవిద్యార్థులకు చాలా అనుకూలముగా యుంటుందని కాలేజీలు అభివృద్ధికావచ్చునని చెప్పారు. దీనికి మేము ఏమాత్రము అంగీకరించడంలేదు. దాదాపు 25 సంవత్సరములనుంచి మేము ఈ ఆంధ్రయూనివర్శిటీలో ఉండి అభివృద్ధిచేసుకొనిన పరిస్థితులలో మరల ఇప్పుడు మీరు తిరుపతికి పొండి, బీదవిద్యార్థులకు చాలా వసతి ఉంటుంది, తిరుపతి యూనివర్సిటీలో వీరికి ప్రత్యేకమైన వసతులు కలుగజేస్తారంటే దానికి మేము ఎవరుకూడ అంగీకరించడానికి వీలులేదు. Indian Universities లో ఆంధ్రయూనివర్సిటీ కూడ ఒక ముఖ్యమైన యూనివర్సిటీ అని, దీనికి ఒక standard ఏర్పడి recognition అయి ఉన్నది. అటువంటప్పుడు, మీరు తిరుపతికి పొండి బాగుంటుందంటే, అక్కడక్షౌరముతప్ప మరొకటి ఉండదు. కనుక నెల్లూరును ఈ పరిస్థితిలో తిరుపతిలోచేర్చటం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమని మనవిచేస్తున్నాను. ఈ కాలేజీలవిషయము చదువుకొన్న విద్యావేత్తలకు వదలిపెట్టవలసియున్నదే కాని, ఏవో Committee లకు వదలిపెట్టకూడదు. శ్రీబాగు pact లో ఏమిచెప్పారంటే, ప్రాజెక్టులు కట్టాలంటే, నెల్లూరునుకూడ కలుపుకొమ్మని చెప్పారు. కాని నందికొండ ప్రాజెక్టు విషయంలో, అది మా నెల్లూరుకు చాలా ఉపయోగపడుతుంది, దాన్ని నిర్మించవలసినదని

కోరితే, మా రాయలసీమ చాలా నాశనమౌతుందని, నందికొండను కాదన్నారు. వారికి కావలసినప్పుడు మాత్రం నెల్లూరును కలుపుకొంటారు. ఇదంతా చూస్తే చాల ఆశ్చర్యంగా ఉంది. కనుక ఇటువంటి వాటికి తావివ్వవద్దని మనవిచేస్తున్నాను. ఇది చిన్నసమస్య నూతనంగా ఒక యూనివర్సిటీ పెట్టేటప్పుడు మొదట ఒక Residential University గా పెట్టి, లేక ఒక Honours College ని పెట్టి, దాన్ని develop చేసినతరువాత, మరల దీనివిషయం యోచించవచ్చునని, ఆ విధంగా చేయవలసిందని ప్రార్థిస్తున్నాను. ఇప్పటికైనా, దీనిని పునరాలోచించి, సభ్యులయొక్క అభిప్రాయాన్ని తీసుకొని ఆవిదంగా ఆలోచించండి. ప్రజాభిప్రాయం ఏవిధంగా ఉందో గమనించండని కోరుతున్నాను. మల్లయ్యగారు రాయలసీమకు సంబంధించిన విద్యార్థులంతా, Affiliating University నే కావాలని, Residential University వద్దని అంటున్నారనిచెప్పారు. కాని తిరుపతికాలేజీవిద్యార్థులు ఏమి అభిప్రాయపడుతున్నది గమనించవలసిందని కోరుతున్నాను. వారి తీర్మానం పత్రికలలో పడింది. "మాకు Residential University యే కావాలి, Affiliating వద్దని" ఆవిధంగా వ్రాసి పంపించారు. ఈవిధంగా ఉండేటప్పుడు, విద్యార్థులలో ఈలాంటి కక్షలు, ప్రాంతీయ దురభిమానాలు రెచ్చగొట్టకుండా, నూతనంగా నిర్మింపబోయే తిరుపతి యూనివర్సిటీని Residential గా ఏర్పాటుచేసి, దేశంలో ఒక ఐక్యమార్గాన్ని కల్పించి, మన విద్యావేత్తలను ఆదర్శకులుగా చేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

Sri L. Lakshmana Das.—అధ్యక్షా, ఈనాడు మనము చాలా ముఖ్యమైనటువంటి విషయమును గురించి చర్చిస్తున్నాము. అసలు రెండవ విశ్వవిద్యాలయాన్ని ఒకదాన్ని స్థాపించాలనే విషయములో అందరు ఏకీభవిస్తున్నారు. కాని ఇది Affiliating గా ఉండాలా, Residential గా ఉండాలా అనేదాంట్లోనే అభిప్రాయబేధలు వస్తున్నాయి. కొంతమంది మిత్రులు, ఇది Affiliating University గా ఎందుకుండాలి, Residential University గా ఉంటేచాలు అనే వాదనలు చేస్తున్నారు కాని వాస్తవిక పరిస్థితులను గమనించినట్లయితే అసలు Affiliating University వల్లనే, ఏ University అయినా, ఏప్రాంతమైనా హెచ్చుగా అభివృద్ధి చెందగలదని తెలుస్తుంది. ఇందుకు ఎన్నో నిదర్శనాలున్నాయి Allahabad University తీసుకోండి. అది మొట్టమొదట Affiliating and Residential University గా ఏర్పడి, కొంతవరకు అభివృద్ధి చెందినతరువాత మరల Residential గా మార్చారు, కనుక మొట్టమొదట ఏ University అయినా అభివృద్ధిచెందాలంటె, అది Affiliating University అయితేనే అభివృద్ధి చెందుతుందని మన పాత చరిత్ర తెలియజేస్తుంది మన ఆంధ్రయూనివర్సిటీను, అన్నామలై యూనివర్సిటీను తీసుకొనిపోల్చండి. ఈ రెండు దాదాపు ఒకే సమయంలోనే ఏర్పడినాయి. కాని ఈరోజు ఆంధ్రయూనివర్సిటీ అభివృద్ధి చెందినట్లు అన్నామలై యూనివర్సిటీ చెందలేదు. దీనికి కారణం ఈ యూనివర్సిటీ Affiliating University గా స్థాపించబడింది. ఈ Andhra University స్థాపించినప్పుడు, ఆనాడు ప్రజాభిప్రాయం

[Sri L. Lakshmna Das] [26th May 1954

ఏవిధంగా ఉండినదో ఆలోచించుకోండి. Residential University కి అంగీకరించిందా? ఆవిధంగా ఆనాడు C. R Reddi గారు దీనిని Affiliating University గా స్థాపించి యుండకపోయిన, ఈనాడు ఈవిధంగా ఇది అభివృద్ధిచెందియుండెడిది కాదు ఆయన విద్యావేత్త కాబట్టి అవన్నీ గమనించి ఆనాడు ఇక్కడ University ని స్థాపించగా అది ఈనాడు ఎంత అభివృద్ధిచెందిందో మనం గమనించాలని నేను హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. చిక్కులువస్తాయంటున్నారు. కాని, ఎటువంటిచిక్కులు కూడరావు. ముఖ్యంగా మనము ఈ విషయాలను ఆలోచించేటప్పుడు విద్యావేత్తలయొక్క, అనుభవము ఉన్న వారియొక్క అభిప్రాయాలు తెలుసుకోవాలి ముఖ్యంగా ఈనాడు Vice-Chancellor గా ఉన్నటువంటి క్రిష్ణాగారు ఈ విషయంలో మనకు అమూల్యమైన సలహాలు ఇచ్చారు వారు రాయలసీమవాసి కాదు. ఆ ప్రాంతానికిచెందినవాడు కాదు, ఒక రాజకీయవేత్తకాదు ఆయన విద్యావిషయంలో ఒక ప్రవీణుడు. ఈ విశ్వవిద్యాలయానికి Vice-Chancellor గా ఉండి దీని - భివృద్ధికి తోడ్పడినవ్యక్తి. అటువంటివ్యక్తి ఈనాడు ఈవిషయంలో మనకొకసలహా ఇస్తున్నారు. తిరుపతి విశ్వవిద్యాలయాన్ని Affiliating University గా స్థాపిస్తేనే అభివృద్ధిచెందుతుంది అనేసలహా ఇచ్చినాడు అటువంటి సలహాను పాటించవలసిన అవసరమున్నది ఈ సలహాను త్రోసిపుచ్చినట్లయిన,దీనివల్ల వచ్చే ఫలితాలతో చాలా బాధపడవలసియుంటుందని మీ అందరికి హృదయపూర్వకంగామనవిచేస్తున్నాను. Affiliating Universitiy ఎక్కడ ఉన్నప్పటికి అభివృద్ధిచెందడానికి వీలుంటుంది కొందరు అన్ని రాష్ట్రాలలోను ఒకే Affiliating University ఉంటుంది, తక్కినవన్నీ Residential Universities గా ఉంటాయని చెప్పుతున్నారు. అది నిజముకాదు. ఒకవేళ బొంబాయిరాష్ట్రంలో వేరువేరు భాషలు ఉన్నా, Central Provinces లో 2 Affiliating University లు ఉన్నాయి. అందుచేత Affiliating University ఇంకొకటి ఉన్నంతమాత్రం చేత ప్రాంతీయ విబేధాలు రచ్చకు ఎక్కుతాయి, ప్రాంతీయ దురభిమానాలు ఏర్పడు తాయని అనుకోవడం పొరబాటు. ఈవిషయంలో మనవిద్యావేత్తలు, వారి అనుభవాన్నిబట్టి ఒక సలహా ఇచ్చారు. దానిప్రకారం ఇప్పుడు Affiliating University నే స్థాపించి తరువాత రేపు విశాలాంధ్ర ఏర్పడిననాడు Usmania విశ్వవిద్యాలయంవస్తుంది ఆనాడు కావలసివస్తే, ఈరెంటిని దానికి చేర్పవచ్చును. ఈవేళ స్థాపించబోయే తిరుపతి విశ్వవిద్యాలయము అభివృద్ధిచెందినతరువాత ఈ మూడు Residential Universities గా చేసి కావలసివస్తే ఒకే Affiliating University ని ప్రత్యేకంగా స్థాపించడానికి అవకాశముంటుంది. ఇప్పుడు ఇతర విశ్వవిద్యాలయాలకు సరిసమానమైన విశ్వవిద్యాలయాలు మనదేశములో చాలా తక్కువ. న్యాయంగా మనదేశములో 2 జిల్లాలకొక విశ్వవిద్యాలయాన్ని అయినా స్థాపించిననాడే, మనము విద్యాభివృద్ధి చేయగలమని మన పెద్దలు చెప్పుతున్నారు. రాధాక్రిష్ణ, కమిటీలో, కనీసం 15 వందలు ఉన్నచోట ఒక విశ్వవిద్యాలయం ఉండడం మంచిదన్నారు. అటువంటప్పుడు, దాదాపు 5 వేల జనాభాగల 2 జిల్లాలకొక విశ్వవిద్యా-

లయాన్నయినా స్థాపించడం అవసరం అబాధ్యత మన అందరిమీదైన వున్నది. దయచేసి డబ్బులేదనుకోవడం పొరబాటు. నిజంగా మనం విశ్వవిద్యాలయములను ఎక్కువగా స్థాపించి విద్యాభివృద్ధిని చేయతలచుకుంటే, డబ్బును పెద్దమొత్తంగా రాబట్టవచ్చును. అది ఒక అటంకముగా తీసుకోరాదు

ఈనాడు ముఖ్యంగా ఆంధ్రదేశములో మరొక విశ్వవిద్యాలయము స్థాపించటానికి ప్రభుత్వమువారు పూనుకొంటున్నందుకు మనలో ప్రతిఒక్కరు వారిని అభినందించవలసి యున్నది. మనంగా పార్టీ అభిమానాలు, ప్రాంతీయ దురభిమానాలు పెట్టుకోకుండా యీ సంస్థను స్థాపించటానికి మీరందరు ఆమోదించాలని అంటున్నాను నెల్లూరు కళాశాలలు ఈ విశ్వవిద్యాలయములో చేర్పించి, దాన్ని అభివృద్ధిపరచుకోటానికి ప్రయత్నముచేయాలి.

రెండవది. ఆర్థికంగా యీ విశ్వవిద్యాలయము అభివృద్ధిచెందాలంటే, యీ యూనివర్సిటీని Affiliated University గా చేసి, ప్రభుత్వము ఇచ్చేగ్రాంట్లు, రెసిడెంషియల్ యూనివర్సిటీకి యిచ్చేగ్రాంట్లు యిస్తారని ఎదురుచూస్తున్నాము. క్రిందటిసంవత్సరము మనకు సమిష్టి మద్రాసురాష్ట్రములో వున్నప్పుడు అన్నామలై యూనివర్సిటీకి ఏడులక్షలు ఎనిమిదిలక్షల రూపాయలు, గ్రాంట్లక్రింద యిస్తున్నప్పుడు మనం ఆంధ్ర యూనివర్సిటీకి ఒకలక్షో, రెండులక్షలో యిస్తూండేది. దీనికి కారణమేమిటో సభ్యులే గ్రహించాలి.

Sri C Pulla Reddi — కాంగ్రెసు గవర్నమెంటు పరిపాలనక్రింద యుండబట్టి గదా!

Sri L Laksmanadas —అవును. నావుద్దేశ్యములో కాంగ్రెసుగవర్నమెంటు వుండడముచేతనే, ఆమాత్రపు గ్రాంటు యినా వచ్చినదని సంతోషించాలి. పుల్లారెడ్డిగారికి నేను ఒకవిషయము మనవిచేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యము వచ్చినతరువాత మన ఆంధ్ర యూనివర్సిటీ ఎంతత్వరగా అభివృద్ధి చేసుకోగలిగామో గుర్తించాలి. కాంగ్రెసు గవర్నమెంటు వుండబట్టే, యీ ఆంధ్రవిశ్వవిద్యాలయము యొక్క అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకోగలిగామని గుర్తించాలి.

Mr. Chairman (Sri R. Lakshminarasimham Dora) :—The Hon. member will please confine himself to the subject now under discussion.

Sri L. Lakshmana Das.—ఈ ఆంధ్రయూనివర్సిటీయొక్క అభివృద్ధి కార్యక్రమాలు ఏవిధంగా వృద్ధిచేసుకోగలిగామో సభ్యులు గుర్తిస్తే మంచిది. భారతదేశచరిత్ర 1947 సంవత్సరములో ఎట్లావుందో యీనాడు మనకు స్వాతంత్ర్యము వచ్చినతరువాత ఎట్లావుందో చెప్పగలను ఒకవిషయముమాత్రము అనుమానించ నవసరములేదు. కమ్యూనిస్టుపార్టీవారు సాధించలేనప్పుడు కాంగ్రెసుపార్టీ సాధించలేదని చెప్పడము మంచిదికాదు.

యదార్థపరిస్థితులను సభ్యులు గమనించినట్లయితే, నిజము తేలుతుందని అంటున్నాను. మనలో ప్రాంతీయాభిమాన, దురభిమానాలవల్ల అనేకమైన రచ్చలువస్తాయి అని చెప్పటము చాలా పొరబాటు మనము యీ విశ్వవిద్యాలయము స్థాపించుకునేటప్పుడు మన విద్యా వేత్తలయొక్క అభిప్రాయాలు ఏవిధంగావున్నవో, వాటిని గమనించి పాటించాలని మనవి చేస్తున్నాను. సి ఆర్. రెడ్డిగారు ఆనాడు వాల్తేరులో యూనివర్సిటీ పెట్టినప్పుడు చాలా అల్లర్లువచ్చినవి అన్నారు, అల్లర్లు వచ్చినప్పటికినీ, ఆనాడు యీ ఆంధ్రయూనివర్సిటీని వాల్తేరుకే తీసుకొనివచ్చారు. వాల్తేరులో పెట్టితే వచ్చేలాభాలుకూడా ఆయన రుజువు చేశాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయము అభివృద్ధికి తీసుకొనిరావటానికి ఆయనచేసిన కృషికి మనము ఆయనను అభినందించవలసియున్నది. మనమందరము యీ అభివృద్ధినిచూచి ఆనందించవలసియున్నది. విద్యావేత్తలుకూడా యీ విశ్వవిద్యాలయముయొక్క అభివృద్ధికి ఏవిధంగా తోడ్పడ్డారోకూడా చాలామంది విద్యావేత్తలకు తెలుసు. ఈ అభివృద్ధినంతయు సభ్యులయొక్కదృష్టికి తెస్తున్నాను. ఈనాడు మనము తయారుచేస్తున్న శాసనాలు విద్యావేత్తలు యిచ్చే సూచనల కనుగుణంగా మన్నించి చేసుకోవాలని అంటున్నాను. ఎంతో అనుభవముతో వారాసూచనలు చేస్తున్నప్పుడు అవి పాటించాలంటాను. యిప్పుడు మనకు రెండవ విశ్వవిద్యాలయాన్ని స్థాపించుకోటానికి విశ్వనాథంగారు ఎందుకు సపోర్టు చేస్తున్నారంటే, ఆంధ్ర విశ్వవిద్యాలయానికిచ్చేడబ్బుకాకుండా, కేంద్రప్రభుత్వమునుంచికూడా కొంతడబ్బు గ్రాంటుమూలంగా సంపాదించుకోవచ్చు. రెండవది మన ఆంధ్రదేశానికి రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పడటానికి అవకాశమువస్తుంది. రెండవ విశ్వవిద్యాలయము ఏర్పడినంతమాత్రాన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రావలసినడబ్బు గ్రాంటురూపములోరాదని అనుకోనక్కరలేదు. అందువల్ల యిప్పుడు యీబిల్లులో చెప్పబడే విశ్వవిద్యాలయమును Residential and Affiliated University గా ఏర్పరచటానికి మీరందరు అంగీకరించాలని హృదయ పూర్వకముగా కోరుతూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri C. V. K. Rao :—Sir, I tabled an amendment that the Bill may be considered six months hence.

అధ్యక్షా, నేను point of order ను raise చేస్తున్నాను- యీ బిల్లుకు నేను కొన్ని Amendments యిచ్చాను. వానిని నేను యిప్పుడు ప్రతిపాదించటానికి మీయొక్క అనుమతి కోరుచున్నాను. Amendments యీ బిల్లులోని క్లాజులన్నిటికి కూడా చాలా మట్టుకు యిచ్చాను. అవన్ని బహుశః Circulate కాబోతున్నాయి అనుకుంటాను. అందులో ఒక సవరణ ఏమిటంటే, "That the bill may be considered six months hence" అని ఒకటిచ్చాను. ఈ General discussion జరిగినతరువాత అది పెట్టుతారా, లేక నన్ను యిప్పుడు ప్రతిపాదించటానికి అనుమతి యిస్తారా ?

Mr. Chairman :—When did the hon. Member send in the amendment ?

26th May 1954]

Sri C. V. K. Rao.—I sent it this morning, Sir. It has already been cyclostyled and distributed. I have got a copy in my hands.

Mr. Chairman —It is not yet placed on the table of the House. The hon Member may move it.

Sri N V L Narasimha Rao —ఇప్పుడు యీ బిల్లుమీద General discussion జరుపుతున్నారు. నేనుగూడ సుమారు ఒక పది Amendments యిచ్చాను. అవన్నీ Agenda లో ఉన్నవి.

Chairman (Sri R Lakshminarasimham Dora) —These amendments relate to the clauses and they will come up when the clauses come up for consideration. Meanwhile the discussion can proceed.

Sri C. V. K. Rao —I take it that you give me permission to move my amendment.

Mr. Chairman —Mr. C. V. K. Rao can move his amendments when they come to the table. I have already told him about this.

Sri M. V. Subba Reddi will now speak. The matter before the House is Sri Venkateswara University.

Mr. C. V. K. Rao raised the point whether he can move his amendment. Perhaps he may be under the impression that he can do and he has had the permission of the Chair to move it. The matter will be decided when the actual time of moving them comes, and when the clauses are taken up. I only want to clear any misapprehension that might have arisen and he may not think that he has the permission to move his amendment.

Sri M Venkatasubba Reddi :—ఉపాధ్యక్షా, ఇంతవరకు ప్రత్యేకమయిన వెంకటేశ్వర విశ్వవిద్యాలయము స్థాపించుకొనటానికి వచ్చిన యీ బిల్లు చర్చించేసందర్భములో చాలామంది సభ్యులు ప్రసంగిస్తూ, ముఖ్యంగా ప్రతిపక్షనాయకులైన శ్రీ నాగిరెడ్డిగారు, కృషిక్ లోక్ పార్టీ నాయకులయినవారు, అందరు ఏమిచెప్పారంటే, అసలు, if we are given the freedom, మేము మరొకవిధంగా యీ బిల్లును వ్రాసివుండేవారము అనే అభిప్రాయము ఆ సెలెక్టుకమిటీవారు వెల్లడించారని అన్నారు. కమిటీసభ్యులకు స్వతంత్రభావా లేమీ లేక బానిసలుగా ప్రవర్తించి నట్లు చిత్రించారు అన్నధోరణిలో ప్రసంగించారు. తరచుగా యిలాంటి కమిటీలు వేసినప్పుడు నిజంగా ప్రభుత్వము ఆలస్యము చేయాలనే వుద్దేశ్యముతోనూ, లేకపోతే తమ కనుగుణంగా ఉండే రిపోర్టు తయారుచేయించుకొనేటట్లుగా కమిటీలను వేస్తూవుంటారని, రాజకీయవేత్తలు అనడం జరుగుతున్నది. అయితే యీసందర్భములో J. C. కుమారప్పగారి రిపోర్టులోనివిప్లవాత్మకమైన వ్యవసాయసంస్కరణలు మద్యపాననిషేధాన్ని గురించి ఒకవిషయాన్ని దృష్టికి

తెస్తారు. శ్రీ రామమూర్తిగారితో కమిటీని వేసిన సందర్భములో కూడా మన ప్రభుత్వం ఆలస్యము చేయాలని, తరువాత తమకు అనుకూలమైన రిపోర్టు వ్రాయించుకోవటానికి చూస్తున్నదని చాలా అపవాదాలు వేశాము. అయితే ప్రజలకు విస్మయాన్ని, విభ్రాంతిని కలుగజేసే ఉద్దేశ్యముతో అధికసంఖ్యాకులు గావున్న ప్రజల ఆమోదాన్ని పొందిన రిపోర్టు మనముందు ప్రత్యక్షమైందని మీరు ఎవరూ మరచిపోవద్దని మనవిచేస్తున్నాను. అలాంటి సంకుచితమైన దృష్టితో చౌకబారు ప్రచారము చేయడానికి రాజకీయవాదులకన్నీ వికృతంగానే కన్పిస్తాయి. వ్యవసాయసంస్కరణలకు సంబంధించి J. C కుమరప్పగారు ఒక్కొక్క కుటుంబానికి యాభై ఎకరములకు మించి వుండకూడదని సూచిస్తే రైతురంగా, కూలిరంగా, అని చెప్పుకునే కృషికర్ నాయకులు 150 ఎకరాలు వుండవచ్చునన్నారు. కాబట్టి రాజకీయాల పేరిట సంకుచితంగా అభివృద్ధినిరోధకంగా యీ నాయకులే ప్రవర్తిస్తున్నారుగాని, ఏ రాజకీయాలకు సంబంధంలేని నిస్వార్థులైన కుమారప్ప గోవిందరాజులు నాయుడు గారిలాంటివారిపై అపవాదాలు వేయటం సమంజసంకాదు. అవిధమైన అపవాదులను కేవలము యిటువంటి కమిటీలకు అంటగట్టకూడదని నేను మనవిచేస్తున్నాను.

ఇప్పుడువచ్చిన తర్జనభర్జనలు ఏమిటంటే, యీ విశ్వవిద్యాలయము Residential University గా వుండాలా? లేకపోతే, వెనువెంటనే అది Affiliated University గా వుండాలా? అనేవిషయములపైన తీవ్రమైన వాదోపవాదాలు చేస్తున్నాము. ప్రజాసోషలిస్టుపార్టీ ప్రతినిధులమైన మా అభిప్రాయమేమిటంటే వెంటనే Residential and Teaching University గా ప్రారంభించి, కొన్నిసంవత్సరాలతరువాత యీయూనివర్సిటీ యొక్క స్వరూపము, యూనివర్సిటీలోని standards నెలకొల్పుకుంటూ - వారియొక్క ఆశయాలను special గా develop చేయాలని అభిప్రాయపడుతున్నారే, వారు అవిధంగా కొన్నిసంవత్సరాలపాటు నిర్వహించుకొన్నతరువాత దీన్ని Affiliated University గా మార్చుకోవటము సమంజసమని నా అభిప్రాయము కొన్ని రాజకీయపార్టీలు దీన్ని Election Manifesto క్రింద వెంటనే రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయము సర్వ స్వతంత్రంగా వుండాలని ప్రచారముచేసినవిషయము వారు మరచిపోగూడదని మనవిచేస్తున్నాను.

Sri C. Pulla Reddi.— అధ్యాక్షా, వీరు ఏపార్టీ? ఏ manifesto లో వివరించి ప్రచారముచేశారు? ఎప్పుడుచేశారు? ఎక్కడచేశారు? ఆ వివరాలన్నీ శ్రీ సుబ్బారెడ్డిగారు చెబుతారా?

Sri M V. Subba Reddi.—కమ్యూనిస్టుపార్టీకి సంబంధించిన Democratic Students Federation నాయకులు పదే పదే వివరిస్తూ చెప్పడము జరిగింది.

Sri C Pulla Reddi:—ప్రజాసోషలిస్టుపార్టీనుంచి యిలాంటి వితండవాదాలు రావడము ఆపార్టీయొక్క నగ్నస్వరూపము చాలాకాలంగా వస్తూవుంటుంది.

Mr. Chairman:—(R. L. N. Dora.) Order, Order.

Sri C. Pulla Reddi rose up.

Sri M Venkatasubba Reddi.—I am not yielding

Sri C Pulla Reddi—తిరుపతిలో యూనివర్సిటీ కావాలని ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు మేము చెప్పాము. Elections లోనూ చెప్పాము. ఇప్పుడు చెబుతున్నాము. అయితే యిప్పుడు సమస్య యేమిటంటే, యీ P S P వారు యివ్వాళ ఒక రూపము, రేపు మరొకరూపము, ఎల్లుండి ఒకరూపము, ఆవలెల్లుండి యింకొక రూపము ఎప్పటికప్పుడు మార్చుకొనేస్వభావము స్వానుభవముతో చెబుతున్నారు. మేము ఆవిధంగా చెప్పలేదు.

Sri M. Venkatasubba Reddi :—కమ్యూనిస్టుపార్టీవారు ఎప్పటికప్పుడు ఏ ఎండకు ఆగొడుగ పట్టటము. వారి ఆచారము. పోతే యీ Affiliating University అనేదానిలో (Interruption)

Sri M Subba Reddi :—సుబ్బారెడ్డిగారు, కొన్ని సంవత్సరాలతరువాత యిది Affiliating University గా చేసుకోవచ్చునని అన్నారు. ఆవిషయములో యిన్ని సంవత్సరాలు అని, నిర్ధారించి చెబితే, అంటే ఒక సంవత్సరమో, రెండుసంవత్సరాలో తేల్చి చెబితే బాగుంటుంది.

Sri M. Venkatasubba Reddi—సుబ్బారెడ్డిగారు కాస్త ఓపికపట్టివుంటే నాఉపన్యాసము ముగిసినతరువాత ఆవిషయమును విస్పష్టము చేస్తాను. పోతే, ఒక విశ్వవిద్యాలయమును స్థాపించుకొన్నప్పుడు special గా ఏ ఆశయాలకోసము ఆయా ప్రాంతాల అనుకూలత కోసము యీ యూనివర్సిటీ స్థాపించడము జరుగుతున్నది, ఏ విశ్వవిద్యాలయము అయినా స్వతంత్రంగా అభివృద్ధిచెందాలంటే దానికి స్వతంత్ర ప్రతిపత్తి యిస్తేనేగాని అభివృద్ధిచెందటానికి అవకాశముండదు. అన్నామలై యూనివర్సిటీ ఆంధ్రయూనివర్సిటీకంటె ముందు ప్రారంభించినప్పటికికూడా అది Affiliating University కాకపోవటం మూలాన ఏమాత్రము అభివృద్ధిపొందలేదు. అది యీ నాటికే అభివృద్ధిచెంది వర్ధిల్లుతున్నదంటే, అది అన్నామలై చెట్టిగారి ఆర్థికస్తోమతతో, విరాళాలతో నిలబడిందేగాని, సహజసిద్ధంగా అభివృద్ధి కాలేదు. అయితే కొంతమంది మిత్రులు Benares Residential University విషయం చెప్పారంటే, భారతదేశములోని ఆదర్శప్రాయమైన విశ్వవిద్యాలయాలలో అది ఒకటి. అది గురుకుల విశ్వవిద్యాలయంగా బాగుగా అభివృద్ధి చెందినది.

Pandit Madana Mohana Malavya, మహావిజ్ఞానవేత్త, ఆదర్శ గురువు! భారతీయసంస్కృతి, ఔన్నత్యాన్ని గల్గినటువంటి ఆయన అక్కడ వుండబట్టి, కోటాను కోట్లద్రవ్యాన్ని సేకరించబట్టి, విపరీత పలుకుబడి వుండబట్టి, ఆ విశ్వవిద్యాలయం అభివృద్ధిచెందిందే కాని, లేకపోతే అది యెంతమాత్రమూ అభివృద్ధిచెందేది కాదని నేను

[26th May 1954

మనవిచేస్తున్నాను. కాబట్టి, యీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని వెంటనే Affiliating University చేయాలంటే, చాలా చిక్కులువున్నవని చెబుతున్నాను. ఇంతకుపూర్వము మా పార్టీనాయకులైన శ్రీ విజయనగరం రాజాగారు ప్రసంగిస్తూ మొట్టమొదటనే చెప్పారు. మొట్టమొదటనే, వివాహము చేసుకోకుండా, కలగబోయే పుత్రుని స్వరూపమును చూడకముందే, ఆయన నామకరణం యెట్లా చేస్తారని, వారు అన్నారు. అప్పుడే University స్థాపించకముందే, పని ప్రారంభించడమంటే అర్థముకానిపని దానికి Central Government ఆమోదాన్ని పొందడానికి, Central Government నుండి grant పొందడానికి, కొన్నిమాసాలు పడుతుంది. కొంతకాలంవ్యవధి కావాలి ఈవిధమైన అసందర్భపరిస్థితులలో యీనాడు యీ Affiliating University ని స్థాపించడము కేవలమూ ఊహాగానాల్లో, మేఘాలలో వూగులాడటమే తప్ప, దానికి తగినంత కాలవ్యవధి కలుగజేయాలనే నా అభిప్రాయము. అందుచేత కొంతకాలము గడచినతరువాత, అక్కడ University పూర్తిగా ప్రారంభమైనప్పుడు ఆంధ్రయూనివర్సిటీ వాల్తేరులో లేనటువంటి ప్రత్యేకమైన Subjects, Arts తో ఆరంభమై, అక్కడ వున్నటువంటి క్రొత్త Oriental Languages లో గొప్ప ప్రావీణ్యత సంపాదించాలి. అటువంటి, యెన్నో ఆదర్శాలతో ఆయా Subjects తో అక్కడ ప్రారంభింపబడుతుంది. అప్పుడు ఆ Subjects develop చేసుకొనడానికి అవకాశంవుండేదానికి కనీసము రెండు సంవత్సరాలు వ్యవధి యివ్వకపోతే, దానిస్వరూపము తేలదు. ఈనాడు యిక్కడవుండే ప్రతిబంధకాలు తొలగించుకొనుటకు, యీలోపుగా విశాలాంధ్రకూడా వచ్చే అవకాశము మనకు వున్నది కాబట్టి అటుతరువాత ఆవిషయాలనుగురించి తప్పకుండా యేర్పాటు చేసుకొనడానికి అవకాశమువుంటుంది. అందుచేత ఏనాటికైనా Affiliating University గా వర్ధిల్లాలిగాని, Residential and Teaching University వుండకూడదని నేను విశ్వసిస్తున్నాను. కారణం యేమిటంటే, ఒక Affiliating University వున్నప్పుడు ఆ కళాశాలలలోవుండే Syllabuses, courses ను అభివృద్ధిచేసి, ఆ Themes లేక ప్రత్యేక Standards develop చేయడానికి అవకాశంవుండదు. అందుచేత, యిప్పుడు కాకపోతే మరిరెండు సంవత్సరములు అయిన తరువాతనైనా ఖచ్చితమైన Affiliating గా వుండి పొందే concessions అంతా పరిపక్వం అవడానికి వీలుంటుంది. అందుచేత మేము కోరేది, మొట్టమొదట Residential and Teaching University గా వుండి, రెండుసంవత్సరముల తరువాత 1956-వ Academic సంవత్సరమునుంచి స్పష్టంగా Affiliating University గా నిర్నిబంధంగా మార్చాలని, యీనాడు చట్టంలోనే రూపొందించాలని నేను కోరుతున్నాను. అది 1956-వ సంవత్సరము తరువాత ఆలోచించవలసిన సమస్య యెంతమాత్రమూ కాదు. ఎందుకంటే, యీవిధమైన అనేక ప్రాంతీయవిద్వేషాలు, తర్జనభర్జనలు తీసుకురావడానికి అవకాశము వుండకూడదని నేను మనవిచేస్తున్నాను. మనమధ్య వున్న ప్రాంతీయ

26th May 1954]

దురభిమానాలను రెచ్చగొడుతూ వుండకుండా, యీవిధమైన సంకుచిత తత్వాలను నిరంతరము బయటపెట్టుకోకుండా వుండవలసినదని నేను కోరుతున్నాను అందువల్ల నేను మాత్రము యీ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయమును రాయలసీమ విశ్వవిద్యాలయముగా అంగీకరించడానికి సిద్ధంగాలేనని మనవిచేస్తున్నాను. మనము, మనయొక్క ఆదర్శమైన సంస్కృతిని, విజ్ఞానమును పెంపొందించుకొనుటకు, ఆలస్యములేకుండా త్వరగా specialise చేయగల్గుదుమనే వుద్దేశ్యముతోనే యీ University పెట్టబడుతోంది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయములోగాని, వాల్తేరు ఆంధ్ర విశ్వవిద్యాలయములోగాని చదువుకొనేదానికి ఏప్రాంతము విద్యార్థులకైనా యేమాత్రమూ అభ్యంతరములేకుండా వుండాలని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఆవిధంగా 1956-వ సంవత్సరం Academic year లో దానిని Affiliating University గా మార్చడానికి వీలుగా, ఆ సవరణను ప్రభుత్వము కూడా అంగీకరించి, చట్టములో ఆవిధమైన సవరణ తెచ్చుటకు నిర్ణయిస్తారని ఆశిస్తూ, ఇంతటితో విరమిస్తున్నాను.

Chairman :—The House stands adjourned till 9 A. M. tomorow.

APPENDIX No. I

[VIDE ANSWER TO STARRED QUESTION No 615 PUT BY SRI S KASIREDDI, M. L. A. AT THE MEETING OF THE ASSEMBLY HELD ON 26-5-54]

STATEMENT SHOWING THE PARTICULARS OF TANKS COMPLETED AND YET TO BE COMPLETED WHICH WERE DAMAGED BY THE RECENT HEAVY RAINS IN NELLORE DISTRICT.

Name of the taluk	No of tanks for which the breaches were closed.	No not yet completed	When they are likely to be completed
(1)	(2)	(3)	(4)
Sullurpet	–	1	31/3/1954
Gudur	–	7	4 by 28/2/1954 and 3 by 31/3/1954.
Rapur	12		4 by 28/2/1954 and 3 by 31/3/1954.
Atmakur	3	1	by 31/3/1954.
Udayagiri	2	2	by 31/3/1954.
Kandukur	1	2	by 31/3/1954.
Venkatagiri	47	13	5 by 28/2/1954. 8 by 31/3/1954.
Mannarpolur	16	6	by 15/3/1954.
Podili	–	7	by 31/3/1954.
Darsi	7	3	by 15/3/1954.
Podalakur	10	3	by 15/3/1954.
Nellore	3	1	-do-
Vinjamur	4	2	by 31/3/1954.
Chundi	6	1	15/3/1954.
Pamur	1	–	
	112	56	

'Sree Rama' Press, Madras-21.
2-1955